VISALAANDRHA, VIJAYAWADA-4 Phone 376 * * * Regd No. H- 203

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరం	రు. 31 00	రు. 34 00
ఆరు మాసాలు	15:50	17·00
మూడు మాసాలు	7 75	8.50
ఒక మాసం	2:65	2 90

విశాలాంధ్ర

70/978



సంపుటి 15 సంచిక 14] విజయవాడ • 16-4-1965 శుక్రవారం [6 పేజీలు 8 పై.

ఆంధ్రలో నకిలీ గ్రైప్‌వాటర్ అమ్ముతున్నట్లు లోక్‌సభలో వెల్లడి

లోహియా తదితరులు అడిగిన ప్రశ్నలపై ఆరోగ్యశాఖ మంత్రి శ్రీసుశీలానయ్యార్ ప్రకటన

అయితే ఎక్కడ ఈ సరుకు తయారవుతున్నదో తెలియడం లేదని వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

ఆంధ్ర, ఒరిస్సా రాష్ట్రాలలో నకిలీ గ్రైప్‌వాటర్ అమ్ముతున్నట్లు తెలిసిందనీ, ఈ నకిలీ సరుకు కొంతను ఒరిస్సాలో మందుల కంట్రోలు అధికారులు పట్టుకొన్నారనీ, నేడు లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఆరోగ్యమంత్రి శ్రీమతి సుశీలా నయ్యారు చెప్పారు.

శ్రీ రామమనోహరలోహియాది, తదితరులూ అడిగిన ప్రశ్నకు ఆరోగ్యశాఖా మంత్రి శ్రీమతి సుశీలానయ్యార్ సమాధానమిస్తూ, దేశంలో కొన్ని ప్రాంతాలలో నకిలీ గ్రైప్‌వాటర్ అమ్మబడుతున్న వార్తలు వచ్చాయనీ, దాని అమ్మకాలను కనిపెట్టివుండవలసిందిగా స్టేట్ డ్రగ్ కంట్రోలర్స్‌కు ఆదేశించామనీ చెప్పారు.

పిల్లలు త్రాగడానికై ఉద్దేశించబడిన 'త్రాగే బలవర్ధ కౌషధం' ఉపయోగించడానికి అర్హం కాదని ఒరిస్సా ప్రభుత్వం ఒక ప్రకటనచేసిందనీ, ఆ మందు ఇతరత్రా కూడా అమ్ముతున్నారేమో తెలుసుకొన్నారా, ఆ అమ్మకాలను నిషేధించడానికి ప్రభుత్వం ఏం చర్యలు తీసుకొన్నదనీ శ్రీ లోహియా, మరికొందరూ ప్రశ్నించారు.

దానికి ఉపమంత్రి శ్రీ పి ఎస్. నాస్కర్ వ్రాతమూలకంగా సమ ధాన మిచ్చారు.

వుడ్‌వర్డ్స్ గ్రైప్‌వాటర్ కంపెనీవారు అన్ని విధాలా తమ ఓషధినే పోలివున్న నకిలీమందు బజారులోకి వస్తున్నదని ఒరిస్సా రాష్ట్ర ఓషధి కంట్రోల్ అధికారులకు తెలియపరచారు.

రాష్ట్ర ఔషధి కంట్రోల్ అధికారులు కొంతసరుకు నలవలను పట్టుకోగలిగారు. అవి నకిలీవని తేల్చింది. వెంటనే ఆ విషయం తెలుపుతూ ఒక ప్రకటన చేయబడింది.

ఆంధ్ర, ఒరిస్సాలలో తప్ప ఈ నకిలీ మందు గురించి, ఇతర రాష్ట్రాలనుంచి వార్తలేవీ రాలేదు.

ఈ ఓషధి అమ్మకాలనూ, రవాణానూ కనిపెట్టి వుండవలసిందిగా అన్ని రాష్ట్రాల ఓషధి కంట్రోల్ అధికారులకు ఆదేశాలివ్వబడినాయి.

అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ, ఈ నకిలీ ఓషధి ఎక్కడ తయారు చేయబడుతున్నదీ ఆమాకి దొరకలేదనీ. ఆ విషయమై ఇంకా పరిశీలన కొనసాగుతూనే వున్నదనీ శ్రీమతి సుశీలానయ్యార్ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కర్నూలులో ఈ నకిలీ ఓషధి అమ్మబడుతున్నదని మంత్రి [illegible] ఒక ప్రశ్నకు సమాధాన మిచ్చారు.

మొత్తం మూడు బాచ్‌లుగా తయారు చేయబడిన సీసాలు అమ్మకానికి పెట్టబడినట్లు ఆమాకి దొరికిందనీ, ఓషధి ఇన్‌స్పెక్టర్లు విచారణ జరుపుతున్నారనీ మంత్రి మరొక ప్రశ్నకు సమాధాన మిచ్చారు.

అఖిలభారత సర్వీసుల్లో కోటా పద్ధతికి విముఖత

కేంద్ర మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

అఖిలభారత సర్వీసులకు సంబంధించిన ఉద్యోగాలకు ఆయా రాష్ట్రాలకు చెందినవారిని కోటా పద్ధతిపై ఎన్నికచేయాలనే ప్రతిపాదనను, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలను అన్ని ప్రాంతీయ భాషల్లోనూ జరిపించాలనే సూచనను ఆచరణ యోగ్యంగాదని భాషా సమస్య పరిశీలనకు నియమించబడిన కేంద్ర మంత్రివర్గ ఉపసంఘం తోసివేసింది.

త్రిభాషా సూత్రాన్ని అన్ని రాష్ట్రాలు అమలు జరపాలని కూడ ఉపసంఘం నియమించింది.

నెహ్రూ హామీలను చట్టబద్ధం చేసేటందుకు ప్రభుత్వం త్వరలోనే అధికార భాషా చట్టాన్ని సవరించ నున్నట్లు నేడిక్కడ తెలియ వచ్చింది.

కాశ్మీరు ప్రాంతాన్ని కబళించిన చైనా-పాకిస్తాన్ రాజ్యాలు

పెకింగ్‌కు ఢిల్లీ అధిక్షేపణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

భారత దేశానికి చెందిన కాశ్మీర్ జమ్మూలో భాగంలో కొంతప్రాంతాన్ని అన్యాక్రాంతం చేసి, అవకాశవాద పద్ధతిలో దానిని పంచుకొంటున్న చైనా పాకిస్తాన్ దేశాలకు భారత ప్రభుత్వం తీవ్ర అధిక్షేపణ తెలిపింది.

"పాకిస్తాన్ - చైనా సరిహద్దు ఒప్పందం అధికార పత్రాలపై" ఉభయదేశాలు సంతకం చేయడాన్ని నిరసిస్తూ భారతప్రభుత్వం చైనాకు ఆక్షేపణ పత్రాన్ని పంపించింది.

భారత భూభాగాన్ని అక్రమంగా ఆక్రమించి దానిలో సరిహద్దు గుర్తులు అనే వాటిని నెలకొల్పడం చట్టవిరుద్ధమని, ఈ అక్రమ ఒప్పందాన్ని భారతదేశం ఎన్నటికీ గుర్తించబోదని ఆ పత్రంలో స్పష్టం చేశారు.

ఈ పత్రాన్ని ఏప్రిల్ 7 న ఇక్కడ చైనా రాయబార కార్యాలయానికి అందజేశారు. నేడు దీనిని లోక్‌సభకు సమర్పించారు.

1963 మార్చిలో చైనా - పాకిస్తాన్ మధ్య కుదిరిన సరిహద్దు ఒప్పందంపై చెన్-యీ పాకిస్తాన్ పర్యటన సందర్భంలో సంతకాలు జరుగుతాయనే ప్రకటన వెలువడిన అనంతరం 1965 మార్చి 10 వ తేదీన భారతదేశం తన ఆక్షేపణను తెలిపింది.

1965 మార్చి 26 న చైనా - పాకిస్తాన్ సరిహద్దు ఒప్పందం అంటూ ఒక ఒప్పందంపై సంతకాలు జరిగినట్లు వచ్చిన వార్తలు భారత ప్రభుత్వం దృష్టికి వచ్చాయి."

"జమ్మూ - కాశ్మీర్ భారత దేశంలో అంతర్భాగం, అందువల్ల ఈ ప్రాంతం విషయంలో పాకిస్తాన్‌తో చర్చలు జరిపే హక్కుగానీ, అవకాశంగానీ చైనాకులేదు. అసలు పాకిస్తాన్ చైనాలమధ్య సరిహద్దు అంటూ లేనేలేదు.

స్కూలు టీచర్లకు తక్కువ జీతాలు

పెంచడం అవసరమని శ్రీ చాగ్లా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

ప్రెస్‌క్లబ్ విందులోవిద్యామంత్రి శ్రీ చాగ్లా ప్రసంగిస్తూ కాలేజీ ఉపాధ్యాయుల జీతాలను పెంచాలంటూ యూనివర్శిటీ గ్రాంట్సు కమిషన్ సూచించినదనీ. త్వరలో నే ఆ విధంగా పెంచబడతాయనీ అన్నారు.

"స్కూళ్ళలో టీచర్లకిచ్చే జీతాలుతక్కువగా వున్నాయి. వానిని పెంచేటందుకు ఏదో పని చేయకపోతే విద్యా స్థాయిలలో చెప్పదగినంత కూర్పురాదు"-అనికూడా చెప్పేరు.

ఉపాధ్యాయుని హోదా, ప్రతిష్ఠా పెరగాలనీ, ఆ దృష్టిలోనే ఉపాధ్యాయులకు జాతీయ పురస్కరణల పద్ధతి ప్రవేశపెట్టబడిందనీ ఆయన అన్నారు.

"శిక్షణ కూడా మంచిది ఇవ్వవలసి వుంది. అన్ని స్థాయిల ఉపాధ్యాయులకూ శిక్షణనిచ్చే [illegible] ప్రభుత్వం ఆలోచిస్తూంది.'

హైదరాబాద్ భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ

హైదరాబాద్, ఏప్రిల్ 14

హైదరాబాద్ రామచంద్రపురంలో నిర్మించబడుతున్న భారీ "ద్యుత్ పరికరాలఫ్యాక్టరీలోని ఒక భాగమైన 'ఆక్జలరీ వర్క్‌షాపు'లోని ఒక యంత్రానికి, ప్రాజెకు ఆఫీసరు శ్రీ ఎస్. డి. ఎమ్. అప్పా ప్రారంభోత్సవం చేశారు.

ఈ యంత్ర, పునాదుల నిర్మాణానికి కావలసిన బోల్టులను తయారు చేస్తుంది, ఇంకా ప్రత్యేక భాగాలను తయారు చేస్తుంది.

ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి ఆగ నెలలో ఈ ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం చేస్తారు.

రు 35 కోట్ల వ్యయంకాగల ఈ ఫ్యాక్టరీని జకొస్లోవేకియా సహాయంతో నిర్మిస్తున్నారు. ఈ ఫ్యాక్టరీలో ఆల్టర్నేటర్లు. టర్బైనలనే టర్బు తయారవుతాయి.

గౌతమి బోటు ప్రమాదంపై న్యాయ విచారణ?

ప్రభుత్వ ప్రతినిధి వివరణ

హైదరాబాద్, ఏప్రిల్ 15

గౌతమి బోటు ప్రమాదంపై న్యాయ విచారణ జరిపే విషయాన్ని ముఖ్యమంత్రి ఇక్కడకు వచ్చిన తరువాత నిర్ణయిస్తారని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడిక్కడ పత్రికల వారికి తెలియజేశారు.

తూర్పుగోదావరిజిల్లా కలెక్టరు తుది నివేదిక కోసం తాము ఇంకా వేచి ఉన్నామని ఈ ప్రతినిధి తెలియజేశారు.

ఈ ప్రమాదంలో మరణించినవారి కుటుంబాలకు ముఖ్యమంత్రి తమ సానుభూతిని తెలియజేశారని అన్నారు.

ఇంతవరకు అందిన సమాచారాన్నిబట్టి రెండు పడవలు జంటగా కట్టి రేవుదాటిస్తున్నారనీ సుమారు 50 మంది వరకు ఆ బోట్లపై ఎక్కారనీ, పడవలు మునిగిపోవడంతో 28 మంది మునిగిపోయారనీ, వారందరి శవాలు వెలికి తీయబడ్డాయని అన్నారు.

ఈ సంవత్సరం జరిగిన ఇటువంటి ప్రమాదాలలో ఇది మూడవదనీ అందుచే దీనిపైన్యాయ విచారణ సాగిస్తారా? అని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం యిస్తూ, ముఖ్యమంత్రి నగరానికి 20 వ తేదీన తిరిగి వస్తారనీ, వచ్చిన తరువాత ఆయన ఈ విషయమై తుది నిర్ణయం చేస్తారనీ ప్రభుత్వ ప్రతినిధిఅన్నారు. (పి. టి.)

కచ్ - సింధు సరిహద్దు:

యథాస్థితినేర్పరచడం ఈనాటి తక్షణకర్తవ్యం

న్యాయమైన ఈ సూచనకు అంగీకరించవలసిందిగా పాకిస్తానుకు శ్రీ శాస్త్రి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

సరిహద్దు సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించు కొనడమే భారతదేశం యొక్క వుద్దేశమనీ, అలా గాక పాకిస్తాను సైన్యాల నుపయోగించదలచుకొంటే భారతదేశం దానికి తలవొంచబోదనీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి నేడిక్కడ అన్నారు.

"సరిహద్దు నిర్ధారణ జరిగివుండకపోతే ఉభయదేశాల అధికార్లూ కలుసుకోవచ్చు. సర్వే జరిపించవచ్చు. సరిహద్దు నిర్ధారణ చేయించి స్తంభాలు పాతించవచ్చు.

"కాని అలా చేయక కచ్‌సరిహద్దులో పాకిస్తాను కాల్పులకు దిగడం విచారకరం. ఈ పరిస్థితులలో యథాస్థితిని ఏర్పరచడం ప్రథమ కర్తవ్యం.

"ఈ న్యాయమైన సూచనకు పాకిస్తాను అంగీకరించాలి. భారతదేశం బల ప్రయోగానికి లొంగ బోదు."

వైశాఖి, ఈద్ ఉల్ జుహా, మహావీర జయంతిలను నిర్వహించేటందుకు ఢిల్లీ పౌరుల జాతీయ సమైక్యతా సంఘం ఆధ్వర్యాన ముస్లిములూ, హిందువులూ కలిసి యేర్పరచిన సభలో మాట్లాడుతూ శ్రీ శాస్త్రి ఈమాట అన్నారు.

పాకిస్తానూ, చైనా భారతదేశ సరిహద్దులలో సేనలను దృఢపరచుకొంటూ ప్రమాదం కలిగించనున్న ఈ సమయంలో దేశంలోని వివిధ కులాల, మతాలవారు సమైక్యం కావలసిన అవసరం ఎంతేనా వుందని శ్రీ శాస్త్రి అన్నారు,

"భారత దేశం తన సమస్యలను విజయవంతంగా పరిష్కరించుకోగలదు. అయితే ఎక్కువ కాలం పట్టవచ్చు. ఢిల్లీలో హిందువులు, ముస్లిములు, సిక్కులు సంయుక్తంగా వైశాఖి, ఈద్, మహావీరజయంతులను జరపడంలో చూపుతున్న సహృదయత దేశవ్యాప్తం కావాలి "

ఢిల్లీ డిప్యూటీ మేయర్ శ్రీ కె ఎల్ భగత్, ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ మీర్ ముష్తాక్ అహమ్మదులు కూడా ఆ సభలో ప్రసంగించారు.

ప్రధాని సూచనకు పాక్ నిరాకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

కంజర్‌కోట్ ప్రాంతంలో తాను ఆక్రమించిన ప్రదేశాన్ని వదలిపెట్టడం ప్రాతిపదికపై పాకిస్తాను భారతదేశంతో కచ్ - సింధ్ సరిహద్దు సమస్యలను చర్చించడానికి నిరాకరించింది. ఆ సమస్యను నేటి సాయంకాలం మంత్రివర్గ అత్యవసర కమిటీ చర్చించినట్లు తెలుస్తూంది.

చర్చావకాశాలను గురించి రేపు లోక్‌సభకు తెలియపరుస్తారు.

కంజర్‌కోట్‌లో ఆక్రమణనుంచి వైదొలగితే చర్చలు జరప వచ్చునని శ్రీ శాస్త్రి ప్రతిపాదనకు పాకిస్తాన్ అభిప్రాయం ఏమిటోపాకిస్తాన్ హైకమిషనరు శ్రీ అరద్ హుస్సేన్ విదేశాంగ కార్యదర్శి శ్రీ సి. ఎస్. ఝాకు నేడుదయం తెలియపరచారు.

కంజర్‌కోట్ తమదేననీ, దానిని వదలిపెట్టే ఆలోచన లేదనీ పాకిస్తాన్ తెలిపిందట.

కంజర్‌కోట్‌ను ఖాళీ చెయ్యాలంటే ఇంక చర్చలకు ఏనేముందని శ్రీ హుస్సేన్ అన్నారు.

వైన్యాధికారి వర్గాధ్యక్షుడు జనరల్ జె. ఎన్. చౌదరి నేటి సాయంకాలం ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రిని కలుసుకున్నారు,

చైనా-పాక్ సంధిలో ఈ దాడి ఒక భాగం

జకార్త ఏప్రిల్ 14

అమెరికా సైన్య సహాయంగా ఇచ్చిన పరికరాలను పాకిస్తాను సింధు కచ్ సరిహద్దులో

(మిగత 6 వ పేజీలో)

బేగంపేటలో ఐ. ఎ. ఎఫ్ విమానం దగ్ధం

హైదరాబాద్, ఏప్రిల్ 14

బేగంపేట విమానాశ్రయంలో నేటిపుదయం రోజువారీ శిక్షణ కొరకు ఎగరడానికి బయలుదేరిన భారత విమానశాఖకు చెందిన విమానంనిప్పుఅంటుకొన్నది. వెంటనే విమాన చోదకులు పారాచూట్‌ద్వారా క్రిందకు సురక్షితంగా దూకారు. అగ్నిమాపక యంత్రాలు శీఘ్రంగా వచ్చాయి కాని అప్పటికే విమానం మంటలకు దగ్ధమైపోయింది.

రాజ్యసభ అకౌంట్ల పరిశీలన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

లోక్‌సభ అకౌంట్లను పరిశీలించే లోక్‌సభ కమిటీయే రాజ్యసభ అకౌంట్లనుకూడా పరిశీలించాలన్న సూచనను గురించి ఆలోచిస్తానని నేడు లోక్‌సభలో స్పీకరు శ్రీ హుకుంసింగ్ అన్నారు.

పాముకోసం ఏడ్చిన పసి బాలుడు

డార్విన్, ఏప్రిల్ 14

తమ పొరుగింటివారి పిల్లి చంపబోతున్న త్రాచుపామును "టానీసీమోర్" అనే మూడేండ్ల బాలుడు రక్షించి తన చేతికి చుట్టుకు ఇంట్లోకి వచ్చాడు.

అదిమూది వణికిపోతున్న తల్లితో "నాకేమీ భయంలేదమ్మా! దీనికిఎవ్వరులేరు! నేనుచూచాను' అని అన్నాడు.

పిల్లవాడేమవుతాడోననే భయంతో "దాన్ని వదలివేయ"మని శ్రీమతి సిమోర్ గట్టిగా అరిచింది.'

తల్లి కేకకు భయపడి కుర్రవాడు పామును వదిలివేశాడు. ప్రక్కింటి అబ్బాయి ఒకతనువచ్చి ఆ పామును చంపాడు. దానితో పామును చంపవేశారని ఏడుస్తూ టానీ బయటికి వెళ్ళిపోయాడు. ఆ కుర్రాడు క్షేమంగానే ఉన్నాడు.

ఈ ఘటన జరిగిన రెండు గంటల తర్వాత ప్రక్కయింటి వారి పిల్లి మరణించింది.

అధిక సంఖ్యలో గృహాల నిర్మాణం

న్యూఢిల్లీ. ఏప్రిల్ 15

దేశంలో అధికాధికంగా ఇండ్లను నిర్మించేట దుకై ప్రతిపాదనలను ప్రభుత్వం యీ సంవత్సరాంతంలోగా సభముందు పెడుతుందని శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు లోక్‌సభలో చెప్పేరు.

కచ్ పరిస్థితిపై స్వర్ణసింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

కచ్ సరిహద్దులోని పరిస్థితిపై విదేశాంగ మంత్రి నేటి సాయంకాలం ఒక ప్రకటన చేయగలరని లోక్‌సభలో ప్రకటించారు.

కంజర్‌కోట్ చౌకీని విడిచిపెట్టడానికై పాకిస్తాన్ నిరాకరించిందన్న వార్తలను ప్రభుత్వ దృష్టికి తెస్తూ కమ్యూనిస్టు సభ్యురాలు శ్రీమతి రేణుచక్రవర్తి తదితరులూ కాల్ ఎటెన్షన్ నోటీసు ప్రతిపాదించారు. దానిమీద ఈ ప్రకటన చేశారు.

సింహళ-భారతదేశాలఒప్పందానికి డడ్లీ సేనానాయకే తిలోదకాలా?

ఒడంబడిక అమలు జరుపుతామని ప్రభుత్వం నిర్దిష్టప్రకటన చేయాలని కోరుతూ సింహళ ప్రతిపక్షాల డిమాండు

ఇటీవల సింహళ - భారత దేశాలు చేసుకొన్న ఒప్పందాన్ని భగ్నం చేసేందుకు ప్రయత్నించినందుకు ఉత్తర వియత్నాంపై అమెరికా విమానదాడిని ఖండించనందుకు, అలీనవిధానాన్ని విడనాడ నిశ్చయించినందుకు సింహళ నూతన ప్రభుత్వానికి సింహళ పార్లమెంటులోని ప్రతిపక్షాలు నిరసన తెల్పాయి.

గవర్నర్ జనరల్ ప్రసంగానికి అభినందన తీర్మానానికి సంయుక్తంగా సవరణలు ప్రతిపాదిస్తూ ప్రతిపక్షాలు నోటీసులు ఇచ్చాయి.

కొలంబో ఏప్రిల్ 15

ఇటీవల భారత - సింహళ దేశాలు చేసుకొన్న ఒప్పందాన్ని అమలు జరిపేవిషయంలో నిర్దిష్టమైనహామీలు తన ప్రసంగంలో గవర్నర్ జనరల్ పొందుపరచ నందుకు గవర్నర్‌జనరల్‌నుఅభినందించేతీర్మానానికి సవరణనుప్రతిపాదిస్తూ సింహళ పార్లమెంటులో ప్రతి పక్షాలు నోటీసు ఇచ్చాయి.

ఈ సవరణ నోటీసుపై లంకసమసమాజ్ పార్టీ, శ్రీ లంకఫ్రీడమ్ పార్టీ, కమ్యూనిస్టుపార్టీ సంతకాలు చేశాయి.

ఒప్పందాన్ని అమలు జరపటంలో గల చిక్కులను తొలగించేనిమిత్తం భారతదేశంతో ఇంకా సంప్రదింపులు కొనసాగించాలనే పేరుతో కొన్ని వర్గాల స్వార్థపూరిత ప్రయోజనాల నిమిత్తం ఆ ఒప్పందానికిభంగం కలిగించేందుకు ప్రస్తుత ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ప్రతిపక్షాలు స్పష్టం చేశాయి.

మరో 9 సవరణలకు కూడా ప్రతిపక్షాలు సంయుక్తంగా నోటీసులు ఇచ్చాయి. ప్రతిపక్షాలను బలపరుస్తున్న ఇండిపెండెంట్ సభ్యులు కూడా ఈ నోటీసులపై సంతకాలు చేశారు.

ప్రతిపక్షాలు సవరణ ప్రతిపాదించిన అంశాలలో చైనాతో గతంలో సింహళం చేసుకొన్న నౌకావ్యాపార ఒప్పందంపై నూతన ప్రభుత్వం వైఖరిని వెల్లడించకపోవటం ఒకటి.

ఉత్తర వియత్నాంపై అమెరికా విమాన దాడులు జరపటాన్ని ఖండించనందుకు, దక్షిణ వియత్నాం నుండి అమెరికా సైన్యాలు ఉపసంహరించుకోవాలని నూతన సింహళ ప్రభుత్వం డిమాండ్ చేయనందుకు ప్రతిపక్షాలు విచారం వ్యక్తం చేశాయి

సింహళంలోని కొన్నిదేశాల దౌత్యప్రతినిధి వర్గాలపట్ల నూతన ప్రభుత్వం వివక్షత ప్రదర్శించటంవలన, కొత్తప్రభుత్వం అలీన విధానాన్ని అనుసరించ వాంఛించటంలేదని స్పష్టమౌతున్నదని ప్రతిపక్షాలు పేర్కొన్నాయి.

ఇటీవల సింహళ ప్రభుత్వం ఉత్తర కొరియా, ఉత్తర వియత్నాం, తూర్పు జర్మనీలను తమ దౌత్య సిబ్బందిని తగ్గించుకోవలసిందిగా కోరింది.

నాగా ప్రాంతంలో డకోటా విమాన పతనం: చనిపోయిన 9 మంది వైమానికాధికారులలో ఆంధ్రులొకరు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

భారత వైమానిక శాఖకు చెందిన ఒక డకోటా విమానం నిన్న నాగా భూమి ప్రాంతంలో కూలిపోయింది ఆ విమానంలో ప్రయాణం చేస్తూవున్న 9 మంది వైమానికాధికారుల లోనూఅరుగురి శవాలు మాత్రం నేటి మధ్యాహ్నం వరకు దొరికాయి

చనిపోయిన వారిలో ఆంధ్రుడు ఫ్లయింగ్ ఆఫీసర్ కె వి యస్. శర్మ ఒకరు. వీరి [illegible] ఫ్లయింగ్ ఆఫీసర్ శ్రీ కె. వి. చలపతిరావుగారి కుమారుడు ఈయన ఈ సమాచారాన్ని రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ డి. యస్. రాజు నేడు లోక్‌సభలో తెలియజేశారు.

నాగాభూమిలోని మోక్‌చాంగ్ ప్రాంతంలో సైనిక సరఫరాలను అందించే పనిలో వుండగా తుఫానులో చిక్కుకొన్న ఫలితంగా యీ విమాన ప్రమాదం సంభవించింది.

విచారణ

ఈ ప్రమాదం గురించి విచారణ జరిపేం [illegible]

వెళ్ళిందని శ్రీ రాజాగారు తెలిపారు.

మృతుల కుటుంబాలకు కావలసిన ఆర్థికాది సహాయం అంతా అందజేస్తామన్నారు.

ఈ ప్రమాదం విధ్వంసక చర్యఫలితమేమో విచారించ వలసిందిగా ప్రొఫెసర్ డి. సి [illegible] ప్రభుత్వాన్ని కోరారు

మరో రెండు కేంద్ర పారిశ్రామిక ట్రిబ్యునల్ల ఏర్పాటు: లోక్‌సభలో కార్మికపద్దుపై చర్చకు మంత్రిసమాధానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

కలకత్తా, జబల్‌పూర్‌లలోమరో రెండు కేంద్రపారిశ్రామిక ట్రిబ్యునళ్ళను ఏర్పాటుచేయాలని తాను అభిప్రాయపడుతున్నట్లు కేంద్రకార్మికశాఖామంత్రి శ్రీ డి సంజీవయ్య నేడు లోక్‌సభలో కార్మికపద్దుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ అన్నారు.

కార్మికమంత్రిత్వశాఖ ఆధిపత్యాన నిర్వహింపబడే వివిధ కార్యక్రమాలను తనిఖీ చేసేదుకు, కొత్త పథకాలను సూచించేందుకు ఒక కమిటీని నెలకొల్పాలనే ప్రతిపాదన ప్రభుత్వం ముందు గలదని ఆయన అన్నారు.

కనీస వేతనాల సమస్యను పరిశీలించేందుకు ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తామని వేతనాల పెంపు, వాటి అమలు విషయాలను ఆయన పరిశీలిస్తారనీ కార్మికమంత్రి చెప్పారు.

ఐచ్ఛిక మధ్యవర్తిత్వ పద్ధతుల సార్వత్రికతను ప్రచారంలో పెట్టేందుకు జాతీయ మధ్యవర్తిత్వ విధాన అభివృద్ధి సంస్థను నెలకొల్పే విషయాన్ని గురించి కార్మిక మంత్రిత్వశాఖ ఆలోచిస్తున్నదని శ్రీ సంజీవయ్య అన్నారు.

కేంద్ర కార్మిక సంఘాల సభ్యత్వాన్ని గురించి పరిశీలన ప్రతి సంవత్సరానికి మాకుగా రెండేండ్ల కొకసారి జరగాలని నిర్ణయించినట్లు ఆయన తెల్పారు.

కార్మిక సంఘాల కార్యకర్తలు అభివృద్ధి చెందిన దేశాలలో శిక్షణపొందే సౌకర్యాలను అత్యవసర పరిస్థితి మూలంగా నిలుపుదల చేయవలసి వచ్చిందని, ఇకముందు ఆ సౌకర్యాలు తిరిగి పునరుద్ధరింప బడతాయని ఆయన అన్నారు.

ఒకే రకమైన బాధ్యతలు కల్గివున్న కారణంగా లేబరుఆఫీసర్లను పారిశ్రామిక సంబంధాల యంత్రాంగంలో కలిపివేసే విషయాన్ని గురించి ఆలోచిస్తున్నామని శ్రీ సంజీవయ్య అన్నారు. ఈ విషయాన్ని వివరాలతో సహా పరిశీలిస్తున్నామని త్వరలో నిర్ణయం గైకొనబడగలదని ఆయన అన్నారు.

బోనస్ కమీషన్ సిఫార్సులను అమలు పరచేందుకు అవసరమైన బిల్లుతోసహా కొన్ని బిల్లులను సభలో ఈ సంవత్సరం ప్రవేశ పెట్టాలని నిశ్చయించామని. బోనస్‌కు సంబంధించిన బిల్లు వీలైతే ఈ సమావేశంలోనే ప్రవేశపెట్టాలని అభిప్రాయ పడుతున్నామని. ఇందుకు అవసరమైన ముసాయిదా బిల్లు కూడా రూపొందించబడిందని ఆయన చెప్పారు.

భవన నిర్మాణ, ఫిల్ము, బీడీ తదితర పరిశ్రమలలో కంట్రాక్టు కూలీలపని పరిస్థితులను క్రమబద్ధం చేసే దుకు అవసరమైన ఒకబిల్లును కూడా ప్రవేశ పెట్టాలని నిర్ణయించినట్లు ఆయన తెల్పారు.

బీడీ పరిశ్రమకు సంబంధించిన ముసాయిదా బిలుకు తుదిరూపమివ్వబడిందని, త్వరలో ఆ బిల్లును సభముందు ఉంచడం జరుగుతుందని శ్రీ సంజీవయ్య ప్రకటించారు.

ప్రభుత్వరంగంలోని పరిశ్రమలలో కార్మిక

(మిగత 6 వ పేజీలో)

కోస్తా జిల్లాల్లో వరదముంపు నివారణ

సమగ్రపథకం గురించి నివేదిక సమర్పణకు గడువు పొడిగింపు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, ఏప్రిల్ 15

కోస్తాడెల్టాజిల్లాలో ఏటేటా సంభవించేవరద ముప్పు నివారణకు ఒకసమగ్రపథకం సూచించడానికి కేంద్రప్రభుత్వం నియమించిన పుచిణుల కమిటీ, తన నివేదికను సమర్పించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరికొంత గడువును హెచ్చించింది.

గత సంవత్సరం భారీవర్షాల ఫలితంగా విపరీతంగా వరదలు సంభవించి అపారనష్టం కలిగింది. అందుపై కేంద్ర ప్రభుత్వం 1965 జనవరిలో శ్రీ మిత్రా ఆధిపత్యాన ఒకనిపుణుల కమిటీని నియమించింది,

ఈ కమిటీ పరిసితిని పరిశీలించి మూడు నెలలలోగా నివేదిక సమర్పించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ కమిటీ కోస్తాజిల్లాల్లో విస్తారంగా పర్యటించి,అనేక మురుగు కాల్వలను, యేరులను తనిఖీచేసింది.

ఈ కమిటీ నివేదిక సమర్పణకు గడువును ఇప్పుడు జూన్ 30 వ తేదీ వరకు పొడిగించారు

1964-65 సంగనకు కడవకొల్లు గ్రామ పంచాయతీకి రావలసిన పన్నులు నూటికి నూరుపాళ్ళ వసూలైనవి.

11 వ చేనేత సప్తాహం:

చేనేత వస్త్ర ప్రదర్శనము

11-4-65 నుండి **18-4-65** వరకు

విజయవాడ ఆంధ్ర జింఖానా గ్రౌండ్స్‌లో.

రూపాయికి 10 పైసలు చొప్పున ప్రత్యేక రిబేటు

ది **16-4-65** శుక్రవారం కార్యక్రమం

రాత్రి గం॥ 7 లకు "కురుక్షేత్రం" [నాటకం]

ఆంధ్ర ఆర్టిస్ట్స్ అసోసియేషన్, తెనాలి
(పీసపాటి & పార్టీ వారిచే

విశాలాంధ్ర

కాంగ్రెస్ సేవక్ సమాజ్

కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ పార్టీ కార్యకర్తలను ఆశ్రితులను, అనుయాయులను పోషించడానికి పార్టీ నిధులనో, సొంతడబ్బునో ఖర్చుపెట్టుకుంటే ఎవ్వరికీ ఆక్షేపణ లేదు. కాని అధికారమున్నదిగదా అని ప్రజల డబ్బును అందుకై ఖర్చుచేస్తే, అంతకన్న అవినీతికరమైన, ఆక్షేపణీయమైన పని మరొకటి లేదు.

భారత సేవక్ సమాజ్‌కు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ 14 సంవత్సరాలుగా ఇచ్చిన మూడుకోట్ల ఇరవై ఆరు లక్షల రూపాయల గ్రాంట్లు అధికార పార్టీని ఆశ్రయించుకొని వున్న సోమరిపోతుల పోషణకై ఖర్చుపెట్టిన మొత్తంక్రింద జమే

14 సంవత్సరాల క్రితం ప్రభుత్వాధినేతలు మహా ఆర్భాటంతో భారత సేవక్‌సమాజ్‌కు ప్రారంభోత్సవం చేసిన రోజుల్లోనే ఇది కాంగ్రెస్ సేవక్ సమాజ్‌గా మారుతుందని కమ్యూనిస్టు పార్టీ తదితర ప్రతిపక్షాలు హెచ్చరించాయి

అన్నట్టుగానే ఈ సంసను కేంద్రంలోను రాష్ట్రాలలోనూ కాంగ్రెస్ సత్రాపుల తమనున్నలలో మెలగే వారికి అప్పచెప్పారు. దీనితో పాటు లక్షలాది డబ్బు ముట్టచెప్పారు

ఈ సంస్థ కార్యకలాపాలేమిటో ప్రభుత్వం ఇస్తున్న గ్రాంట్లు ఏ విధంగా ఖర్చవుతున్నవో భారత్‌కు ఏమి సేవ చేస్తున్నదో ఎవరికీ తెలియదు.

అయితే తెరచాటున వున్న చిదంబర రహస్యం ప్రజలకు తెలియదా! అంతే తెలుసు ఇది, గౌరవ ప్రదమైన సైన్‌బోర్డు చాటున ప్రజల డబ్బును అపహరించడానికిసిగ్గు పడని 'పెద్దమనుషుల' సంఘమని తెలుసు.

కాని బక్షీలూ,పట్నాయక్‌లు, కైరాన్‌లు, ముంద్రాలు సర్వసాధరణమైపోయిన కాంగ్రెస్ రాజ్యంలో ప్రభుత్వధనాపహరణకు ఆవేశపడడం కూడా మానుకొన్నారు ప్రజలు.

ఐతే, భారత్ సేవక్ సమాజ్‌ను గురించి పబ్లిక్ అక్కౌంట్స్ కమిటీ లోక్‌సభకు సమర్పించిన నివేదికను చూచిన తరువాతనైనా ఈ సంస్థకు గ్రాంట్లు మంజూరు చేయటం మానుకొంటుందా అని ప్రభుత్వాన్ని వారు ప్రశ్నించవలసి వున్నది.

ఈ 14 సంవత్సరాలలో ప్రభుత్వం దీనికి ముట్టచెప్పిన డబ్బుకు ఖచ్చితమైన జమా-ఖర్చుల లెక్కలు లేవు ప్రభుత్వంనుండి గ్రాంట్లు పొందే సంస్థలు తమ లెక్కలను ఏఏటా ఆడిట్ చేయించి వాటిని ప్రభుత్వానికి నివేదించవలసి వుండగా ఇంతవరకు అలాంటిది జరగలేదు

మీ సంస్థ నిర్వాహకు లెవరని పబ్లిక్ అక్కౌంట్స్ కమిటీ ప్రశ్నించిన తరువాత, గత మార్చి 19 న మొట్టమొదటి సారిగా భారత్ సేవక్ సమాజ్ నిర్వాహకులజాబితాను సొసైటీల రిజిష్ట్రారుకు అందజేసిందట ఏఏటా వీరిజాబితాను అందజేయాలని నిబంధనలను ఈ 14 సంవత్సరాలుగా అది పాటించడం లేదన్నమాట.

డబ్బును స్వాహాచేసిన ఉదంతాలెన్నో వున్నవని, వీటిపై నిష్పాక్షికమైన విచారణ జరిపించే విషయం ఆలోచించాలనికూడ పబ్లిక్ అక్కౌంట్స్ కమిటీ సూచించింది

మొత్తం సంస్థే కాంగ్రెస్ పార్టీ ఆశ్రితుల చేతుల్లో వుంది. అందులో సైతం ద్రవ్యాపహరణలు జరిగాయంటే దొంగలమధ్య సంపకాలు కుదరక అక్కడా రచ్చకెక్కారన్నమాట

ఇంతకూ ఈ సమాజ్ చేస్తున్న ఘనకార్యాలపై పబ్లిక్ అకౌంట్స్ కమిటీ వ్యాఖ్యానించలేదు కాని ఒక్కమాట మాత్రం చెప్పింది ఇది 1955 నుండి ప్రాజెక్టుల, తదితర నిర్మాణ కార్యక్రమంలో పాల్గొంటున్నదట

ఈ కార్యకలాపాలలో జరుగుతున్న కుంభకోణాలు మనకుతెలుసు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడి కాల్వ త్రవ్వకంలో భారత్ సేవక్ సమాజ్ కొన్ని లక్షలపని కాంట్రాక్టుకు తీసుకొన్నది ప్రభుత్వానికి డబ్బు ఖర్చయింది కాని పని మాత్రం జరగలేదని ప్రాజెక్టుపై వెలువడ్డ నివేదిక ఆనాడు బయటపెట్టింది

ఆంధ్ర ప్రదేశ్ భారత సేవక్ సమాజ్ అధ్యక్షుడు శ్రీ మందుముల నరసింగరావు రాష్ట్రంలో ఈ సమాజ కార్యకలాపాలను వివరిస్తూ తిరుపతి యాత్రికుల ఇళ్ళ నిర్మాణం, నాగార్జునసాగర్ ఎడమకాల్వ తవ్వకం, సిద్ధాంతం దగ్గర రస్తా నిర్మాణం మొదలు గాగల పనులు కాంట్రాక్టుకు తీసుకొని పనిసాగిస్తున్నట్లు చెప్పారు, ఈ ఘనకార్యం చేయడానికి ఈసమాజ మెందుకు? దీనిపోషణకు ప్రభుత్వం కోట్లాది డబ్బు గ్రాంట్లు ఇవ్వడమెందుకు?

కాంట్రాక్టర్లు లేకనా? లేక లేబరు కాంట్రాక్టు సొసైటీలకు పని దక్కకుండా అడ్డపడటానికా?

శ్రీ మందుముల నరసింగరావు సమాజ్ కార్యకలాపాలను గురించి మరొకమాట చెప్పారు. ప్రజలకు అవసరమైన ఆహార వస్తువుల ధరల ప్రమాణాలు ఎలా పెరుగుతున్నవో ఒక సూచికను తయారుచేస్తుందట.

ప్రభుత్వశాఖ లున్నాయి. గణాంక సంస్థ లున్నాయి ఈ పని ఎందుకు తను నెత్తికెత్తు కున్నట్లు?

ఇలాంటి కుక్షింభరులసంస్థల పోషణకు ప్రజల డబ్బు దుర్వ్యయం చేయడం క్షమించరానిది. కాబట్టి ఇంతవరకుఖర్చుచేసిన డబ్బు ఎలా వ్యయమైనదో ప్రభుత్వం విచారణ జరిపించినా జరిపించకున్నా, వీటికిచ్చే గ్రాంట్లను వెంటనే ఆపివేయాలని డిమాండ్ చేస్తున్నాము.

సర్వాయుధ విసర్జనే నేడు మానవజాతి మనుగడకు మార్గం

శ్రీ కె.పి.ఎస్.మీనన్ హితవు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

సంపూర్ణ సర్వాయుధ విసర్జనకు కృషి చేయడం తప్ప నేడు మానవజాతి మనుగడకు మరో మార్గంలేదని సోవియట్ యూనియన్‌లో భూత పూర్వ భారత రాయబారి శ్రీ కె. పి. ఎస్. మీనన్ నేడిక్కడ అన్నారు.

'ఇండియన్ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ స్టడీస్' సంస్థవారు ఏర్పాటుచేసిన "అంతర్జాతీయ సహకార" ఉపన్యాసాలలో మూడవ దాంట్లో ప్రసంగిస్తూ శ్రీ మీనన్ ఈ మాట అన్నారు.

"యుద్ధం నివార్యమా, అనివార్యమా అనే ఆలోచనల దృష్ట్యా అణుబాంబు నిర్మాణానికెంతో ప్రాముఖ్యం వుంది. మానవుడు మొట్టమొదటి మారు ఉపయోగించినవారికీ ఉపయోగించబడినవారికీ కూడ సర్వనాశనం కలిగించగల ఆయుధాన్ని నిర్మించాడు. అంటే ఈ మాటు యుద్ధంవస్తే ఒకరు విజయం పొందడం వేరొకరు ఓడిపోవడమూ వుండదు"

శ్రీ కరుణానిధి విడుదల

మద్రాసు, ఏప్రిల్ 15

డి. యమ్. కె. నాయకుడు శ్రీ కరుణానిధి విడుదలకు మద్రాసు ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది హిందీ వ్యతిరేక ఉద్యమం సందర్భంలో. [illegible] రక్షణ నిబంధనల క్రింద ఈయనను అరెస్టుచేసిన విషయం పాఠకులకు తెలిసినదే.

ప్రధాన మంత్రి అధికారాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

అవినీతి ఆరోపణలతో రాష్ట్ర ముఖ్యమంత్రి మీద చర్య తీసుకొనే అధికారం ప్రధాన మంత్రికి భారత రాజ్యాంగ చట్టం ఇస్తున్నదని విద్యా మంత్రి శ్రీ ఎం. సి. ఛాగ్లా నేడిక్కడ అన్నారు.

ప్రెస్ క్లబ్ విందులో ఈ ప్రశ్న వచ్చింది. రాష్ట్ర ముఖ్య మంత్రి మీద అవినీతి ఆరోపణలు వచ్చినప్పుడు ఆయన పై చర్య తీసుకొనే అధికారం ప్రధాన మంత్రికి రాజ్యాంగ చట్టం ఇస్తున్నదాయని ప్రశ్నించాడు.

"భారత రాజ్యాంగ చట్టం యూనియనుది కాని సమాఖ్యది కాదు. రాష్ట్ర గవర్నర్ రాష్ట్రపతి ప్రతినిధి. రాష్ట్రపతి ఏ రాష్ట్రం యొక్క ముఖ్యమంత్రిపై అయినా అవినీతి ఆరోపణలను గురించి విచారించవలసిందిగా కోరినట్లయితే ఆ ఆరోపణలపై ప్రధాని చర్యలు తీసుకోవచ్చు.

'ఆ రాష్ట్ర శాసనసభ ఆ ముఖ్య మంత్రి మీద అత్యధిక వోట్ల మెజారిటీతో విశ్వాస ప్రకటన చేసినా ప్రధాని చర్యతీసుకోవచ్చు." అని ఆయన అన్నారు.

"అయితే ఒరిస్సా ముఖ్యమంత్రిపై వచ్చిన ఆరోపణలను సి. బి. ఐ. విచారించి, ప్రభుత్వ రికార్డులు పరిశీలించి ఇచ్చిన నివేదిక లోక్‌సభకో వచ్చినప్పుడు అది ఎక్స్‌పార్టీ అన్నారే, అదెల్లా జరిగింది - అని వేరొక ప్రశ్నరాగా శ్రీ ఛాగ్లా ఇల్లా అన్నారు.

"క్రిమినల్ ప్రొసీజరుకోడ్ నిబంధనల ప్రకారం సి. బి. ఐ. ఒక క్రమప్రకారం విచారణజరిపినా దాని నివేదిక ఎక్స్‌పార్టీయే ఒక ఆరోపణ వచ్చింది. దానిని కాదనడానికై దానికి సంబంధించిన వ్యక్తులకు అవకాశం ఇవ్వబడలేదు. న్యాయశాస్త్ర సాంప్రదాయాలెరిగిన జడ్జి ఎవ్వరూ సి. బి. ఐ. విచారణ ఫలితాలు ఆధారంగా తీర్పు చెప్పడు.'

సాంఘికదుర్నీతి నెదుర్కొనేందుకై పత్రికలను సాధనంగా తీసుకున్న కీ. శే. వీరేశలింగం పంతులుగారు

ఆంధ్రజాతి మూలుగుల్ని పీల్చివేసే అవినీతిని, లంచగొండితనాన్ని, దుర్వ్యసనాల్ని రూపుమాపేందుకై పత్రికలను ఆయుధాలుగా ఉపయోగించి, శత్రువుల ప్రతిఘటనను చీల్చి చెండాడారు, కీ శే వీరేశలింగం పంతులుగారు అట్టి యోధుని 117 వ జన్మదినోత్సవ సందర్భంలో [16-4-1965] మరొకసారి వారి దేశభక్తినీ, ధైర్య సాహసాలను జ్ఞాపకం చేసుకుందాం.

శ్రీ కంభంపాటి సత్యనారాయణ

శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులుగారు 1874 లో, అనగా వారి 26వ యేట, "వివేక వర్ధని" అనే మాసపత్రికను స్థాపించారు. దాని ఉద్దేశం. "జనులలో గల దురాచార ప్రవర్తనముల బాపియు, వృద్ధి పద్ధతులను జూపియు, వారి నధిక నీతిమంతులనుగా జేసి, దేశము నున్నత స్థితికి దెచ్చుటకై శక్తివంచన లేక పాటుబడుట దేశాభివృద్ధి కలుగుటకై ఎన్ని విషయములనను, వ్యవహార విషయములనను, కులాచార విషయములనను, నీతివిషయములనను మత విషయములనను నానా ముఖముల కృషి చేయవలయుననియే గాని, ఒక్క రాజ్యాంగ విషయముల యందె పనిచేయుట నాయుద్దేశము కాదు" (స్వీయ చరిత్ర: పుట 85-86)

మనదేశంలో ఎన్నో పత్రికలు తమ తొలి సంపాదకీయాల్లో మహోన్నతమైన లక్ష్యాలను ప్రకటించు కోవడం, తర్వాత ధైర్య సాహసాలు కొరవడ్డంవల్లగాని, నిజాయితీ లోపించడం వల్లగాని సంప్రదాయ ప్రవాహంలో పడి కొట్టుకు పోవడం సామాన్య విషయమైంది సాంఘిక దురాచారాలు, దుష్టసంప్రదాయాలు, అవినీతి రకరకాలైన వికృత రూపాల్లో నేడు సివాలు తొక్కుతూంటే. వాటి నెదుర్కొనేందుకు 'వివేక వర్ధని' వంటి పత్రిక ఒక్కటైనా తెలుగుజాతికి లేకపోవడం ఎంత శోచనీయం!

వేశ్యాలోలుర దుర్నీతిపై "వివేక వర్ధని" దాడి

ఆ నాడు రాజమహేంద్ర వరంలో వేశ్యాలోలుర సంఖ్య అపారంగా ఉండేది గొప్పవారుగా గౌరవించబడే ప్రభుత్వాధికారులు సైతం వేశ్యలకు దాసులై. ఆ వేశ్యల నాశ్రయించిన వారినే గౌరవించేవారు. న్యాయస్థానాలలో సైతం వేశ్యల నుంచుకొన్న న్యాయవాదుల వాదనకే గౌరవం, అందువల్ల, న్యాయవాదులనేకమంది వేశ్యలను చేరదీసేవారు. కొన్ని సమయాల్లో అధికారులే ఒక్కొక్క వేశ్యనొక్కొక్క న్యాయవాదికి అనుగ్రహించేవారు. చివరకు, రాజమహేంద్రవరంలో నున్న వేశ్యలు చాలక రామచంద్రపురం మొదలైన చోట్లనుండి కొత్తవేశ్యలు రప్పించబడేవారు. భోగంమేళాలు హరివారి పేర్లతో కాక, "నాయుడుగారిమేళం," "పంతులుగారి మేళం," శాస్త్రిగారి మేళం" మొదలైన పేర్లతో పిలువబడేవి. ఈ దుర్నీతిని బహిర్గతం చేస్తూ వీరేశలింగం పంతులుగారు "వివేక వర్ధని"లో అనేక వ్యాసాలు వ్రాశారు. ఇందుకు ఆ ప్రముఖులు ఆగ్రహావేశులై. పత్రికను కొన వద్దని చందా దార్లకు సలహాలిచ్చేవారు దూషణ వాక్యాలు కురిపించేవారు: సంపాదకుని ఏమేమో చేయిస్తామని బెదిరించేవారు. కాని, వారి ఆటలు సాగలేదు. వేశ్యల నృత్యశాలలు ఒక్కొక్కటేమూసి వేయబడ్డాయి. పొరుగూళ్ళనుంచి రప్పించబడిన వేశ్యలు స్వగ్రామాలకు వెళ్ళిపోవలసి వచ్చింది.

ఒకసారి జిల్లా న్యాయస్థానంలో న్యాయవాదిగానున్న ఒకవ్యక్తి ఒక వేశ్యకు కిన్నెరికం చేయగా, "వివేక వర్ధని" ఆవార్తను ప్రకటించింది ఆ రసికుడు అప్పటి కేమీ చేయలేక, యింకొక సందర్భాన్ని పురస్కరించుకొని పత్రికమీద మాన నష్టపుదావా వేయడానికి నోటీసు యిచ్చారు. కాని, ఆ వ్యవహారానికి సంబంధించిన సాక్ష్యాన్నంతనూ పంతులుగారు సమకూర్చుకొని సిద్ధంగా ఉన్నారు ఇది గ్రహించి, ఆ న్యాయవాది దావా వేయకుండా ఊరుకోవలసి వచ్చింది.

1876 లో వీరేశలింగం పంతులుగారు "వివేకవర్ధని"ని వారపత్రికగా మార్చారు "హాస్య సంజీవని" అనే పేరుతో కొత్త మాస పత్రికను స్థాపించారు. ఈ రెండిటి సహాయంతో మరింత తీవ్రంగా పోరాట నడిపారు

ఆ రోజుల్లో వివాహాది శుభకార్యాలకు ఆహ్వానించబడేవా రందరూ భోగం మేళాలకు కనీసం ఒక రూపాయి అయినా 'కట్నం" యివ్వడం రివాజు. రాజమహేంద్రవరంలోని ఒక సబ్ మేజస్ట్రేటు ఏదో ఒక సాకుతో నెలకు రెండుసార్లయినా తన యింట భోగం మేళం పెట్టించేవాడు. వాటి కెవరైనా ఆహ్వానితులు వెళ్ళకపోతే దొంగకేసులు పెట్టి కోర్టుకీడ్చేవాడు ముద్దాయి వేశ్యలకీయవలసిన రూపాయికి బదులు నాలుగు రూపాయలు జుల్మానా చెల్లించుకోవలసి వచ్చేది. ఇట్టి అధికార్లు తమ యింట వసూలయే 'కట్నాలలో' సగం మాత్రమే వేశ్యలకిచ్చి. మిగతాసగం తాము కాజేసేవారు. ఈదుష్ట సంప్రదాయాన్ని నిరసిస్తూ "వివేకవర్ధని" ఒక పెద్ద ఉద్యమం ప్రారంభించింది. పంతులుగారు అనేక సభలు జరిపి, "కట్నాలు" చెల్లించేవారిని సంఘ బహిష్కరించేటట్లు తీర్మానాలు చేయించేవారు. వాటిని ఉల్లంఘించిన వారి పేర్లను పత్రికలో ప్రకటించేవారు, ఈ పద్ధతివల్లవేశ్యలకు 'కట్నాలు' చెల్లించే పద్ధతి యించుమించు మాయమయింది

ఒకసారి "హాస్య సంజీవని" వ్యంగ్య ధోరణిలో వేశ్యా వృత్తి వల్ల కలిగే ప్రయోజనాలటూ 'పంచరత్నములు' అనే శీర్షికతో ప్రశ్నలు-సమాధానాలను ప్రకటించింది, అందులో ఒక "రత్నం" — "భోగంవాళ్ల లేకపోతే సంసార్లు చెడిపోతారు గుడిశేటివాళ్ళు విస్తరిస్తారు రేపు ఎడల్ట్రీ కేసులు విస్తరించుతవి."

స్త్రీ విద్యకై కృషి

స్త్రీకి విద్య పనికిరాదనే వాదన ఆరోజుల్లో ప్రబలంగా ఉండేది, శ్రీ కొక్కొండ వెంకటరత్నం పంతులుగారు "హాస్యవర్ధని" అనే పత్రిక ద్వారా యీ ప్రచారంచేసేవారు దీన్నెదుర్కొనేందుకు వీరేశలింగం పంతులుగారు "హాస్య సంజీవని"లో అనేక వ్యాసాలు వ్రాశారు, వాటిలో బహు చమత్కారమైనది 'పురుషులకు విద్యకూడదు' అనే వ్యాసం. అందులో మచ్చుకుకొన్ని వాక్యాలు:

"విద్యాభ్యాసంవల్ల చాలా నష్టాలు కనబడుచున్నవి. ఇప్పుడు కోర్టులలో వుండే తప్పు దస్తావేజులున్నూ, దొంగ వ్రతములున్నూ చదువుమూలంగానేగదా పుట్టుచూ వున్నవి? ఎవరూ చదువుకోని పక్షమున తప్పు దస్తావేజులెలాగు పుట్టునో బుద్ధిమంతుల కందరహా తెలుసు. పూర్వకాలపు వారందరూ చదువుకోకపోయినందున చచ్చిపోయినారా? చదువు లేకపోతే జీవనం జరగదా? కాలుమీద కాలు వేసుకొని కలిగిన మాత్రంలో కాలక్షేపం చెయ్యలేక, తీరి కూర్చుండి విద్యపేరు పెట్టుకొని వృధాగా శ్రమపడటం ఎందుకు? దొరతనంవారు మన గ్రామాలలో బళ్ళు పెట్టింది పిల్లవాళ్ళను పాడుచేస్తూయుండగా దేశాభిమానం గలవారందరమూ [illegible] న్యాయమా? దొరతనం వారికి అందరూ చేరి మాకు విద్య వద్దని మహాజరు అర్జీలను పంపించుకోరాదా?"

స్త్రీ విద్యను గురించి ప్రచారం చేయడంతో బాటు. "హాస్యసంజీవని' బాల్య వివాహాలను, కన్యాశుల్క పద్ధతిని ఖండిస్తూ ఎన్నో ప్రహసనాలను ప్రచురించింది ముఖ్యంగా. 'బ్రాహ్మ వివాహం' అనే ప్రహసనాన్ని అనేకమంది కలిసి చదివేవారు; ఆనందించేవారు. "నేనొకసారి బందరు పురమునకు పోయినప్పు డొక బ్రాహ్మణ బాలిక 'బ్రాహ్మ వివాహము'ను మొదటినుండి తుదివరకు నప్పగించి నాకాశ్చర్యము కలిగించినది." అని పంతులుగారు తమ స్వీయచరిత్రలో పేర్కొన్నారు.

లంచగొండితనంపై పోరాటం

అనాడు లంచాలు తీసుకోవడం ఉద్యోగధర్మమని భావించబడేది, లంచాలిచ్చేవారుగాని, తీసుకొనేవారుగాని దాన్ని తప్పుగా పరిగణించేవారు కారు, 1878 లో రాజమహేంద్రవరానికి డిస్ట్రిక్టు మునసబుగా వచ్చిన పోలూరి శ్రీరాముయ్యగారి విద్యను ఒక కళగా అభ్యసిం

(మిగతా 6 వ పేజీలో)

శ్రీ తిమ్మారెడ్డి ప్రసంగానికి శ్రీ బలరామిరెడ్డి ఖండన

విషయాలు తెలుసుకోకుండా విమర్శలకు దిగుతున్నారని పత్రికాగోష్టిలో నిరసన

హైదరాబాద్, ఏప్రిల్ 14

రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ప్రభుత్వ వ్యవహారాలను నిశితంగా విమర్శించుతూ నిన్న చేసిన ప్రసంగానికి నేడు ఆహారమంత్రి బలరామరెడ్డి సమాధానం యిస్తూ శ్రీ తిమ్మారెడ్డి ఈ విధంగా బహిరంగ ప్రకటనలు చేయడాన్ని ఖండించారు విషయాలు తెలుసుకోకుండా విమర్శలకు దిగారని నిరసించారు

ఎరువుల పంపకంలోను ఆహార ధాన్యాల పంపకంలోను లోటుపాట్లు జరుగుతున్నాయని కాని, ఎరువులలో కల్తీ జరుగుతూందని కాని రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి వద్ద నుండి తనకు ఎట్టి సూచన రాలేదని ఆహారశాఖ మంత్రి శ్రీ బలరామిరెడ్డి నేడిక్కడ పత్రికలవారితో అన్నారు

ఎరువుల పంపకంలో ఎట్టిలోటు జరగకుండా ఖచ్చితమైన చర్యలు తీసుకోవలసిందిగా కలెక్టర్లకు ఉత్తర్వులు ఇవ్వడం వారికి పూర్తి అధికారాలు ఇవ్వడం జరిగిందని. ఈ విషయంలో ఏమైనా లోపాలు జరిగితే రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షునిగా శ్రీ తిమ్మారెడ్డి అలువంటి విషయాలను తన దృష్టికి తీసుకొని రావచ్చుగదా: అని అన్నారు. నా అంతట నేనే ఇటువంటి విషయాలను ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునితో చర్చించి ఉండేవాడిననీ ఆయన అన్నారు, కాని శ్రీ తిమ్మారెడ్డి ఈ విధంగా బహిరంగ ప్రకటనలకు దిగితే తాను పూర్తిగా నిస్సహాయతను తెలుపవలసివుంటుందని అన్నారు దీని అంతర్యాన్ని ఎవరికి వారే గ్రహించవలసివుంటుందని అన్నారు. వాస్తవానికి ఈవిషయాలన్నిటిగురించి శ్రీతిమ్మారెడ్డికి ఏమీ తెలియదని అన్నారు. ప్రభుత్వం తప్పులెక్కలను తెలియజేస్తూందన్న విషయం కూడా యదార్థం కాదని అన్నారు. ఎవరిని మోసగించడానికి మేము తప్పు సమాచారాన్ని ఇవ్వలేదని అన్నారు.

నిన్న ఇక్కడ జరిగిన యువక వ్యవసాయదారుల సదస్సులో ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ తిమ్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వంమీద, పరిపాలనా వ్యవహారం మీద, ముఖ్యంగా ఆహార, వ్యవసాయశాఖ మంత్రిమీద ఘాటు విమర్శలు చేశారు.

రాష్ట్రంలోను, రాజధానిలోను ఆహార పరిస్థితిని మెరుగుపరచేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ముఖ్యంగా నాణ్యమైన బియ్యం సరఫరా చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఈ బియ్యం పంపకం బాధ్యతను కేంద్ర ప్రభుత్వోద్యోగులకు అప్పగించాలని నిశ్చయించామని ఆయన తెలియజేశారు. అప్పుడప్పుడు కొరత ఏర్పడటానికి కారణం పంపకం యంత్రాంగంలో ఉండే లోటుపాట్లేనని అన్నారు గోడౌన్లలో, తగినన్ని [illegible] యంత్రాలు లేకపోవడం, ఈ మధ్యలో కేంద్ర ప్రభుత్వంనుండి ఆహార కార్పొరేషన్‌వారు ధాన్యసేకరణ బాధ్యత స్వీకరించడం మున్నగు ఆటంకాలుకూడా ఇందుకు కారణమని అన్నారు, రాష్ట్రంలో నిల్వకోసం రాష్ట్ర ప్రభుత్వం సేకరించదలచిన 2½ లక్షల టన్నులలో ఇప్పటి కప్పుడే 75 వేల టన్నులను నిల్వ ఉంచామని. మిల్లర్లు ఇంకా ఎక్కువగా యివ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నారని కాని తగిన గోడౌన్ల సౌకర్యం లేకుండా ఉందని అన్నారు. కేంద్రప్రభుత్వానికి ఇచ్చిన గోడౌన్లు అన్నింటినీ, తిరిగి తీసుకోడానికి నిర్ణయించినట్లు తెలిపారు. ఈ గోడౌన్లలో 50 వేల బియ్యంబస్తా నిల్వ ఉందని అన్నారు.

ముందు జాగ్రత్తకోసం అసలు అక్కువున్న ధాన్యాన్ని ఉప్పుడు బియ్యంగా తయారు చేయరాదని ప్రభుత్వం నిషేధించినట్లు మంత్రి తెలియజేశారు.

పంచదార కోటా

ఈనెల రాష్ట్ర పంచదార కోటాను కేంద్ర ప్రభుత్వం హెచ్చించిందని అన్నారు. ఈనెల 750 టన్నులు రాష్ట్రానికి లభించుతుందని అన్నారు.

బియ్యంలో కల్తీని గురించి శ్రీ బలరామిరెడ్డి మాట్లాడుతూ, బియ్యంలో 2 శాతం వరకు అన్యపదార్థం ఉండవచ్చునన్న నిబంధనను సవరించవలసిందిగా తాము ఆహార కార్పొరేషన్‌ను కోరుతున్నామని అన్నారు.

ప్రభుత్వ లోపాలపై శ్రీ తిమ్మారెడ్డి విమర్శ

హైదరాబాద్ ఏప్రిల్ 13

ప్రభుత్వ శాఖల లెక్కల వివరాలన్నీ అబద్దాల పుట్ట అనీ, ఆఫీసరువేసే అంచనాలు ఎప్పుడూ పొరపాటుగానే ఉంటున్నాయనీ ప్రభుత్వంలోని వివిధశాఖలలో అనేక లోట్లు జరుగుతున్నాయని రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ఇక్కడజరిగిన యువక రైతుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

రైతుకు కావలసిన ఎరువులు, నీటి సరఫరాల విషయంలో చాలాలోటుజరుగుతున్నదనీ. వారి అవసరాలను ప్రభుత్వం తీర్చలేకపోతూందనీ అన్నారు అనుమతిలేకుండా భూములను సాగుచేసుకుంటున్న వారిపై పెనాల్టీలు విధించుతున్నారని, రైతుకు గిట్టుబాటైన ధరను ప్రభుత్వం యివ్వడం లేదని కూడా అన్నారు. విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి అన్ని తాలూకా కేంద్రాలలోను నెలకొల్పిన డీసెల్ సెట్లను అమ్మివేయడానికి తీసుకున్న నిర్ణయం చాలా పొరబాటని అన్నారు.

సహకార సంఘాలలో అనేకమైన అక్రమాలు బాహాటంగా సాగిపోతున్నాయని, వీటిని సహిస్తూ ఊరుకొంటున్నారనీ అన్నారు.

ఇండొనీషియా నుండి అమెరికా శాంతిదళం ఉపసంహరణ

హాంకాంగ్, ఏప్రిల్ 14

అమెరికా శాంతిదళం వచ్చే కొలదివారాలలో ఇండొనీషియా నుండి వెడలిపోతారని జకార్తాలో నేడొక అధికార ప్రకటన వెలువడింది.

అమెరికా అధ్యక్షుని ప్రత్యేక రాయబారి ఎల్స్‌వర్త్ బంకర్‌కి, ఇండొనీషియా అధ్యక్షులు డాక్టర్ సుకర్నోకు మధ్యజరిగిన సంభాషణల అనంతరం వెలువడిన సంయుక్త ప్రకటనలో ఈ విషయం స్పష్టంచేయబడింది.

అమెరికా - ఇండొనీషియాల మధ్య ఉద్రిక్తతకు మలేషియా సమస్య కారణమని ఉభయులు అభిప్రాయ పడినట్లు సంయుక్త ప్రకటన తెలుపుతోంది.

ది నేషనల్ కార్బన్ కంపెనీ అనే అమెరికన్ సంస్థను స్వాధీనం చేసుకుంటూ సంయుక్త ప్రకటన వెలువడటానికి నాల్గుగంటల ముందు ఇండొనీషియా ప్రభుత్వం డిక్రీ యిచ్చింది.

ఇండొనీషియా విశ్వ విద్యాలయాల కవసరమయిన సాంకేతిక సహాయాన్ని కొంతవరకు అందచేయడానికి అమెరికా అంగీకరిస్తున్నట్లు సంయుక్త ప్రకటన పేర్కొన్నది.

విదేశీ విధానంలోని కొన్ని అంశాల విషయంలో ఉభయులమధ్య అభిప్రాయ భేదాలున్నవని సంయుక్త ప్రకటన స్పష్టంచేసింది.

ఆ ప్రకటనలో ఇంకా యిలా వుంది; "విదేశాంగ విధానం విషయంలో రెండుదేశాల మధ్య కొన్ని అభిప్రాయభేదాలున్నంత మాత్రాన ఇండొనీషియా - అమెరికాలమధ్య స్నేహం దెబ్బతినరాదు.

మలేషియా సమస్య ఇండొనీషియాకు అత్యంత ప్రధానమయిన సమస్యని సుకర్నో స్పష్టం చేశారు మనీలా, టోకియో ఒప్పందాల ప్రాతిపదికపై మలేషియా సమస్య పరిష్కారం కావాలని ఇండొనీషియా అధ్యక్షుడు స్పష్టం చేశారు.

1963 లో రూపొందిన మలేషియా, ఆగ్నేయాసియాలో నయావలస వాదుల పన్నాగ ఫలితమని ఇండొనీషియా భావిస్తున్నది. ఈ సమాఖ్యను అణిచివేయడానికి సుకర్నో తన కృత నిశ్చయాన్ని వెల్లడించారు. మలేషియాకు మద్దతు యివ్వడానికి అమెరికా నిర్ణయించుకున్నది.

జపాన్ మధ్యవర్తిత్వానికి సుబాండ్రియో విజ్ఞప్తి

సింగపూర్, ఏప్రిల్ 14

ఆసియా - ఆఫ్రికా ఖండాలకు చెందిన నాలుగు దేశాల కమిషన్ ఏర్పరచడానికి సహాయపడుతూ మలేషియాతో తమకున్న విభేదాల పరిష్కారానికి మధ్యవర్తిత్వం నెరపవలసిందిగా ఇండొనీషియా విదేశాంగ మంత్రి సుబాండ్రియో నేడు జపాన్ ప్రధాని ఐసాకు సాటోను విజ్ఞప్తి చేసారు.

జపాను ప్రధాని తరఫున జకార్తాకు రాయబారిగావచ్చిన కవాషిమా నేడీవిషయాన్ని తెలిపారు.

దక్షిణ వియత్నామ్ సైనిక వర్గాలలో అమెరికా వ్యతిరేకత

వాషింగ్టన్ వర్గాలకు గుండెదడ

వాషింగ్టన్, ఏప్రిల్ 14

దక్షిణ వియత్నాంలో సంభవిస్తున్న తాజా పరిణామాలు అమెరికన్ పాలక వర్గాలకు అమితమైన ఆందోళన కల్గిస్తున్నట్లు అమెరికన్ పత్రికలు వ్యాఖ్యానిస్తున్నాయి.

"దక్షిణ వియత్నాంనుండి తక్షణం దయచేయండి" అని దక్షిణవియత్నామ్ ప్రభుత్వమే త్వరలో అమెరికా ప్రభుత్వానికి శ్రీముఖం అందజేయ వచ్చునని "ఈవెనింగ్ స్టార్" సైగాన్ విలేకరి వ్రాస్తున్నాడు.

దక్షిణ వియత్నామ్ ప్రభుత్వ, సైనిక పదవులలోవున్న పచ్చి కమ్యూనిస్టు వ్యతిరేకులను ముఖ్యంగా కాథలిక్ మతస్థులను ఏవేవో సాకులుచూపి, నెమ్మది నెమ్మదిగా అధికారం నుండి బౌద్ధమతాధిపతులు, వారి ప్రభావంలో వున్న సైనికాధికారవర్గం తప్పిస్తున్నారని. ఈ విధంగా అమెరికాను తమ దేశంనుంచి సాగనంపడానికి ప్రాతిపదికలను సమకూర్చుకొంటున్నారని ఆ విలేకరి వివరిస్తున్నాడు.

సైగాన్ నుంచి "న్యూయార్క్ టైమ్స్" విలేకరి తెలుపుతున్న సమాచారం ప్రకారం, దక్షిణ వియత్నాంలోని కాథలిక్‌లు ముఖ్యంగా సైగాన్ నగరం పరిసర ప్రాంతాలలో తమ జనాన్ని సమీకరిస్తున్నారని, కత్తులతో, కర్రలతో వారిని సాయుధం చేస్తున్నారని తెలుస్తున్నది.

కాథలిక్ సైనికాధికారులను బర్తరఫ్‌చేసే కార్యక్రమాన్ని నిలుపుచేయాలని కాథలిక్ మతాధిపతులు దక్షిణ వియత్నామ్ ప్రధానికి విజ్ఞప్తి చేశారు.

సాయుధబలాల అధిపతి మేజర్ జనరల్ ట్రాన్‌వాన్ మిన్‌ను, రక్షణమంత్రి మేజర్ జనరల్ ఎన్‌గుయన్‌వాన్‌తీన్‌ను త్వరలో బర్తరఫ్ చేస్తారని కాథలిక్‌లు భయపడుతున్నారు.

తటస్థవాదులైన బౌద్ధుల పలుకుబడిక్రింద ఉన్న సాయుధ బలాలసమితి తెస్తున్న ఒత్తిడికి ప్రధాని క్వాట్ లొంగి పోతున్నారని కాథలిక్‌లు ఆరోపిస్తున్నారు.

దక్షిణ వియత్నాం నుంచి అమెరికా సైనిక బలాలు వైదొలగవలసిన పరిస్థితి ఏర్పడితే కాథలిక్ మతస్థులంతా ఫ్యూక్వాయికి తరలి పోయే విషయంకూడా ఆలోచిస్తున్నారట.

జనరల్‌ఖాన్ పదవీ భ్రష్టతకు ప్రధాన కారకులైన బౌద్ధ నాయకుడు థిచ్‌ట్రిక్వాంగ్ బౌద్ధ సైనికాధికారియైన జనరల్ ఎన్‌గోయెన్ చాన్‌థితో కత్తుకలిపాడని, వీరిద్దరు కలిసి కమ్యూనిస్టు వ్యతిరేకులైన సైనికాధికారులను నెమ్మనెమ్మదిగా స్వస్తి చెప్పిస్తున్నారని, వారి స్థానాలలో తటస్థ వాదులను నియమిస్తున్నారని అమెరికన్ సైనికాధికారులు ఆరోపిస్తున్నారు.

సైన్యంలో కేంద్ర స్థాయిలో ఈ బర్తరఫ్ కార్యక్రమం ఇంతకుముందే పూర్తి అయిపోయినదనీ, ఈ మార్పుల ప్రభావంఇప్పుడు సైనికాధికార వర్గంలోనే [illegible] రూపంలో వ్యక్తమవుతున్నదని అమెరికన్ విలేకరులు వివరిస్తున్నారు,

అమెరికాకు నమ్మకస్తుడైన నౌకాదళాధిపతి చింగ్ హొంగ్ కాంగ్ బర్తరఫ్ వీనినే సూచిస్తున్నదని వారు పేర్కొంటున్నారు.

అమెరికా సైనికాధికారులు ఈ ప్రమాదాన్ని పసిగట్టినట్టే తమ నౌకాసైన్యాన్ని పెద్ద ఎత్తున దక్షిణవియత్నామ్‌కి దింపుతున్నట్లు, అవసరమైతే, కాథలిక్ సైనికాధికారులచేత తిరుగుబాటు జరిపించి, వారికి అధికారాన్ని కట్టబెట్టించేందుకు చూస్తున్నారని తెలుస్తున్నది.

"యుద్ధం విరమించండి" అనే నినాదంతో బౌద్ధమతాధిపతులు దక్షిణవియత్నామ్ అంతటా పెద్దఎత్తున ఉద్యమం ప్రారంభించడానికి సన్నద్ధమవుతున్నట్లు వార్తలుతెలుపుతున్నాయి.

కచ్-సింధుసరిహద్దు

(1 వ పేజీ తరువాయి)

వుపయోగించినందుకు భారత ప్రభుత్వం నేడు అమెరికా ప్రభుత్వానికి అసమ్మతి తెలిపింది.

భారత రాయబార కార్యాలయోద్యోగి శ్రీ పి. కె. బెనర్జీ నిన్న అమెరికా ప్రభుత్వ కార్యాలయానికివెళ్ళి భద్రతాసంఘంలో పాకిస్తాన్‌మీద చేసిన ఫిర్యాదు నకలును అందచేశారు. పాకిస్తాన్ పథకం వేసుకొని సిధ్-కచ్ సరిహద్దులో దురాక్రమణ చర్యలు జరిపిందని దానిలో తెలిపారు.

ప్రస్తుతం పాకిస్తాను జరిపిన ఈ దుశ్చర్య చైనా -పాకిస్తాన్ మైత్రీ సంబంధాలలో ఒక భాగమనీ, దీని పరిణామాలు ఇంతటితో ఆగవనీ శ్రీ బెనర్జీ అమెరికను అధికారులకు చెప్పారు, పాకిస్తాను అమెరికన్ ఆయుధాల నుపయోగించినందుకు భారతదేశం అసమ్మతిని కూడా ఆయన తెలిపారు.

దాడిని కమ్ముకొనుటకై పాకిస్తాన్ అబద్ధాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

కచ్ సరిహద్దులలోకి తన సైన్యాలను చేర్చినట్లు పాకిస్తాన్‌ఎట్టకేలకు అంగీకరించింది అంటూ నిన్న పాకిస్తాన్ విదేశాంగ శాఖ ఉద్యోగి చేసిన ప్రకటనపై భారత ప్రభుత్వాధికారి ఒకరు వ్యాఖ్యానించారు.

కచ్-సింధ్ సరిహద్దులో పాకిస్తాన్ సేనలు మోహరించి వున్నాయని నిన్న కరాచీలో పాక్‌విదేశాంగశాఖ అధికారి ప్రకటించారు.

మార్చి మధ్యలోనే పాకిస్తాన్ సేనలు కచ్ సరిహద్దును చేరుకున్నాయని పాకిస్తాన్ ఖైదీ లిచ్చిన సమాచారాన్ని ఆ అధికారి జాగ్రత్తగా తప్పించేసేడనీ. సింధురేంజర్లకు సహాయంగా పాకిస్తాన్ సేనలు వచ్చాయనడంలో దానిని కమ్ముకున్నాడనీ ఆ అధికారి వ్యాఖ్యానించారు

"తమ సేనలను కదిలిస్తున్న విషయం దాచలేక పోయారు, ఇంక అబద్ధాలకు ఉపక్రమించి భారతదేశం సైన్యాలను దెచ్చింది గనుక మేమూ తెచ్చా మంటున్నారు.

'పాకిస్తాన్ రహస్యాన్ని బయల్పరచిన ఆ ఖైదీలు నలుగురూ పాకిస్తానీ సిగ్నల్‌దళం వాళ్ళే: తమచుట్టూ ఏం జరుగుతుందో వాళ్ళెరుగుదురు. కంజర్‌కోటవద్ద మార్చి 3 వ తేదీనాడే పాకిస్తాన్ సైన్యం చౌకిని ఏర్పరచుకొన్నారనీ ఎరో 12 రోజులకు మార్చి 15 న డింగ్‌వద్ద అలాగే మరో చౌకీ పెట్టారని వారు చెప్పారు,

"ఏప్రిల్ 7 న పాకిస్తాన్ సేనలకు దాడికై ఆదేశాలు నిచ్చారు, 8వ తేదీన అవి ముందుకు వచ్చి 9 వ తేదీ తెల్లవార గట్ల 3 గంటలకు సర్దార్ చౌకీమీద దాడి ప్రారంభించాయి.

ఆ దాడి ప్రారంభం అయినాకనే పోలీసులను మార్చి ఆ చౌకికి భారత సైన్యాలను పంపడానికి ఆదేశాలు ఇవ్వబడినాయి. ఆ చౌకీని సేనలు తీసుకొన్నది 9 వ తేదీ సాయంకాలం గం. 7-40 లకు."

వియత్నామ్‌సమస్యపై చైనా వింత వైఖరి

బెన్‌బెల్లా, చౌ-ఎన్-లై ల చర్చలలో వెల్లడి

పారిస్, ఏప్రిల్ 14

ఆసియా భూభాగంలో సోవియట్ సైనిక బలాల ప్రవేశాన్ని ఆగ్నేయాసియా ప్రజానీకం అనుమతించబోదని చైనా ప్రధాని చౌఎన్‌లై ఇటీవల అల్జీర్స్‌లో అల్జీరియా అధ్యక్షుడు బెన్‌బెల్లాకు తెలియజేశారని "జూనీ ఆఫ్రికి" పత్రిక విలేకరి వ్రాస్తున్నాడు.

ఐక్య రాజ్యసమితిలోని అల్జీరియన్ ప్రతినిధివర్గానికి అతి సన్నిహితుడుగా పరిగణించబడుతున్న "జూనీ ఆఫ్రికి" పత్రిక విలేకరి పైమాన్ మాసీ ఈ క్రింది విషయాలను వెల్లడించారు.

ఆపదలోవున్న ఉత్తరవియత్నామ్ రక్షణకు సోవియట్ యూనియన్ ఆయుధాలను చైనా భూభాగం మీదుగా రవాణా చేస్తానంటే, మీరెందుకు ఆటంకం పెట్టారని బెన్‌బెల్లా చౌఎన్‌లైని సూటిగా ప్రశ్నించగా. చైనా ప్రధాని చౌఎన్‌లై యీ క్రింది కారణాలను ఏకరువు పెట్టారట.

1. ఉత్తర వియత్నామ్‌కు చైనాభూభాగం మీదుగా సోవియట్ యూనియన్ పంపే ఆయుధాలను తనిఖీ చేయాలని కోరే హక్కు మాకు వుంది.

అది మా జాతీయ సర్వం సహాధికారానికి సంబంధించిన హక్కు.

2. మా భూభాగం మీదుగా సోవియట్ ఆయుధాల రవాణాజరిగితే క్యూబాలోవలెనే అమెరికా - సోవియట్ యూనియనులు ముఖాముఖి సంఘర్షణకు తలపడే పరిస్థితి ఏర్పడవచ్చు.

3. సోవియట్ యూనియన్ వంటి రాజ్యం నుంచి సైనిక సహాయం అంటే, మిస్సీలీలతో అన్ని రకాల ఆయుధాలు స్వీకరించాలి మిస్సీలీలు స్వీకరించడం అంటే, వాటితోపాటు సోవియట్ నిపుణులు రాక తప్పదు. ఆగ్నేయాసియా ప్రజలు దీనికి ఎన్నడూ అంగీకరించరు. అనుమతించరు అని చౌ ఎన్-లై అన్నారట.

4. ఆగ్నేయాసియా ప్రజల అభిమతంతో నిమిత్తం లేకుండా, సోవియట్ యూనియన్, అమెరికాలు రెండూ క్యూబాలోవలె రాజీపడేఅవకాశం వుందని కూడా ఆయన అన్నారట.

వియత్నాం సమస్యపై అమెరికా, దక్షిణ వియత్నాం జాతీయ విమోచన సంఘటనలు రెండూ శాంతి సంప్రతింపులు జరుపుకొంటే. చైనాకు అభ్యంతరం లేదని. ఆ సమస్యపై ఆ రెండింటి మధ్య మాత్రమే సంప్రతింపులు జరగాలని చైనా ప్రధాని వివరించారట.

వియత్నామ్ సమస్యపై 17 అలీన రాజ్యాలు చేసిన సంయుక్త విజ్ఞప్తిపై చైనా అభిప్రాయం ఏమిటని బెన్‌బెల్లా ప్రశ్నించగా. పెకింగ్ చెడ్డదని నిరూపించడంకోసం యుగోస్లావియా భారతదేశాలు రెండూ కలిసి పన్నిన పన్నాగం ఇది అని చౌ ఎన్ లై వ్యాఖ్యానించారట.

అమెరికా తన విమానదాడుల విధిగా చైనాపైకి విస్తరింపచేస్తుందని. అప్పుడు సోవియట్ యూనియన్ చైనాతో చేతులు కలపక తప్పని పరిస్థితి ఏర్పడుతుందని చైనా ప్రధాని చౌ ఎన్ లై వాదించడం చూసి. బెన్‌బెల్లా విస్మయుడయ్యాడని ఆ పత్రిక విలేకరి తెలుపుతున్నాడు.

కచ్ సరిహద్దులో కాల్పులు నేడు లేవు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

నేటిసాయంకాల పొద్దుపోయాక అందిన సమాచారాన్ని పట్టి కచ్ సరిహద్దులో నేడు ప్రశాంతంగానే వుంది. కాల్పులు జరగలేదు నిన్న కూడా కొత్త ఘటనలు జరగలేదు.

ప్రస్తుత బ్రిటిష్‌గయానా ప్రధాని బర్నామ్‌పట్ల బ్రిటన్ ఆదరణ

జార్జిటౌన్ ఏప్రిల్ 15

బ్రిటిష్‌గయానాలో లోగడ చెడ్డిజగన్ ప్రభుత్వం ఉన్నప్పుడు దానికి లేకుండాచేసి తాము కైవసం చేసుకున్న విశేషాధికారాలను బ్రిటిష్ ప్రభుత్వం ఇప్పటి బర్నామ్ ప్రభుత్వానికి అప్పగించింది.



ఈవారం మెదడుకు మేత

ప్రపంచంలో ప్రసిద్ధివహించిన ఏడు వింతలు ఏవి?

ఇటీవల ఈయనకు కైరోలో ఘనస్వాగత మిచ్చినందుకు పశ్చిమ జర్మనీ ఆగ్రహావేశాలను ప్రదర్శించినది.

(చౌ-ఎన్‌లై, ఉల్‌బ్రిక్ట్, కృష్ణమీనన్, కొసిగిన్.)

ఇటీవల జరిగిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోరపరాజయాన్ని పొందింది. (కలకత్తా కార్పొరేషన్ ఎన్నికలు, కేరళ జనరల్ ఎన్నికలు, అహమ్మదాబాద్ కార్పొరేషన్ ఎన్నికలు)

ప్రశ్నలువేసినవాడు: 'సత్యప్రియ'

సమాధానాలు పంపవలసిన అడ్రసు:
'తరుణజగతి'
C/o విశాలాంధ్ర,
విజయవాడ-4

9వ ప్రపంచ యువజన ఉత్సవాలు: అల్జీర్స్‌లో జూలై 28 నుండి ఆగస్టు 7 వరకు

శాంతి, స్నేహం, సంఘీభావాల కై 9వ ప్రపంచ విద్యార్థి, యువజనోత్సవాలు అల్జీరియా రాజధానీ నగరమైన అల్జీర్స్‌లో జూలై 28 నుండి ఆగస్టు 7 వరకు జరుగనున్నాయి. క్రిందటిసారి 1962 లో హెల్సింకీలో యువజనోత్సవాలు జరిగాయి.

అల్జీరియా సన్నాహక సమితి కోరిక ననుసరించి యువజనోత్సవాల అంతర్జాతీయ సన్నాహకసమితి, ఉత్సవాల ప్రయోజనాలలో 'సంఘీభావం' అనేపదాన్ని చేర్చింది. గతంలో వలెనే ఈ యువజనోత్సవాలు ప్రపంచ యువజనుల మధ్య సక్రమ అవగాహనకు, ప్రపంచ యువజనోద్యమ అభివృద్ధికి దోహదకారి కాగలవు.

ప్రపంచ యువజనోత్సవాలలో పాల్గొనేందుకు ప్రతినిధులను పంపటానికి అన్ని దేశాలలోనూ సన్నాహాలు త్వరితగతిని సాగుతున్నాయి. విభిన్న అభిప్రాయాలు గల యువకులు. విద్యార్థులు అల్జీర్స్‌లో సమావేశం కాగా అందులకు పెద్ద ఎత్తున సన్నాహాలు సాగుతున్నాయి.

ఉత్సవాల కార్యక్రమం వివరాలతో సహా పూర్తిగా రూపొందించబడింది. ప్రస్తుత యువతరం ప్రయోజనాలను ప్రతిబింబించేవి, వివిధ రంగాలకు చెందిన యువకుల అభిరుచులకు సంబంధించిన అనేక ఆసక్తిదాయకమైన కార్యక్రమాలు ఈ ఉత్సవాల కార్యక్రమంలో పొందుపరచబడ్డాయి.

ఫ్రాన్సు, నైజీరియా చిలీ, ఆస్ట్రేలియా, గినియా, క్యూబా వంటి పెక్కు దేశాలలో యువజనోత్సవాల జాతీయ సమితులు ఏర్పడ్డాయి. భారతదేశంవంటి పలుదేశాలలో వివిధ యువజన, విద్యార్థి సంఘాలమధ్య చర్చలు జరిపి ఐక్యంగా కమిటీలను ఎన్నుకొనేందుకు కృషి జరుగుతున్నది.

అధ్యక్షుడు బెన్‌బెల్లా నాయకత్వాన అల్జీరియాలో యువజనోత్సవాల కమిటీ ఏర్పాటు చేయబడింది. ఈ కమిటీలో యువజన, విద్యార్థి ప్రతినిధులతోపాటు పలువురు మంత్రులు కూడా సభ్యులుగా వున్నారు.

విజ్ఞానం * * వికాసం

ఈగలు వినగలవా?

కీటకాలలో కొన్నిటికి మాత్రమే వినగలశక్తి వుంది. అత్యధికసంఖ్యాక కీటకాలు ఎంత చప్పుడు చేసినా ధ్వనిని ఏమాత్రం కూడా గమనించలేవు.

పుష్పాల నుండి మకరందాన్ని సేవిస్తూ వున్న తేనె టీగలకు ఒక అంగుళం దూరంలో వయొలిన్‌ను ధ్వనింపచేసి చూసినా, ఆ శబ్దాన్ని తేనె టీగలు గుర్తించలేవు

మన జ్ఞానేంద్రియాలతో కీటకాల ఇతర జ్ఞానేంద్రియాలను పోల్చి చూచినపుడు కీటకాలకు మన కన్నా ఇంద్రియ జ్ఞానం అధిక మనే సంగతి ఋజువయింది కాని కీటకాలలో బాగా అభివృద్ధి చెందినవని చెప్పబడే ఈగలు, చీమలు, కందిరీగలు సైతం చెవిటివే;

* * *

తేనెటీగ నుండి 'జుమ్' అనే శబ్దం ఎందుకు వస్తుంది?

తేనెటీగనుండి జుమ్మనే శబ్దం దాని రెక్కల కదలికవల్ల వస్తుంది. తేనెటీగ ముందుకు వెనుకకు కదిలేటప్పుడు తన రెక్కలను అతివేగంగా ఊపుతోంది. అందువల్ల గాలిలో శబ్ద తరంగాలు ఏర్పడటం, మన చెవులకు ఆశబ్దం వినపడటం జరుగుతోంది.

పక్షులుకూడా ఎగిరేటప్పుడు, అటు ఇటూ పోయేటప్పుడు రెక్కలను ఆడిస్తాయి. అయితే తేనెటీగలకన్న రెక్కల కదలిక వేగం చాల తక్కువైన కారణంగా కొద్దిపాటి ధ్వని మాత్రమే పుట్టుతుంది.

తేనెటీగ తన రెక్కలను సెకండుకు 400 సార్లు ఊపుతూందని శాస్త్రజ్ఞుల అంచనా. ఒక్కొకసారి నిమిషానికి 26 వేల సార్లకంటె అధికంగా కూడా కదల్చుతోందట. రెక్కల కదలిక అతి వేగంతో జరుగుతున్నందువల్ల ప్రతి కదలికయొక్క శబ్దాన్ని విడివిడిగా మనం వినజాలం. నిమిషానికి వేలసంఖ్యలో జరిగే రెక్కల కదలికవ 'ఏర్పడే జుమ్మనే శబ్దాన్ని మాత్రమే మనం వినగలం.

విశాలాంధ్ర తరుణ జగతి

నిరక్షరాస్యత నిర్మూలన ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరి

నిరక్షరాస్యతా నిర్మూలనలో ఇతర దేశాలతో పోల్చినపుడు భారతదేశ పురోగతి నామమాత్రంగా వుంది

నిరక్షరాస్యుల శాతం దేశంలో పెచ్చుపెరిగిపోతున్నా ప్రభుత్వం ఈ సమస్యపట్ల అత్యంత నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తూ వుంది.

దేశంలో విద్యాభివృద్ధిపట్ల ప్రభుత్వం తగు ఆసక్తిని ప్రదర్శించే విధంగా ఒత్తిడి తీసికొని రావాలి యువజన సంఘాలు రాత్రి పాఠశాలలద్వారానూ, ఇతర కార్యక్రమాలద్వారానూ ప్రజల విజ్ఞానాభివృద్ధికి తోడ్పడాలి

కొల్లి నాగేశ్వరరావు

కన్వీనర్, కృష్ణాజిల్లా, యువజనసంఘం.

ఇంటి గోడలు చూడగానే యింటి యిల్లాలు స్థితి తెలుస్తుందని భారతీయ సామెత. ఏ దేశంలో ఎందరు విద్యావంతులు వున్నారనేది ఆ దేశ పురోభివృద్ధి కొలబద్దలలో ఒకటి. అలానే భారతదేశ నిరక్షరాస్యుల పరిస్థితి పరిశీలిస్తే మనదేశం పురోగమిస్తుందో, తిరోగమిస్తుందోకూడా అర్థంకాకుండా వుంది.

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 1951 లెక్కల ప్రకారం అక్షరాస్యుల శాతం 17. అది 1961 లెక్కలతో పోల్చి చూస్తే 24 శాతానికి పెరిగింది. అంటే ఆ పదేళ్ళ కాలంలో 7 శాతం అభివృద్ధి చెందిందన్నమాట

ఈ అభివృద్ధి కనీసం సంవత్సరానికి ఒక శాతం కూడాలేదు.

పోతే యిదికూడా పురోభివృద్ధికాదు. ఎందుకనంటే ప్రతిదేశంలో దిన దినం జనాభా అభివృద్ధిచెందుతుంది. ఈపరిస్థితిలో ఏదేశంలో పురోభివృద్ధికైనా కొలబద్ద పెరిగే జనాభాను, అభివృద్ధిచెందే అక్షరాస్యుల శాతాన్ని దృష్టిలో వుంచుకొన్నప్పుడు పదిఏళ్ళకాకుండే మరొక పదేళ్ళకైనా అక్షరాస్యులశాతంపెరుగుతుండా నిరక్షరాస్యులసంఖ్య పెరుగుతుండా అనేఅనుమానంఏర్పడుతున్నది. భారతదేశంలో 1951 నుండి 1961 వరకూ లెక్కలప్రకారం అక్షరాస్యుల శాతం పెరగటంతోపాటు నిరక్షరాస్యుల సంఖ్య కూడా పెరుగుతోంది అంటే ఈ విధంగా అక్షరాస్యుల అభివృద్ధి శాతం వుంటే, 100 సంవత్సరాలకు కూడా నిరక్షరాస్యత భారతదేశంలోనిర్మూలించబడదు.

భారతదేశ నిరక్షరాస్యులసంఖ్య ప్రపంచ నిరక్షరాస్యులలోనే మూడవ వంతన్నమాట. ప్రపంచ నిరక్షరాస్యులలో 37 శాతం భారత దేశంలోనే వున్నారు, యీ పరిస్థితిని పరిశీలిస్తే ప్రపంచ విజ్ఞానంలో మనస్థానం ఎలా వున్నప్పటికి అజ్ఞానంలోమాత్రం మనస్థానం తేటతెల్లంగావుంది.

ప్రజల పరిస్థితి

భారతదేశ ప్రజలలో ప్రపంచంలో అనేక యితర దేశాలలోకంటే కులమత విభేదాలు, మూఢనమ్మకాలు మూర్ఖపు ఆచారాలు హెచ్చు. అంతేగాక రెండువందల సంవత్సరాలు బ్రిటిషు వాళ్ళ వలసపాలననుండి బయటబడ్డ సువిశాలమైన దేశమవుటవల్ల ఆర్థిక వెనుకబాటుతనం మూఢనమ్మకాలకు మరింత దోహదం చేసింది.

నేటికీ అనేక భారతీయ గ్రామాలలో జ్వరం వస్తే యింజక్షన్ చేయించుకోవటం తప్పనుకొనేవారు, రసాయనిక ఎరువులు వేసిన ఆహారం సేవించటం తప్పనుకొనేవారు; గ్రామంలోకి కలరా, మశూచిలాంటి అంటువ్యాధులువస్తే దేవతలను కొలిచేవారు. ఉన్నత కులాలు అంటరాని కులాలనే వ్యత్యాసంతో కులగురువు కాళ్ళకడిగి నీళ్ళు నెత్తిన చల్లుకొనేవాళ్ళు అనేకులుగల - గ్రామాలు నేటికీ వున్నాయి. ఆర్థిక అసమానతలు తగ్గిస్తే యీ మూఢ ఆచారాలను తగ్గించే అవకాశం వున్నప్పటికి ప్రజలను విద్యావంతులను చేసి చైతన్యపర్చటం ద్వారా కూడా కొంత యీ మూర్ఖపు ఆచారాలను అదుపులోకి తేకలుగుదాము.

చంద్రమండలానికి మానవ ప్రయాణానికి ప్రయత్నాలు సాగుతున్న లెక్కలు కట్టుకొనే యంత్రాలు సైతం నిర్మాణం వున్న ఈ ప్రపంచంలో శాస్త్రీయలోవున్న భావం వల్ల కొందరు ప్రజలు శాస్త్రీయ పద్ధతులలో పంటలు పండించాలనో సామాన్య కార్మికుడు మెకానిక్ కావాలనో కోరుకొంటున్నాడు, యీలాంటి అభిలాష కలిగిన అనేకులు నిరక్షరాస్యతవల్ల తమ కోర్కెకొక రూపం యివ్వలేకున్నారు. శాస్త్రీయ పద్ధతులలో వ్యవసాయం - పారిశ్రామికంగా దేశం పురోభివృద్ధి చెందనప్పుడు ప్రజలకు భవిష్యత్తు శూన్యమనే విషయం సర్వవిదితమే ప్రజలు నిరక్షరాస్యులగుటవల్ల అనేక గ్రామాలలో కొందరు భూస్వాములు కొందరు ప్రజలను నమ్మించి దొంగనోట్లపై వేలిముద్రలు వేయించి బాధపెడుతున్న విషయం నేటికీ అమలుజరుగుతుందంటేవిచారకరమైనవిషయం. బ్రిటిషువాళ్ళ వలసపాలనవల్ల ఆర్థిక దుస్థితివల్ల ప్రజలలోవున్న వెనుకబాటు మనస్తత్వం-కులంమత మూఢ ఆచారాల నుండి, భారత ప్రజలను ముందుకుతీసుకు పోవాలంటే ఆర్థిక అసమానతలు తొలగించడంతో పాటు నిరక్షరాస్యత నిర్మూలనకూడా ఒక ముఖ్యఅవసరం మూఢ నమ్మకాలు తొలగించి శాస్త్రీయ పురోభివృద్ధిపై ప్రజలకు చైతన్యం కలిగించి ఆర్థిక అసమానతలు తొలగించటానికి ప్రణాళికల నిర్మాణంలో ప్రజల అభిప్రాయాలకు తగిన ప్రాతినిధ్యం కలుగ జేయాలి. అప్పుడే ప్రజలు జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమాలలో ఉత్సాహంగా కూడా పాల్గొంటారు.

ఇతర దేశాలు

'క్యూబా' దేశంలో విప్లవం జయప్రదం కాగానే మొదటి ప్రణాళికలోనే దేశంలో నిరక్షరాస్యత నిర్మూలించాలని నిర్ణయించారు, మొదటి ప్రణాళిక అంతానికే ఆ దేశంలోనిరక్షరాస్యత పూర్తిగా నిర్మూలించి ప్రజలందరకూ విద్యాబుద్ధులు గరపటం జరిగింది

అలానే మూడు సంవత్సరాల క్రితం స్వాతంత్ర్యం సంపాయించిన అల్జీరియా దేశంలో నిరక్షరాస్యత నిర్మూలన ప్రథమ ప్రణాళికలో ముఖ్య విషయాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. ఈ దేశంలో ప్రథమ ప్రణాళికలోనే 25 శాతం విద్యకు కేటాయించటం జరిగింది. 33 శాతం వరకు కూడా విద్యకు కేటాయించాలనే అంశం చర్చనీయాంశంగా వున్నది. ఇలానే యింకా నూతనంగా స్వాతంత్ర్యం వచ్చిన అనేక దేశాలు నేటికి ప్రస్తుత ప్రపంచంలో ప్రజలందరికి శాస్త్రీయ విజ్ఞానాన్ని అందచేసేందుకు ప్రముఖంగా ఆలోచనలు చేస్తూవుంటే. మన ప్రభుత్వం స్వాతంత్ర్యానంతరం నేటివరకు అమలు జరుగుతున్న మూడు ప్రణాళికలలోనూ 6 శాతం మించి విద్యకు కేటాయించలేదు. ఈ ఖర్చు శాతం వ్యాఖ్యానం చూస్తేనేమన ప్రభుత్వం ప్రజలను విజ్ఞానులుగా చేయాలను కొంటుందో అజ్ఞానులుగా వుంచాలను కొంటుందో బోధపడుతుంది.

భవిష్యత్తు

నిరక్షరాస్యతా నిర్మూలనకు ప్రపంచంలో అనేక దేశాలు అధిక ప్రాధాన్యత యిస్తున్నప్పటికీ నేటి శాస్త్రీయ యుగంలో నిరక్షరాస్యతానిర్మూలనఅతిప్రధానమైనవిషయమైనప్పటికి భారతదేశ ప్రజలలో చైతన్యం పురోభివృద్ధి కార్యక్రమాలపై ఆసక్తి పెరగటానికి ఈ సమస్య ఒక ప్రధాన అంతరాయమైనప్పటి మన ప్రభుత్వ గత విధానాలెలాఉన్న భవిష్యత్ కార్యక్రమం-కూడా నిరాశాజనకంగానే వుంది. నాల్గవ ప్రణాళికలో విద్యకు కేటాయించింది 9 శాతమే, ఇతర సోషల్ వెల్‌ఫేర్ స్కీముద్వారా గతంకంటే నాల్గవ ప్రణాళికలో శాతం తగ్గించటం జరిగింది. అంటే మన ప్రభుత్వం యింతటి ప్రధానమైన సమస్యనుకూడా ప్రక్కకు నెట్టినట్లు కనిపిస్తుంది. అలానే ప్లానింగ్ కమిషన్ సభ్యులు డా॥ వి. కె. ఆర్. వి. రావు కూడా నిరక్షరాస్యతను నిర్మూలించాలని చెబుతూనే ఈ కార్యక్రమంలో ప్రజలు విరివిగా పాల్గొనాలనీ, ప్రజల సహకారంతో మాత్రమే యిది జయప్రద మవుతుందని పదేపదే చెప్పారుగాని ప్రభుత్వం యీ కార్యక్రమ జయప్రదానికి నాల్గవ ప్రణాళికలో ప్రత్యేకంగా కొంతశాతం కేటాయించబోతుందని మాత్రం చెప్పలేదు.

1938 వ సంవత్సరంలోనే బ్రిటిషువాళ్ళ వలస విధానంలో తాత్కాలిక ప్రభుత్వ దినాలలో ప్రాంతీయ ముఖ్యమంత్రులు సమావేశమై భారతదేశంలో నిరక్షరాస్యత నిర్మూలన అతి ప్రధానమనీ, ప్రజలు మూఢనమ్మకాల నుండి బయట పడాలన్నా ప్రజల చైతన్యం హెచ్చుతై సమైక్యతతో బ్రిటిష్‌వాళ్ళకు వ్యతిరేకంగా పోరాడాలన్నా నిరక్షరాస్యతా నిర్మూలన ప్రధాన అంశంగా భావించిన నాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రులు నేడు ఆ కార్యక్రమం ప్రధానంగా భావించటం లేదంటే మరి ప్రజలను అవిద్యావంతులుగావుంచటంతమ స్వార్థపర విధానాలకు ఆటంకం లేకుండా చేయడానికే అనిపిస్తుంది.

ఆచరణ

నిరక్షరాస్యతా నిర్మూలన యితర దేశాలలో పరిష్కరింపబడి భారతదేశంలో నిర్మూలింపబడని జటిలమైన సమస్య ఏమీకూడా కాదు. ఇది భారతదేశంలోకూడా ఎలా సాధ్యమో ఎక్సపర్‌మెంటల్‌గా నిర్వహించిన స్కీమ్ చూస్తే బోధపడుతుంది. నిరక్షరాస్యతా నిర్మూలన ఉద్యమం మహారాష్ట్ర ప్రభుత్వం "ఎక్స్‌పరు మెంటల్"గా 1959-60 సంవత్సరాలలో సతారా జిల్లాలో నిర్వహించింది. ఇది ప్రారంభించేనాటికి ఆ జిల్లాలో సంవత్సరానికి కొద్దోగొప్పో చదవ నేర్చుకొనకలుగుతున్నది 3000, అది 1959 వ సంవత్సరంలో 11000 చేరింది. 1960 వ సంవత్సరానికి అది 100000 కు చేరింది, అంటె నిరక్షరాస్యత నిర్మూలనకు వుద్యమం ప్రారంభిస్తే అసాధ్యమైనదేమీ కాదని దీనివిబట్టి ద్యోతకమవుతుంది. ఐతే ఈ 'ఎక్స్‌పరమెంటు' నుండి ప్రభుత్వం కొన్ని అవాస్తవమైన అంచనాలు కడుతుంది. ఈ వుద్యమ జయప్రదానికి చదువుకొన్న పిల్లలు పెద్దలకు విద్య నేర్పటం, గ్రామాలలో వుండే ఉపాధ్యాయులు చదువుకొన్న యువకులు గ్రామసేవక - మొదలైన వుద్యోగులు ప్రజలకు విద్య నేర్పటం జరిగింది. గ్రామపెద్దలు ప్రజలను ప్రోత్సాహపర్చి పాఠశాలలకుపంపారు, కొన్నిగ్రామాలలోనూటికి నూరుమంది కూడా విద్య నేర్చుకొన్నారు. మొత్తం జిల్లాలో 90 శాతం వరకు విద్యావంతులను చేయగలిగినారు. ఇదంతా వాస్తవమే కాని దీనినిబట్టి ప్రభుత్వం కట్టే తప్పు అంచనా ఎక్కడ వున్నదంటే యీ కార్యక్రమ జయప్రదానికి ప్రభుత్వం పెద్దగా డబ్బు వెచ్చించ నవసరం లేదని ప్రజలూ - గ్రామాలలో వుండే చదువుకున్న యువకులు-పిల్లలూ - ఉద్యోగులూ సహకారంతో నిరక్షరాస్యత నిర్మూలించవచ్చునని ఐతే ఆ కొద్దికాలంలో సతారాజిల్లాలో ప్రజలలో విద్యనేర్చుకోవాలనే చైతన్యం కలుగ చేయడానికి-విద్యావంతులు చదువు నేర్పాలనే చైతన్యం కలుగజేయటానికి ప్రచారానికి ఆ జిల్లాలో తిరిగిన ప్రభుత్వ ఉద్యోగులు - వారి ఖర్చులు వారి సంఖ్య లెక్కగడితే చాలా వుంటుంది, ఆ డబ్బు ఖర్చుచేయకుండాప్రభుత్వం ఆజిల్లాలోకూడా ఆకార్యక్రమం జయప్రదంగా నిర్వహించగలిగేదికాదు కొబట్టి ప్రభుత్వం ఆశాతంధనం వినియోగించ ప్రయత్నిస్తే దేశం మొత్తంగానే నిరక్షరాస్యతా సమస్యను తుడిచి పెట్టివేయవచ్చు.

అక్షరాస్యులను చేసేమార్గం

పై విషయాలన్నీ పరిశీలిస్తే నిరక్షరాస్యత నిర్మూలన అతిముఖ్యవిషయమనీ-అనేకదేశాలు యీసమస్యనుపరిష్కరించాయనీ, ప్రయత్నిస్తే మనం కూడా పరిష్కరించు కొనగలమనీ విశదమవుతుంది.

1. అలా పరిష్కారం జరగాలంటే నాల్గవ ప్రణాళికలో విద్యకు కనీసం 20 శాతం కేటాయించాలి. అలానేసోషల్ వెల్‌ఫేర్ స్కీమ్సులో మూడవ ప్రణాళికలో కేటాయించిన మొత్తాలను తగ్గించటంకాక, నాల్గవ ప్రణాళికలో ఇదివరకటికన్నా రెట్టింపు మొత్తాన్ని కేటాయించి దానిలో వయోజన విద్యకు ఎక్కువ భాగం కేటాయించాలి.

2. ఈ కార్యక్రమ జయప్రదానికి ప్రజలను ఆకర్షించే విధంగా ప్రచారం చేయకలిగిన ఉద్యోగులను ప్రభుత్వం నియమించాలి.

3. గ్రామసేవకులు - ఉపాధ్యాయులకు జీతం యిచ్చి తప్పనిసరిగా రాత్రి వయోజన విద్యా పాఠశాలలు నిర్వహించేట్లు చేయాలి.

4. గ్రామాలలోనూ, అలాగే పట్టణాలలోను ప్రభుత్వ ఉద్యోగులమాట ప్రజలు ఖాతరు చేయరు కాబట్టి ప్రధానంగా యువజన సంఘాలు, అలానే వివిధ పార్టీలు, పెద్దలు ప్రజలను ప్రోత్సహించి పాఠశాలలకు పంపాలి.

5. ఈ కార్యక్రమం ప్రభుత్వం ద్వారా అమలుపర్చేందుకు ప్రయత్నిస్తూనే - ప్రస్తుతానికి గ్రామాలలో యువజన సంఘాలు వెంటనే యీ వేసవిలోనే అవకాశం వున్న ప్రతి గ్రామంలోనూ వయోజన రాత్రి పాఠశాలలు నిర్వహించాలి.

6. ఈ వయోజన విద్యా పాఠశాలల్లో విద్యతోపాటు - ప్రజలకు ఆకర్షణీయంగా వుండి ఉపయోగపడే శాస్త్రీయ పద్ధతిలో వ్యవసాయం చేసే విషయాలనుండి - గ్రామ పారిశుద్ధ్యం-మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా అంటురోగాలను నిర్మూలించుకొనే విధానం కుటుంబ నియంత్రణ కుటుంబ నిర్వహణ అలానే ముఖ్యమైన జాతీయ అంతర్జాతీయ విషయాలుకూడా సూచిస్తూ వుండాలి.

తరంగం

గమనిక

పాఠకుల కోర్కె ప్రకారం గతవారపు మెదడుకు మేత సమస్యకు సమాధానాలు పంపే గడువు ఒక వారం పొడిగించబడింది. వచ్చే శుక్రవారం 'తరుణజగతి' శీర్షికలో ఆ ప్రశ్నకు చెందిన ఫలితాలు ప్రకటించబడతాయి.

ప్రశ్న. నడిచేటప్పుడు ఏ కాలును ముందుకు వేస్తుంటామో ఆ వైపున వుండే చెయ్యి తప్పక వెనుకకు పోతుంది. ఇదెందు చేత?

మంగళగిరి యువజన విజ్ఞాన అభ్యుదయ సమితి నాటక పోటీలు

మంగళగిరి, ఏప్రిల్ 10

గుంటూరుజిల్లా మంగళగిరి పట్టణ యువజన విజ్ఞానాభ్యుదయ సమితి ఆధ్వర్యాన శ్రీ సంగాపు రామకోటేశ్వరరావు స్మారక ద్వితీయ వైజ్ఞానిక నాటక, నాటికల పోటీలు ఏప్రిల్ 1 నుండి 4 వ తేదీ వరకు మంగళగిరిలో జరిగాయి ఈ నాలుగు రోజుల వైజ్ఞానిక కార్యక్రమాల్లో 13 నాటికలు, 6 నాటకములు, ప్రదర్శించబడినవి ప్రదర్శన ఆఖరి రోజున అభ్యుదయ రచయిత శ్రీ గన్నిశెట్టి వెంకటేశ్వరరావు, ఉత్తమ నటుడుగా దర్శకుడుగా పేరుగాంచిన శ్రీ ఎ శివరామరెడ్డిగార్లను యువజన విజ్ఞానాభ్యుదయ సమితివారు శ్రీ కంటే కామయ్య అధ్యక్షతను నూతన వస్త్రములిచ్చి సన్మానం జరిపారు. ఈ సన్మాన సభలో 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' సబ్‌ఎడిటరు శ్రీ వీరపనేని కృష్ణమోహన్‌తిలక్, శ్రీ జి యస్. ఆర్. శాస్త్రి శ్రీ మోపూరి జాన్సన్. శ్రీమతి మోటూరు ఉదయంగార్లు మాట్లాడుతూ తమ రచనల ద్వారా, నటన ద్వారా సమాజ ప్రగతికి తోడ్పడుతున్నందుకు ఈ ఇరువురిని అభినందించుచూ మాట్లాడారు.

తమకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ తాము ఇకముందు కూడ సమాజాభ్యుదయానికి వెలుగుబాట చూపగల కృషినే కొనసాగిస్తామని వారుభయులూ తెలియజేశారు.

నాటకాలలో ఉత్తమ ప్రదర్శనగా జనతా ఆర్టు థియేటర్ (బందరు) వారి 'చిల్లరకొట్టుచిట్టెమ్మ', ద్వితీయ ప్రదర్శనగా ఎ. పి. యస్. ఆర్. టి. సి. విజయవాడవారి "కీర్తిశేషులు" ఎన్నిక అయ్యాయి. ఉత్తమ నటుడుగా "సత్యమూర్తి" నాటకంలో సత్యమూర్తి పాత్రధారి శ్రీ దిట్టకవి మురళీకృష్ణ (విజయవాడ). ఉత్తమనటిగా "చిల్లరకొట్టు చిట్టెమ్మ"లో చిట్టెమ్మ పాత్రధారిణి శ్రీమతి బి విజయలక్ష్మి (బందరు). ఉత్తమ హాస్య నటుడుగా సత్యమూర్తిలో, ఏడుకొండల పాత్రధారి శ్రీ మల్లెల రాజగోపాల్ (విజయవాడ); ఉత్తమ సహాయ నటుడుగా "లంకెలబిందెలు" నాటకంలో గండభేరుండ గంగయ్య పాత్రధారి శ్రీ కొండలరావు (విజయవాడ). ఉత్తమ దర్శకుడుగా లంకెలబిందెలు నాటకం శ్రీ యం నరసింహారావు (విజయవాడ) ఉత్తమ రచయితగా నటనాలయం శ్రీ మోదుకూరి జాన్సన్ (తాడేపల్లి)గార్లుఎన్నికయినారు.

నాటికలలో ఉత్తమ ప్రదర్శన శ్రీ గణేష్ నాట్యమండలి తాడేపల్లివారి సమిధ ద్వితీయ ప్రదర్శన పి. డబ్ల్యు. డి. సీతానగరం వారి "వానవెలిసింది" ఉత్తమ నటుడు: వానవెలిసిందిలో వాసుదేవం పాత్రధారి శ్రీ జి వి. రామరాజు (సీతానగరం). ఉత్తమ సహాయ నటుడు: "సమిధ" నాటికలో భుజంగరావు పాత్రధారి శ్రీ సి. హెచ్. మురళి (తాడేపల్లి), ఉత్తమ నటి: "సమిధ"లో కమల పాత్రధారిణి కుమారి టి. యస్. మణి (తాడేపల్లి). ఉత్తమ సహాయనటుడు: "మానవుడు"లో కనకాచలం పాత్రధారి వై. శంకరరావు (గుంటూరు). ఉత్తమ రచన. "ఉద్ధారకుడు" నాటిక రచయిత గంటుల మల్లికార్జునరావు. ఉత్తమ దర్శకత్వం: "మంచుతెర" ఎం ఎస్ ఆర్. శాస్త్రి(విజయవాడ)

ప్రత్యేక బహుమతులు. సత్యమూర్తి నాటకంలో అప్పలకొండ పాత్రధారి శ్రీ కారెడ్ల అప్పలస్వామి (విజయవాడ). "కీర్తిశేషు"ల్లో జగన్నాథం పాత్రధారి శ్రీ జి. సుబ్బారావు (విజయవాడ), "చిల్లరకొట్టు చిట్టెమ్మ"లో పువ్వుల పున్నయ్య పాత్రధారి శ్రీ జి. ప్రభాకరరావు (బందరు). "లంకెలబిందెలు" లో చిరంజీవి పాత్రధారి మాష్టర్ సంజీవరావు (విజయవాడ). "లంకెలబిందెలు" నాటకంలో పిచ్చివాడి పాత్రధారి శ్రీ యస్. వెంకటేశ్వర్లు (విజయవాడ), నాటికల్లో ప్రత్యేక బహుమతులు: "జ్వలితజ్వాల" నాటికలో విశ్వంపాత్రధారి శ్రీ జి. యస్. మణి (గుంటూరు), "సుడిగుండం"లో మురళి పాత్రధారి చిరంజీవి వై. అంజయ్య (మంగళగిరి), "మాతృదేవోభవ"లో గుమాస్తా పాత్రధారి శ్రీ కె. వెంకటేశ్వరరావు (విజయవాడ) "మంచుతెరలు"లోసాంబశివరావు పాత్రధారి శ్రీ కె. లక్ష్మణరావు (విజయవాడ) 'గుట్టు'లో సైంటిస్టు పాత్రధారి శ్రీ మార్కండేయులు గార్లకు (మంగళగిరి) యిచ్చారు.

ఇవిగాక మరికొందరికి మెరిట్ సర్టిఫికెట్లను యిచ్చారు. (ప్ర.)



సోషలిస్టు రాజ్యంలో వసంతాగమనం

సీలేరులో మంచినీటి కొరత

సీలేరు, ఏప్రిల్ 14

విశాఖజిల్లా సీలేరులో మంచినీటి సరఫరా సక్రమంగా లేక ప్రజలు చాల ఇబ్బంది పడుచున్నారు. కార్మికులు నివసించే పేటల్లోకి అమర్చబడిన పైపులనుండి లభించే నీరుతప్ప మరోవిధంగా మంచినీరు దొరకడంలేదు.

ఫిల్టరు టాంకులో భద్రపర్చి పైపులద్వారా సరఫరా చేయబడే నీరుమాత్రమే కార్మికులు, ఉద్యోగులు, తదితర ప్రజల వాడుతారు.

వంటకుగాని, స్నానానికిగాని త్రాగుటకుగావి యీనీరు మాత్రమే వాడుతారు. ఈమధ్య నీళ్ళకొరకు. పైపులవద్ద స్త్రీలు తగవులాడటం నిత్య చర్యగా మారింది సీలేరులో ముఖ్యంగా కార్మికులు నివసించే వీధుల్లో యీ కొట్లాటలు మరీ తీవ్రమైనవి.

పలు ప్రాంతాల నుండి బ్రతుకు తెరువు కొరకు వచ్చిన వందలాది కూలి నాలి జనానికి ఇళ్లు లేక, చెట్లక్రింద నివాస ముంటున్నారు, వీరిని "బాగడి కూలీలు" అంటారు. తొలకరి వర్షాలు ప్రారంభించేటప్పటికి వీరంతా వ్యవసాయపు పనిపాటలకని స్వగ్రామాలకు వెళ్ళిపోతారు, సీలేరులో వీరు ఉదయం పెందలకడ వంటలు చేసుకొని 8 గంటలకు మించకుండా తమతమ పనుల్లకి వెళ్ళాలి.

సకాలంలో పైపులనుండి నీరురాక మరో విధంగా "మంచినీరు" లేక వీరు పడే బాధ వేరే ఇంతింతకాదు.

వర్షాకాలంలోగాని, చలికాలంలోగాని పని పాటలకు ఇబ్బంది ఏర్పడుతుంది. గనుక జనం ఒత్తిడి తగ్గుతుంది.

ఈ వాస్తవ పరిస్థితిని, పరిష్కరించ డానికి ప్రాజెక్టు అధికారులు ఫిల్టర్ టాంకులో భద్రపర్చిన నీరు దుర్వినియోగపడకుండా చూడవలసి వుంటుంది.

ఫిల్టరు టాంకులో నిలువచేసిన నీటిని, రాత్రిపూట ఒంటిగంట రెండు గంటలప్పుడు విడిచి పెడతారు, ఫలితంగా నీళ్ళు పైపులగుండా నీరు వస్తుంది, ఉదయం కావలసిన నీటికోసం నిద్రలు మానుకొని పైపులవద్ద, ప్రజలు పడిగాపులుపడవలసివుంటున్నది.

ఇండ్లముందు తోట దొడ్డి పెంచుకుంటున్న కొద్దిమంది ఆఫీసర్లు తమ ఇళ్ళల్లోగల పైపులకు, రాత్రిపూట రబ్బరుగొట్టాలు తగిలించి, పూలమొక్కలకు విడిచిపెట్టి హాయిగా నిద్రపోతారు. తెల్లవారేకల్లా ఫిల్టరుటాంకు ఖాళీఅయి పోతుంటుంది. ఉదయానికి నీళ్ళు రాక, పైపులవద్ద స్త్రీలుపడే ఇబ్బంది చాలా హెచ్చు

రంగు వివక్షణ - సమానాభివృద్ధికి జాతి వివక్షణా రాహిత్యానికి దారితీస్తుందని దక్షిణాఫ్రికా చెప్పే వాదనను అంతర్జాతీయ కార్మిక సంఘం ఖండించింది.

ఏప్రిల్ 20 న మున్సిపల్, లోకల్ బోర్డు కార్మికుల "కోర్కెల దినం"

గుంటూరులో సమావేశమైన ఆర్గనైజింగ్ కమిటీ సభ్యుల ప్రకటన

ఏలూరులో పోటీ సమావేశం జరపడం విచ్ఛిన్న చర్యతప్ప వేరుకాదని ఖండన

గుంటూరు, ఏప్రిల్ 14

14 కోర్కెలతో ఏప్రిల్ 20 వ తేదీన "కోర్కెల దినం" జరపాలని వివిధస్థానిక సంస్థల కార్మికులను కోరుతూ రాష్ట్ర మున్సిపల్, లోకల్ బోర్డుల కార్మిక సంఘ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యుల సమావేశం తీర్మానించింది.

గుంటూరులో ఈ సమావేశం జరుగుతున్న సమయంలోనే. ఏలూరులో వేరే పోటీ సమావేశాన్ని జరపడం విచ్ఛిన్న చర్యతప్ప వేరు కాదని ఈసమావేశం తన తీర్మానంలో ఖండించింది.

గుంటూరులో జరిగిన ఈ సమావేశ తీర్మాన పాఠమిది:

"1965 మార్చి నెల 13-14 తేదీలలో రాజమండ్రిలో రాష్ట్రకమిటీ విస్తృత సమావేశం జరిగింది, రాష్ట్రంలో అన్ని యూనియన్ల నుండి 60 మందికిపైగా ప్రతినిధులు హాజరైనారు. ఆ సమావేశంలో రెండు రోజులు సుదీర్ఘ చర్చలు జరిపిన అనంతరం చాలా ముఖ్యమైన నిర్ణయాలు చేసుకొన్నాము. స్పష్టంగా భవిష్యత్ కార్యక్రమాన్ని 14 అంశములతో రూపొందించుకొన్నాము. ఏప్రిల్ 20 వ తేదీన "డిమాండ్సుడే' జరుపుటకు, హైదరాబాద్‌కు రాయబారం వెళ్ళుటకు. అ సమావేశం తీర్మానించింది. మే నెలలో కాకినాడలో రాష్ట్ర మహాసభ జరుపుటకు 11 మందితో ఆర్గనైజింగు కమిటీని నియమించుకొన్నాము ఆ సమావేశంలో రు 536 లు విరాళాలు వాగ్దానాలు ప్రకటించబడినవి. ఆ విధంగా ఆసమావేశం చాలా ఉత్సాహపూరిత వాతావరణంలో జయప్రదం అయింది.

అదేరాత్రి ఆర్గనైజింగుకమిటీ ప్రథమ సమావేశంజరిగింది. రాష్ట్రఆఫీసు గుంటూరులో పనిచేయాలని తీర్మానించాం. కన్వీనర్లను నిర్ణయించాము, ఆర్గనైజింగు కమిటీవారితో కలిసి 20 మందితో యాక్షన్‌కమిటీని ఎన్నుకొన్నాం.

ఇంతజరిగాక రాజమండ్రి సమావేశనిర్ణయాలను కార్యక్రమాన్ని ఏమాత్రం గుర్తించక ఇదేరోజున-13-4-65 తేదిన-రాష్ట్రమున్సిపల్ లోకల్‌బోర్డ్సు యూనియన్ కార్యవర్గ సమావేశమును పేరు శ్రీ టి. సింహాచలం (విజయవాడ). శ్రీ బి. మునేశ్వరరావు (ఏలూరు)గార్లు ఏలూరులో ఏర్పాటుచేస్తూకొంతమందికిమాత్రం నోటీసులు పంపించారు, ఇది చాలా అభ్యంతరకరం. చట్టవిరుద్ధం.

ఈనెల 13 వ తేదీన గుంటూరులో ఆర్గనైజింగు కమిటీ సమావేశం వేయుటకుగాను ప్రధాన కన్వీనరు శ్రీ రౌతు నాగయ్యగారు విజయవాడలోని రెండవ కన్వీనరు శ్రీ సింహాచలంగారిని సంప్రదించినపుడు నోటీసుపై సంతకముచేయ నిరాకరించారు. అయన ఇదే రోజున(13-4-65 న)పోటీ సమావేశం ఏలూరులో ఏర్పాటు చేశారు. ఇందుకు మా తీవ్ర నిరసన తెలియజేయుచున్నాము.

స్పష్టమైన ఒక కార్యక్రమం నిర్ణయించుకొని ఏప్రిల్ 20 వ తేదీన "డిమాండ్స్ డే" జరుపుటకు ఏర్పాట్లు చేసుకొంటున్న ఈ తరుణంలో ఆర్గనైజింగ్ కమిటీగానీ, యాక్షన్ కమిటీ సమావేశంగానీ జరగవలసి వుండగా రాష్ట్ర కమిటీ పేరున సమావేశం ఏర్పాటు చేసి రాజమండ్రి విస్తృత సమావేశంయొక్క నిర్ణయాలను ఉల్లంఘించటం అనేది పూర్తిగా విచ్ఛిన్నధోరణిని కనపరుస్తున్నది. వర్కర్సు యొక్క బలమైన ఐక్యశక్తిని బద్దలు చెయుడం తప్ప, ఈ చర్య ఉద్దేశం మరొకటి కాదు.

జి. ఓ. లను అమలు జరుపుటలో, జీతభత్యములుఅన్నిచోట్ల ఒకే అమలుజరుపుటలో, సౌకర్యము కలిగించుటలో ప్రభుత్వం ఎంతో నిర్లక్ష్యముగా వ్యవహరిస్తున్న ఈ తరుణములో బలమైన. ఐక్యమైన పద్ధతిలో ఏప్రిల్ 20 వ తేదీన "డిమాండ్స్‌డే" జరపవలసినదిగా రాష్ట్రంలోని అన్ని మున్సిపల్, లోకల్ బోర్డు వర్కర్సును కోరుతున్నాము.

అందరం కలసి ఐక్యంగా రూపొందించిన ఈ దిగువ 14 డిమాండ్స్‌తో పిటీషన్‌లు తయారుచేసి ఒక నకలును స్థానిక అధికారులకు ఒక నకలు రాష్ట్ర ప్రభుత్వానికి మరొక నకలు రాష్ట్ర సంఘ ఆఫీసు (గుంటూరు) కు పంపించవలెనని కోరుతున్నాము.

తిరిగి త్వరలో హైదరాబాద్‌కు రాయబార వర్గము వెళ్ళుటకు, కాకినాడలో రాష్ట్ర మహాసభ సన్నాహములు పూర్తిచేసి తేదీలు మీకు తెలియజేయబడుతాయి రాష్ట్రకమిటీ విస్తృత సమావేశం రాజమండ్రిలో జరిగినపుడు విరాళములువాగ్దానముచేసినవారు శ్రీరౌతునాగయ్యగారి పేర గుంటూరుకు పంపించవలెనని కోరుచున్నాము.

మన 14 కోర్కెలు

మన డిమాండ్స్: (1) టైము స్కేలు ప్రకారం రు 60-2-70; 3-85 చొప్పున పబ్లిక్ హెల్తు సిబ్బందికి జీతములు ఇవ్వాలి. (2) వృద్ధాప్యపు పింఛను అమలు జరపాలి (3) 30 రోజులు సాధారణ శలవు: 15 రోజులు ఆరెండ్‌లీవు: 30 రోజుల సిక్కులీవు. 3 నెలలు ప్రసూతి సెలవులు ఇవ్వాలి. (4) వుచిత వైద్య సహాయం కలిగించాలి. (5) దుస్తులు, జోళ్ళు, గ్లౌజులు, ఏటా 3 జతలు ఇవ్వాలి (6) సంవత్సరం పనిచేసిన కొత్తవారిని విధిగా రెగ్యులర్ చేయాలి. (7) పబ్లిక్ హెల్తు సిబ్బందితోబాటుగా నాన్ పబ్లిక్ హెల్తు సిబ్బందికి కూడా ఈ హెచ్చు జీత భత్యములు ఇవ్వాలి. (8) గృహవసతి ప్రతీచోట ఏర్పరచాలి. (9) విద్యార్హతలనుబట్టి ఇతర పనుల్లోకి ప్రమోట్ చేయాలి. (10) 50% అదనపు స్టాఫ్‌ను పెంచాలి. 11. యార్డుస్టిక్‌గా ప్రభుత్వం జి ఓ. ననుసరించి పని విభజన చేయాలి 12. పిల్లలకు ఉన్నతవిద్య ప్రత్యేకహాస్టల్ సౌకర్యం కలిగించాలి. 13. జి. ఓ. నెం. 15,1 హౌ - తేదీ 19-5-1961 ప్రకారం ప్రత్యేక అలవెన్సులు ఇవ్వాలి, వృత్తి సంబంధమైనవ్యాధులకు గురియగుచున్న టోటీలు -వగైరాలకి రిస్కు అలవెన్సు ఇవ్వాలి. 14 నిత్య జీవితావసర వస్తువుల ధరలు తగ్గించాలి.

తీర్మాన యాసంలో చేసిన ఈ ప్రకటనపై ఈ క్రింది వారు సంతకాలు చేశారు.

(1) రౌతు నాగయ్య అధ్యక్షుడు - రాష్ట్ర యూనియన్ గుంటూరు (2) ఎ చిన్నముని కార్యదర్శి గుంటూరు, (3) మీసాల చిన అప్పలస్వామి ఉపాధ్యక్షుడు రాజమండ్రి. (4) చిటూరి ప్రభాకర చౌదరి. ఆర్గనైజింగ్ కమిటీ మెంబరు రాజమండ్రి. (5) సి. వి. కే. రావు ఆర్గనైజింగ్ కమిటీ మెంబరు, కాకినాడ(6) సి. ఆర్. వల్లభన్ అనకాపల్లి యాక్షను కమిటీ మెంబరు. (7) నోకర అప్పారావు విజయనగరం యాక్షన్ కమిటీ మెంబరు, (8) ఉప్పల సుబ్బరామయ్య గుంటూరు రాష్ట్ర కమిటీ సభ్యుడు, (9) భూపతి వీరరాఘవరావులు రాష్ట్ర కమిటీ సభ్యుడు, (10) ఎం. వె. మోహనరావు గుంటూరు యాక్షను కమిటీ మెంబరు, (11) గంగరాజు నర్సాపురం.

రాజమండ్రిలో క్రొత్త హోమియో ఆస్పత్రి

రాజమండ్రి, ఏప్రిల్ 14

స్థానిక ప్రముఖ హోమియో వైద్యులు డా॥ పోలా ప్రగడ జనార్దనరావు కుమారుడు శ్రీ పి. కాశీ ప్రసాదరావు, కలకత్తాలో డిప్లమో పొంది రాజమండ్రిలో నూతనంగా స్థాపించిన హోమియో ఆసుపత్రికి జిల్లా సెషన్సు జడ్జి శ్రీ బి. ఎస్. రామమోహనరావు మొన్న సాయంత్రం ప్రారంభోత్సవహించారు.

ఇదే సందర్భంలో హోమియో వైద్య సృష్టికర్త డా॥ శ్యామ్యూల్ హానిమన్ 211 వ జన్మదినోత్సవాన్ని కూడా స్థానిక విజ్ఞాన విహారలో శ్రీ ప్రసాదరావు ఏర్పాటుచేశారు. సభకు జడ్జి బి. ఎస్. రామమోహనరావు అధ్యక్షత వహించారు.

డా. వరదా బ్రహ్మానందం స్వాగతం చెప్పారు.

శ్రీయుతులు వోడా వెంకటరత్నం, మద్దూరి శివరామ కృష్ణయ్య, సుప్రసిద్ధ ఆయుర్వేద వైద్యులు జి. వి భట్, చింతలూరి జానకిరామయ్య, నందూరి బంగారయ్య, చిట్టూరి ప్రభాకర చౌదరి, డా॥ పోలాప్రగడ జనార్దనరావు ఎస్. సుబ్బారావు, డా॥ పి. రామంగారలు ప్రసంగించారు.

వక్తలందరూ శ్రీ కాశీ ప్రసాదరావుకు శుభాసీస్సు అందజేశారు.

డా॥ పి. కాశీప్రసాదరావు వందనసమర్పణ చేశారు. (వి. వి.)

లారీలపై పండ్ల ఎగుమతి

రాజమండ్రి, ఏప్రిల్ [illegible]

ఆంధ్ర రాష్ట్ర పండ్ల వర్తక సంఘ కార్యవర్గ సభ్య సమావేశం మొన్న శ్రీ టి. వెంకటరెడ్డి అధ్యక్షతను జరిగింది. ప్రభుత్వం పండ్ల రవాణాపై రైల్వే పార్శిల్ రేటును ½ రేటునుండి ¼ కు మార్చే వరకు పండ్లను రైల్వేవారా కాకుండా లారీలపైనే ఇతర రాష్ట్రాలన్నింటికి పంపిందాలని తీర్మానించారు. (వి. వి.)

రేడియో

శనివారం, ఏప్రిల్ 17
శక 1887 ★ చైత్ర 27

విజయవాడ

357.1 మీ (840 కిలోసై.)

ఉదయం: 6-30 శుభోదయం - ప్రసార విశేషాలు, 6-40 ఆం. వా: 6-45 భక్తిరంజని: శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం: 6-55 సూక్తిముక్తావళి: 7-00 తె. వా: 7-15 సంగీతశిక్షణ: 7-30 వాద్యబృందము: 8-00 ఆం. వార్తలు: 8-15 ప్రాంజలి: 8-30 స్వాతితిరుణాళ్ కృతులు: 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 హై. రిలే: 1-00 హై. రిలే: 1-30 వార్తలు-వ్యాఖ్యలు: 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 వాతావరణ సూచన, బొమ్మరిల్లు: 3-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు: 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశం: 6-20 గ్రామస్థులకు: 7-00 తె. వా: 7-15 గ్రామస్థులకు: 7-30 ప్రసంగం: 7-40 పల్లెపాట: 7-45 హై. రిలే: 8-00 కల్పలత - శ్రోతలు కోరిన పాటలు. 8.30 ఢి. రిలే: 8-45 లలితసంగీతం: 8-55 ప్రస్తుతాంశం: 9-00 ఆం. వా: 9-15 ఆంగ్లమున: 9-25 విరామ సంగీతం: 9-30 ఢి. రిలే: 11-00 ఆం. వా. 11-05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై.)

ఉదయం: 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ: 6-40 ఆం. వా. 6-45 భక్తిరంజని, (విజయవాడనుండి రిలే): 6-55 సూక్తి ముక్తావళి: 7-00 తె. వా: 7-15 సంకీర్తనం-భక్తి పాటలు; 7-30 టి. వి. సుబ్రహ్మణ్యశాస్త్రి. 7-45 సుధాదేవ్: గీత్: 8-00 ఆం. వా: 8-15 వి. వలె: 8-30 వి. వలె: 9-00 వాతావరణ సూచన; ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు: 1-00 రేడియో కళాశాల: 1-30 స్వరవల్లరి: 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 వాతావరణ సూచన. భజన్: 2-10 ఉ.వా: 2-20 దహల్ పహల్, (ఉర్దూ): 3-00 కన్నడ శ్రోతలకు: 3-15 మరాఠీ శ్రోతలకు: 3-30 బాలానందం: 4-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు: 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశము: 6-20 హై. బి.వలె: 7-00 తె.వా: 7-15 హై.బి.వలె: 7-30 చిత్రసీమ: 7-45 అగ్నిశిఖ - నాటిక: 8-00 హనుమాన్ ఛాలీసా: ఇరావిరాగం. బృందం: 8-10 సుగం సంగీత్: 8-30 ప్రసంగం" (ఉర్దూ): 8-30 ఢి. రిలే: 8-45 ఈ మాసపుపాట: 8-50 విరామ సంగీతం: 8-55 ప్రస్తుతాంశం: 9-00 ఆం. వా: 9-15 ఉ. వా: 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం: 11-00 ఆం. వా: 11-05 వాతావరణ సూచన. ప్రసారసమాప్తి-జనగణ మన.

హైద్రాబాద్ - బి

కడప

365.5 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

89.42 మీ (3355 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హై.ఎ.వలె. 7-45 సమాప్తి. మీ 60.12 (4990 కిలోసై.) 8-00 హై. ఎ. వలె. 9-00 ప్రసారసమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

మధ్యాహ్నం: 12-30 హై. ఎ. వలె. 2-01 టి. వి సుబ్రహ్మణ్యశాస్త్రి: 2-10 లలిత సంగీతం: 2-30 ఆర్. జానకీదేవి: 3-30 హై. ఎ. వలె: 4-00 ప్రసార సమాప్తి.

60,12మీ (4990 కిలోసై)

సాయంత్రం: 6-00 హై. ఎ. వలె: 6-20 గ్రామస్థులకు: 7-00 తె. వా: 7-15 గ్రామస్థులకు: 7-30 హై. ఎ. వలె. 8-00 టి. వి. సుబ్రహ్మణ్యశాస్త్రి: 8-45 హై. ఎ. వలె: 9-15 జానపద గేయాలు: 9-30 హై. ఎ. వలె, 11-05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి: జన గణ మన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై.)
60.98 మీ (4920 కిలోసై.)

ఉదయం: 6-40 ఆం. వా: 6-45 మంగళగానం: 7-00 తె. వా: 7-15 సుప్రభాతం: 7-30 టి. పి. శివశంకరన్: 8-00 ఆం. వా. 8-15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 1-00 కదంబం: 1-30 ఆం. వా: 1-40 గీతమంజరి: 1-50 తె. వా: 2-00 ప్రసార సమాప్తి.

3-35 ముత్తుకుమియల్. 4-20 పిల్లలకు: 5.00 సమాప్తి.

సాయంత్రం: 6-30 పాశ్చాత్య సంగీతం 6-00 ఆం. వా: 6-05 ప్రాంతీయశెయిదిగళ్: 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం). 6-30 కార్యక్రమ వివరణ (తమిళం). 6-35 వేణువు: 7-00 తె. వా: 7-15 సంగీతమాల: 7-30 తమిళ నాటిక, 8-30 కె. ఎస్. రుక్మిణీ వెంకటాచలం: 8-55 ప్రస్తుతాంశం. 9-00 ఆం. వా: 9-15 ఆంగ్లమున: 9-30 ఆంగ్లప్రసంగం: 9-40 విరామసంగీతం. 1.45 పాశ్చాత్య సంగీతం: 11-00 ఆం. వా: 11-05 ప్రసార సమాప్తి - జన గణ మన.

ఆఫ్రికాలో సెప్టెంబరులో జరిగే ఆఫ్రికా క్రీడోత్సవం జయప్రదం చేయడానికి పాత్రికేయులందరూ కృషిచేయాలని అఖిల ఆఫ్రికా పాత్రికేయుల సంఘం నిర్ణయించింది.

రాజమండ్రి అల్యూమినియం కార్మికుల కోర్కెలు సఫలం

యజమానుల వైఖరి ఫలితంగా పనివారి సమ్మెసంకల్ప విరమణకు ఆలోచన

రాజమండ్రి, ఏప్రిల్ 13

రాజమండ్రి అల్యూమినియం కార్మికులకు, యజమానులకు సామరస్య పూర్వకంగా సాగిన సంప్రదింపుల ఫలితంగా కార్మికుల కొన్ని కోర్కెలు పరిష్కార మయ్యాయి. తత్ఫలితంగా కార్మికులు తమ సమ్మె ఆలోచనను విరమించనున్నట్లు తెలిసింది

రాజమండ్రి పట్టణంలోగల 28 అల్యూమినియం ఫ్యాక్టరీలలో సుమారు 600 మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీటిలో 8 కంపెనీలలో 450 మంది కార్మికులు అల్యూమినియమును అయిలు ఫర్నేసుమీద కరిగించే పద్ధతిపై పనిచేస్తున్నారు. వీరికి ఫ్యాక్టరీ అక్టు క్రింద ఇ.ఎస్.ఐ., ప్రావిడెంట్ ఫండు స్కీము సౌకర్యాలు అమలు జరుపబడుతున్నాయి.

కాని మిగిలిన 20 కంపెనీలలో నూనెయిలు లేక, పాత పద్ధతి-బొగ్గుబట్టీ పద్ధతి-మీద కరుగబెట్టుతున్నారు. పై 20 కంపెనీలలో 15 కంపెనీలు పైన పేర్కొన్న 8 పెద్ద కంపెనీల క్రింద మజూరీకి పనిచేస్తున్నాయి.

ఈమజూరీ కంపెనీలకు కూడా ఇ ఎస్ ఐ ప్రావిడెంట్ ఫండుచట్టాలను వర్తింపచేయాలని మిగిలిన 5 కంపెనీలలోనూ షాపుచట్టాన్ని అమలు జరపాలని, అలా అమలు చేయనిచో తాము చట్టం అమలు జరిపే కంపెనీలలోకివెళ్ళి పోతామని ఈ చిన్న కంపెనీలలో పనిచేసే కార్మికులు వత్తిడి తెచ్చారు తత్ఫలితంగా అల్యూమినియం వర్తకసంఘ ప్రతినిధులైన శ్రీయుతులు పెంట సూర్యనారాయణ, గారపాటి సత్యనారాయణ, బొడ్డు సింహాచలం, మరి కొందరు మ్యూ అల్యూమినియం వర్కర్సు యూనియన్ తరపున శ్రీయుతులు చిట్టూరి ప్రభాకరచౌదరి జ-పా చంద్రరావు, పప్పు రామారావు. పెదిరెడ్ల ముత్యాలుగార్లు సమావేశమై జరిపిన సంప్రదింపుల ఫలితంగా కార్మికులు కోరిన కోర్కెల నుయజమానులు అంగీకరించారు.

(1) 1-1-65 తేదీనుండి పై చట్టాలను అమలుజరపడానికి, గత మూడు మాసాలుగా ప్రావిడెంటు ఫండుస్కీమ్ క్రింద పనివారు కట్టవలసిన దానిని యజమానులు బాకీగావ్రాసుకొని చెల్లించడానికి, (2) కార్మికులకూ యజమానులకూ మధ్య విషయంలో చాలా కాలంగా జరుగుతున్న తగాదాల్లో పనివారల దగ్గరవుండే ఎదురు పుస్తకాలమీద యజమానులు నమోదు చేయడానికి; (3) ప్రావిడెంటుఫండు కమిషనరు పంపిన స్టాండింగ్ ఆర్డర్లను ఆమోదించి అమలు జరపడానికి యజమానులు అంగీకరించారు.

ఇందువల్ల వివాదం పరిష్కారమైంది. ఈ సందర్భంలో కార్మికులు ఇచ్చిన సమ్మె నోటీసును యూనియన్ జనరల్‌బాడీకి తెలియచేశాక ఉపసంహరించుకుంటారని తెలిసింది.

యజమానుల ప్రతినిధులకు, యూనియన్ ప్రతినిధులకు సామరస్య పూర్వకంగా సంప్రదింపులు జరిగాయి. (వి. వి.)

రాజాం సమితి ప్రాథమికోపాధ్యాయ సంఘ సమావేశం

రాజాం, ఏప్రిల్ 14

శ్రీకాకుళంజిల్లా రాజాం సమితి ప్రాథమికోపాధ్యాయ సంఘ కౌన్సిల్ సమావేశం జిల్లా సంఘ కార్యదర్శి శ్రీ మాడ్పు బాలకృష్ణమూర్తి గారి అధ్యక్షతను రాజాంలో ఇటీవల జరిగింది. సమావేశంలో 350 మంది ఉపాధ్యాయులకు ప్రాతినిధ్యము వహించే 70 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

జిల్లా సంఘ సహాయ కార్యదర్శి శ్రీ పి. నాగభూషణరావుగారు హాజరై మాట్లాడారు.

అంతకు ముందు జరుగు ప్రతినిధుల సభకు శ్రీ పార్థసారథిగారు అధ్యక్షత వహించారు.

ఉన్నత న్యాయవాది అధ్యక్షతను విస్తృత ప్రాతిపదికపై పే కమిషన్‌ను నియమిస్తూ, అందు సంఘ ప్రతినిధులకు అవకాశం యివ్వాలనీ, కమిషను పూర్తి నివేదిక తయారు చేయుకోగా తాత్కాలిక నివేదికను తయారు చేయించి తాత్కాలిక భృతికల్పించాలనికోరుతూ తీర్మానించారు.

కేంద్ర మద్రాసు ప్రభుత్వాలవలె దాసు కమిషన్ రిపోర్టు ననుసరించి ఆంధ్ర ప్రభుత్వం కూడా ఉపాధ్యాయులకు రు 15 లు పెంచాలని కోరారు.

శ్రీ యల్. ఆదినారాయణగారిని అధ్యక్షులుగా, శ్రీ యన్. రాఘవయ్యగారిని కార్యదర్శిగా మరి కొంతమందిని కార్యవర్గ సభ్యులుగను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

కొత్తా స్టీల్ ప్రొడక్ట్సు మజ్దూర్ సంఘ్ కార్యవర్గం

రామవరప్పాడు. ఏప్రిల్ 14

ది కొత్తా స్టీల్ ప్రొడక్ట్సు మజ్దూర్‌సంఘ్, ఎంప్లాయీసు యూనియన్ సంయుక్త సమావేశము శ్రీ పట్టపు ఆంజనేయులుగారి అధ్యక్షతన జరిగినది.

ఎంప్లాయీసు యూనియన్‌ను రద్దుపరచి రెండు యూనియన్ల సభ్యులు మజ్దూర్‌సంఘ సభ్యులుగా ఉండుటకు సమావేశము ఏకగ్రీవముగా ఆమోదించుట టమైనది, క్రింది కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

ప్రెసిడెంటు: ఎమ్. డి. ఇబ్రహింఖాన్ గారు. వైసు ప్రెసిడెంటు: పి. ఆంజనేయులు గారు. జనరల్ సెక్రటరీ: ఎస్. మౌలాలిగారు. జాయింటు సెక్రటరీ: ఆర్. నాగభూషణంగారు ఆర్గనైజింగ్ సెక్రటరీ: ఎమ్. సుగుణధీర్ కోశాధికారి: ఎమ్. పరంధామయగారు.

గన్నవరంతాలూకా ముస్తాబాద గ్రామములో నూతన గ్రంథాలయ ప్రారంభోత్సవము గన్నవరం భూమి తనఖా బ్యాంకు ప్రెసిడెంటు శ్రీ పెరిచెం సీతారామయ్యగారిచే ఏప్రిల్ 10 న జరిగింది.

తిరువూరు తా॥లో రజకులకు చెరువులు

892 నెం. జి వో. అమలుకు తాలూకా మహాసభ తీర్మానం

గంపలగూడెం ఏప్రిల్ 14

తిరువూరు తాలూకాలో ప్రతి పంచాయితీలోను పంచాయతీలకు సంబంధించిన చెరువులు లేవు గనుక ఇరిగేషన్ చెరువులలో కొంత భాగం ప్రతిగ్రామములోను రజకవృత్తికి కేటాయించి ప్రత్యేక చెరువులుగా ఏర్పాటు చేయవలయునని ఏ కొడైనా పంచాయతీ ఏరియాల్లో వున్న చెరువులలో ఒకచెరువును కేటాయించవలయునని, లేనిపక్షంలో బంజర్లలో ప్రత్యేకమైన చెరువులు ఏర్పాటు చేయవలసి నదిగాను. కోరుతూ కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా రజక మహాసభలో తీర్మానించారు.

ఈ మహాసభ ఏప్రిల్ 4న గంపలగూడెంలో జరిగింది. ప్రదేశ్ రజకసంఘ ఉపాధ్యక్షులు శ్రీ పెదసనగంటి శ్రీరాములుగారిచే రజక సంఘ పతాకము ఎగురవేయబడింది. సభకు తాలూకా వివిధ గ్రామాలనుండి 150 మంది ప్రతినిధులు హాజరయ్యారు, సభకు తాలూకా రజకసంఘ అధ్యక్షుడు శ్రీ యం. కె. నారాయణగారు అధ్యక్షత వహించారు, తరువాత ఆ తాలూకాలో 70 గ్రామాలలో రజకసంఘాలను నిర్మించిన ప్రదేశ్‌రజకసంఘ కార్యవర్గ సభ్యులు శ్రీ కావవరపు వెంకటేశ్వరరావుగారు పని నివేదికనిచ్చారు. తరువాత గ్రామాలవారి నివేదికలపై చర్చలు జరిగినవి సభకు హాజరైన రజకసంఘ నాయకులు శ్రీ పెదసనగంటి శ్రీరాములు. శ్రీ మునిపల్లి వీరయ్య శ్రీ గరిడేపల్లి వెంకటేశ్వర్లుగారు రజక సంఘాలను గురించి రజక వృత్తికి కావలసిన సదుపాయములను గురించి, మాట్లాడారు.

మధ్యాహ్న ప్రతినిధులసభ ప్రారంభమై తాలూకా రజక సంఘాన్ని తిరువూరు బ్లాక్. విస్సన్నపేట బ్లాకులుగా విభజించి ఎన్నికలు జరిపారు. తిరువూరు బ్లాక్ రజక సంఘకమిటీ అధ్యక్షుడుగా శ్రీ తమ్మవరపు పుల్లయ్య, ఉపాధ్యక్షుడుగా శ్రీ కణతాల శ్రీరాములు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ బెల్లంకొండ నరసింహులు, సహాయ కార్యదర్శిగా శ్రీ రాయల వెంకయ్య, కోశాధికారిగా శ్రీ ముచ్చింతల రామకోటేశ్వరరావులతో మొత్తము17మందితో ఎన్నుకొన్నారు. విస్సన్నపేట బ్లాక్ రజక సంఘ కమిటీ అధ్యక్షుడుగా శ్రీ మంతెన నారాయణ, ఉపాధ్యక్షుడుగా శ్రీ ఊటకొండ పకీరయ్య, ప్రధాన కార్యదర్శిగా శ్రీ గజవల్లి లక్ష్మయ్య, సహాయ కార్యదర్శిగా శ్రీ గామాలపాటి తిరుపతివెంకయ్య, కోశాధికారిగా శ్రీ బిరుసుపాటి నారాయణలతోపాటు 13 మందితో ఎన్నుకొన్నారు.

ఆ తరువాత 200 మందితో తెల్లజెండాలతో ఊరేగింపు జరిగింది, రాత్రి 9 గంటలకు శ్రీరామాలయం వద్ద బహిరంగసభ జరిగింది. ఆ సభకు 2000 మంది ప్రజలు హాజరయ్యారు. సభకు శ్రీ కావవరపు వెంకటేశ్వరరావు గారు అధ్యక్షతవహించారు, శ్రీమునిపల్లి వీరయ్యగారు సభను ప్రారంభిస్తూ రజకుల సాధకబాధకములను వివరించి. 892 వ నెంబరు జి. వో. ను అమలుపరచవలసినదిగా ప్రభుత్వానికీ, పంచాయతీలకూ విజ్ఞప్తిచేశారు, తరువాత గంపలగూడెం గ్రామ పంచాయతీబోర్డు అధ్యక్షులు శ్రీ కటారు. నరసింహారావుగారు రజక వృత్తికి కావలసిన సదుపాయములు, యీ గ్రామానికి తను పంచాయతీ ద్వారా సాధ్యమైనంతవరకు చేయగలమన్నారు. తరువాత మర్చంట్సు అసోసియేషన్ కార్యదర్శి శ్రీ కుమ్మరికుంట్ల జనార్దనరావు. టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ గూడూరు శ్రీమన్నారాయణ పంచాయతీబోర్డు సభ్యులు శ్రీ సువారపు జగన్‌మోహనరావు, శ్రీ పెదసనగంటి శ్రీరాములు. మధిర తాలూకా రజకసంఘ అధ్యక్షులు శ్రీ గరిడేపల్లి వెంకటేశ్వర్లుమాట్లాడారు

ఉపన్యాసముల అనంతరము ప్రసాద్ దళంవారిచే బొబ్బిలియుద్ధం బుర్రకథ చెప్పబడింది.

రజక వృత్తికి కావలసిన సోడా. బ్లూ. సీలిమందు టినోపాల్ బొగ్గు లు మొదలగు వస్తువులు, సహకార సంఘముల ద్వారా కంట్రోలు రేటుకు అందజేయాలనీ. రజక సంఘీయులలో చాలామంది నిరుపేదలుగా వున్నారు గాన, వారికి సోషల్ వెల్‌ఫేరు స్కీముల ద్వారా ఇండ్ల స్థలములున్నూ, ఇండ్లు కట్టించి వాయిదా పద్ధతిమీద తీర్చే అవకాశం కలుగజేయాలని, పంచాయతీ సమితులు బ్లాక్ డెవలప్‌మెంటు స్కీముల ద్వారా ఇస్త్రీపెట్టెలు బట్టలు వుడకబెట్టుటకు కాగులు తాళ్లు, వగైరా పనిముట్లు ఇతరవృత్తులకు ఏ ప్రకారంగా సప్లయిచేయుచున్నారో తమకూడా అలాగే సప్లయిచేయవలెనని ప్రభుత్వాన్ని పంచాయతీ సమితులను కోరుతూ తీర్మానాలుచేశారు.

కృష్ణాపురం యువజనసంఘం

కృష్ణాపురం. ఏప్రిల్ 10

నల్లగొండజిల్లా నల్లగొండతాలూకా కృష్ణాపురం యువజనసంఘ కార్యవర్గం ఏప్రిల్ 5న శ్రీ కంచనపల్లి వేణుగోపాల్‌రావుగారి అధ్యక్షతను సమావేశమై యువజనసంఘ ఎన్నిత్వం చేర్పించాలనీ హరిజనులు ఇతరులు బంజరాయి పట్టాల గురించి ఇచ్చిన దరఖాస్తులపై తక్షణం తగుచర్య తీసుకోవాలని అందుకు సంబంధించిన అధికారులనుకోరుతూ తీర్మానించారు.

రాజమండ్రి వద్ద రోడ్, రైలు బ్రిడ్జి వాంఛనీయం కాదట

మంత్రి శ్రీ ఎ. సి. ధోరణి

రాజమండ్రి, ఏప్రిల్ 13

"రాజమండ్రివద్ద గోదావరిపై రోడ్డు, రైలు బ్రిడ్జి నిర్మించడంవల్ల దూరప్రయాణంలో ఆరుమూరు బ్రిడ్జిమీదకన్న ఒక్కమైలు కూడా కలిసిరాదు. పోతే ఒక్క రాజమండ్రి-కొవ్వూరుల కొరకై రోడ్డు బ్రిడ్జి నిర్మాణం వాంఛనీయంకాదు" అని మొన్న పబ్లిక్సు వర్క్సుమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగా రిక్కడ అన్నారు.

మొన్న ఉదయం మంత్రి శ్రీ సుబ్బారెడ్డి జనతాలో రాజమండ్రి విచ్చేశారు.

ధవళేశ్వరం వద్ద గోదావరిపై బారేజి నిర్మించబడకపోతే అపుడు రోడ్డురైలు బ్రిడ్జి నిర్మాణానికి తాము పూనుకోగలనని అయన అన్నారు.

ఒక కోటి రూపాయలను బ్రిడ్జి నిర్మాణానికి తా మివ్వగలమనీ తక్కిన కోటిన్నరూపాయలకు కేంద్ర ప్రభుత్వాన్ని కోరితామనీ దానికి కేంద్ర ప్రభుత్వం తిరస్కరించిందనీ ఆంధ్రప్రభుత్వ పరంగా జరిగే ప్రచారం వట్టిదని దీనివల్ల తేలింది (వి. వి.)

ఆళ్లగడ్డ తాలూకాలో భారీ వర్షం

ఆళ్లగడ్డ మార్చి 12

ఆళ్లగడ్డ తాలూకాలో 4 మరియు 5 తేదీలలో మంచి వరము పడింది. వాంపెలగం, శ్రీ రంగాపురం మొదలగు గ్రామాలలో నిమ్మకాయంత వడగండ్లతో వర్షం పడింది. వర్షంతో కొన్ని గ్రామాలలో బావుల క్రింద వేమశెనగ పైర్లు వేయుటకు ఉత్సాహించుచున్నారు.

ఆళ్లగడ్డ తాలూకా భూమి తనఖా బ్యాంకుడైరెక్టర్ల ఎన్నిక

ఆళ్లగడ్డ, ఏప్రిల్ 12

కర్నూలుజిల్లా ఆళ్లగడ్డ తాలూకా సహకార భూమి తనఖా బ్యాంకు డైరెక్టర్లుగా క్రిందివారు ఎన్నికయ్యారు:

అధ్యక్షులు డా॥ కె. వెంకటాద్రిరావు ఉపాధ్యక్షులు శ్రీ య పుల్లారెడ్డి కోశాధ్యక్షులు శ్రీ కె. వెంకటరెడ్డి డైరెక్టర్లు శ్రీ హెచ్. ఈశ్వర రెడ్డి శ్రీ జి గుర్రెడ్డి శ్రీ యస్. సత్యనారాయణరెడ్డి కె కొండారెడ్డి శ్రీ వి బాలనాగిరెడ్డి శ్రీ జి బాలిరెడ్డి

బంజరుభూముల పట్టాలకై దరఖాస్తులు

ఖమ్మం. ఏప్రిల్ 10

ఖమ్మంజిల్లా, మధిరతాలూకా చిరుగోముల గ్రామంలోని 42 మంది బంజరు సాగుదార్లు తాము గత 15 సంవత్సరములనుంచి సాగు చేయుచున్న భూములకు పట్టాలు ఇప్పించవలసినదిగా మధిర తహశీలారుకు దరఖాస్తులు పెట్టుకున్నారు. ఈ దరఖాస్తులను ఖమ్మం జిల్లా రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వానిరెడ్డి వెంకటపతి, వ్యవసాయ కార్మిక నాయకులు శ్రీ విమ్మతోట జగ్గయ్యగారలు యిచ్చారు. (వి. వి.)

వాడపల్లి ఘటనపై బహిరంగ విచారణ జరిపించాలి

కొత్తపేట, ఏప్రిల్ 16

తూ॥ గో॥ జిల్లా కొత్తపేట తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ వీరమంట గంగాధరరావుగారు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు

"కొత్తపేట తాలూకా వాడపల్లి గ్రామంవద్ద గౌతమిని దాటుతూవుండగా నావలు మునిగి 26 మంది బలియైన విషాదకర సంఘటన అందరి హృదయాల్ని కలచివేసింది. ఆ విధంగా తమ దగ్గరివారిని కోల్పోయిన కుటుంబాలకు తాలూకా కమ్యూనిస్టు సమితి తరపున సానుభూతిని తెలియపరుస్తున్నాను.

కొన్ని కనీస జాగ్రత్తలు తీసుకొనివుంటే ఈ దుర్ఘటన జరిగివుండేదికాదు. ఈ సందర్భములో వుండవలసిన పోలీసు బందోబస్తు ఏమైంది? జనంతొక్కిసలాటలో క్కిడిగానావలపైఎక్కుతూంటే రేవు ఇజారాదారుగాని, పోలీసులుగాని ఎందుకు వూరుకొన్నట్లు? ఈ విషయాలపై ప్రభుత్వంవారు వెంటనే బహిరంగ విచారణ జరిపించాలి ఇందుకు బాధ్యులైనవారిని శిక్షించాలి పోలీసులు ఎంత అలసత్వంగా ప్రవర్తించారో నేను లొల్ల గ్రామము వద్ద బల్లకట్టు దాటుతూ అర్థం చేసుకోగలిగాను. బల్లకట్టు పైకి తొక్కిసలాటగా జనం ఎక్కటం మూలకంగా దిగటం సాధ్యంగాక, రెండోవారి మాత్రమే దిగగలిగాను. అచ్చట కనీసం ఒక కానిస్టేబులైనా లేడు. పోలీసుశాఖ చాలా అసమర్థంగా ప్రవర్తించిందనటంలో ఏమాత్రం సందేహంలేదు, మరణించినవారి కుటుంబాలకు తగు ఆర్థిక సహాయం చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను."

శ్రీ శేషారావు మృతి

తూర్పుచిప్పగిరి ఏప్రిల్ 8

తణుకు తాలూకా తూర్పుచిప్పగిరి గ్రామ యువజనసంఘ కార్యవర్గ సభ్యులు శ్రీ కావకా శేషారావు సుమారు నెలరోజులనుండి పక్షవాతంతో బాధపడుతూ ఏప్రిల్ 3 వ తేదీన పెరవలిలో మృతిచెందినారు, వారి వయస్సు 30 సంవత్సరములు వారికి భార్య ఒకకుమారుడు ఒక కుమార్తె గలరు. గ్రామ యువజనసంఘం శ్రీ శేషారావుగారికిజోహార్లర్పిస్తుతీర్మానించింది.

కావలి కాళిదాస కళారాధన సమితి నాటక పోటీలు

కావలి, ఏప్రిల్ 11

నెల్లూరుజిల్లా కావలి కాళిదాస కళారాధన సమితి ద్వితీయ వార్షికోత్సవం జూన్ రెండవ వారంలో జరుపుటకు తీర్మానించారు ఈ సందర్భములో రాష్ట్రస్థాయిలో నాటికల పోటీలు మాత్రం నిర్వహించుటకు తీర్మానించారు పోటీలలో గెలుపొందిన నాటక సమాజముల వారికి ప్రథమ బహుమతి. పోటీ పొందిన వారికి నగదు ఏర్పాటు చేసినారు. పై పోటీలలో పాల్గొన దలచినవారు ఈ నెల 24 వ తేదీ లోపల దరఖాస్తులు ఈ క్రిందివారికి పంపాలి, శ్రీ ఎల్. వి. కృష్ణారెడ్డి (కార్యదర్శి) కాళిదాస కళారాధన సమితి. కావలి, నెల్లూరుజిల్లా.

పాఠశాలల వార్షికోత్సవాలు

కోరుకొల్లు

కోరుకొల్లు. ఏప్రిల్ 12

కృష్ణాజిల్లా కోరుకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ద్వితీయ వార్షికోత్సవం జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ పి. కోటేశ్వరరావు గారి అధ్యక్షన ఏప్రిల్ 6 న జరిగింది, శాసనమండలి సభ్యులు శ్రీ జి. కృష్ణమూర్తిగారు పతాకవందన స్వీకరించారు. శ్రీ కోటేశ్వరరావు మాజీ జిల్లాపరిషత్‌చైర్మన్ శ్రీ యం. అంకినీడుచిత్రాపటావిష్కరించారు,

జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శ్రీ ఎం. వి కృష్ణారావు చిత్రకళా ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. సీతారామశర్మగారు వార్షిక నివేదికను సమర్పించారు. వ్యాయామ పోటీలలో నెగ్గిన బాల బాలికలకు శ్రీ కృష్ణారావుగారు బహుమతులు పంచిపెట్టారు, కోరుకొల్లు పంచాయతీ అధ్యక్షులు, పాఠశాల భవన నిర్మాణ సంఘ కార్యదర్శి శ్రీ సి హెచ్ పాండురంగారావు గారి వందన సమర్పణతో సభ ముగిసింది.

రాత్రి విద్యార్థులు కట్టబ్రహ్మన్న" "చిల్లర కొట్టు చిట్టెమ్మ" నాటకం ఆడారు.

మోపిదేవి

మోపిదేవి, ఏప్రిల్ 13

కృష్ణాజిల్లా మోపిదేవి జిల్లా పరిషత్ హైస్కూలు వార్షికోత్సవం ఏప్రిల్ 9 న దూర్పు కృష్ణాజిల్లా డి.ఇ ఓ, శ్రీ పి. వెంకయ్య గారి అధ్యక్షతను జరిగింది, బందరు హిందూ కాలేజీ లెక్చరరు శ్రీ భోగారావుగారు ప్రారంభోపన్యాసం చేశారు. ఆటుతర్వాత బందరు జాతీయ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ శివకామయ్య గారు విద్యార్థులపై ఉపన్యసించారు.

పామర్రు హైస్కూల్ హెడ్మాస్టరు శ్రీ ఏ పూర్ణచంద్రరావుగారు మాట్లాడిన తర్వాత అవనిగడ్డ ప్రభుత్వ ఆస్పత్రి లేడీ డాక్టర్ జయలక్ష్మి విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టారు. పాఠశాల హెడ్మాస్టర్ శ్రీ టి. కోటేశ్వరరావుగారిచే అంతకుముందు పాఠశాల నివేదిక సమర్పించబడింది.

తురిమెళ్ళ

గిద్దలూరు, ఏప్రిల్ 13

కర్నూలు జిల్లా గిద్దలూరు తాలూకా తురిమెళ్ళ హైస్కూల్ 15 వ వార్షికోత్సవం ఏప్రిల్ 7న జరిగింది. ఈ సందర్భంగా హైస్కూలు ఆవరణలో బహిరంగ సభ జరిగింది సుమారు 3 వేలమంది ప్రజలు సభకు హాజరైనారు. సభకు శ్రీ ముత్తుముల భాస్కర రెడ్డి (గిద్దలూరు పంచాయితీ సమితి అధ్యక్షులు) గారు అధ్యక్షత వహించారు.

తురిమెళ్ళ పంచాయతీ అధ్యక్షులు శ్రీ బెల్లంకొండ వెంకటసంగయ్యగారు వినతిపత్రము సమర్పించుతూ, గ్రామానికి మంచి నీటి వసతిలేక అంటువ్యాధులకు గురియగుచున్నారనీ, 30 వేల జనాభా కూడలిగా యుండి. అన్ని అర్హతలూ కలియున్న ఈ గ్రామంలో ప్రస్తుతం రూరల్ డిస్పెన్సరీ మాత్రమే యున్న దువల్ల వైద్య సదుపాయం పొందుటకై 11 మైళ్ళ దూరం వెళ్ళవలసి యున్నదనీ, కాన యల్. యం.పి. డాక్టరును నియమించాలనీ కోరారు,

హెడ్మాస్టరు పాఠశాల నివేదికను సమర్పిస్తూ ప్రక్కగ్రామాలలో రెండు హైస్కూళ్ళ ఏర్పడినప్పటికి 500 మంది విద్యార్థులకు తగక ప్రతి యొక్క విషయంలోను ఈ హైస్కూలు అభివృద్ధి చెందినప్పటికి హైస్కూలు బిల్డింగు నిర్మాణం పూర్తి కానందున విద్యార్థులకు చాలా ఇబ్బందిగా వున్నదనీ ఈలోపం తీర్చాలనీ విజ్ఞప్తిచేశారు.

తర్వాత శ్రీ పాండురంగారెడ్డి (ఎం. ఎల్‌ సి) అనుములతీడు హైస్కూల్ హెడ్మాస్టరు శ్రీ రావయ్య, కమ్యూనిస్టు నాయకులు శ్రీ బుసాతుల బసవయ్య గార్లు మాట్లాడారు,

అధ్యక్షులుమాట్లాడుతూ జిల్లాలో 70విద్యుచ్ఛక్తి స్కీములు మంజూరు కాగా స్తంభాలు లేవని 40 స్కీములు పని ప్రారంభించక పోవడంవిచారకరమన్నారు. మెట్ట ప్రాంతములో విద్యుచ్ఛక్తివల్ల అధికపంటలు పండించడానికి అవకాశం కలదని విద్యుచ్ఛక్తిశాఖ గుర్తించడం లేదన్నారు.

తదనంతరం విచిత్ర వేషాలు కురుక్షేత్ర యుద్ధం, నాటక ప్రదర్శన జరిగాయి.

తుమ్మకోట

తుమ్మకోట. ఏప్రిల్ 12

గుంటూరుజిల్లా. తుమ్మకోట జిల్లాపరిషత్ సెకండరీ స్కూలు సారస్వత సంఘ తృతీయ వార్షికోత్సవం ఏప్రిల్ 6 న చిత్రకారులు శ్రీ గుర్రం మల్లయ్యగారి అధ్యక్షతన జరిగింది. ఉదయము నర్సరావుపేట జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ మహమ్మద్ ఖమృద్దీన్ గారు జాతీయ పతాకావిష్కరణ గావించారు. సాయంత్రము బహిరంగ సభ యందు మాచర్ల బ్లాక్ విద్యాశాఖ ఎక్స్‌టెన్షన్ ఆఫీసరు శ్రీ కె. సదాశివరావు, శ్రీ సాగి అనంతరామయ్య గార్లు ఉపన్యసించారు. శ్రీ కె. సాంబయ్య (బి. డి. ఓ.) గారు పిల్లలకు బహుమతీ ప్రదానం గావించారు. 1965 జూన్‌లో నూతన

ముగా 10వ క్లాసు ఏర్పాటు చేయుటకునూతన భవన నిర్మాణము చురుకుగా సాగుటకు తగు శ్రద్ధ వహించవలసినదిగా గ్రామ పెద్దలను కోరారు. రాత్రి సంస్కృతీ ప్రదర్శనలు జరిగాయి.

దెందులూరు

దెందులూరు ఏప్రిల్ 14

పశ్చిమ గోదావరి జిల్లా దెందులూరు శ్రీమతి గారపాటి హైమవతీదేవిపరిషదున్నత పాఠశాల 15 వ వార్షికోత్సవము ఏప్రిల్ 9 న జరిగింది. జిల్లా పరిషద్ డిప్యూటీ సెక్రటరీ శ్రీ పి. వి. రమణయ్యగారు అధ్యక్షతవహించారు, ఏలూరు సి. ఆర్. రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్, శాసనమండలి సభ్యులు శ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యంగారు ప్రారంభోపన్యాసంచేస్తూ, తలిదండ్రులు తమ బిడ్డలకు ప్రయివేటు ట్యూషన్స్‌ను యేర్పాటు చేయవలదనీ, గైడుల చదువును మాన్పి వచలయుననీ, అట్లుచేయుట వలన బాలబాలికలు స్వయంశక్తిని పెంపొందింపజేసికొని మంచి పౌరులుగా తయారు కాగలరనీ హెచ్చరించారు.

ఈ పాఠశాల అభివృద్ధికి తాము అన్ని విధాలా తోడ్పడగలమని దెందులూరు పంచాయతీ బోర్డు అధ్యక్షులు శ్రీ మోటపర్తి కూనేరావుగారు అన్నారు.

శ్రీ గరికిపాటి మల్లావధాని, శ్రీ వి. జి కృష్ణమూర్తిగార్లు మాట్లాడిన తర్వాత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జి. వి. భద్రయ్యగారు వార్షిక నివేదికను సమర్పించారు.

సారస్వత పోటీలలో గెలుపొందిన బాలబాలికలకు శ్రీ రవీంద్రనాథ చౌదరిగారూ, ఆటలపోటీలలో గెలుపొందిన వారికి డా. ఎం. యోగానందరావుగారూ బహుమతీ ప్రదానంగావించారు. తర్వాత విద్యార్థుల సంస్కృతీ ప్రదర్శనలు జరిగాయి.

వెంకటాయపాలెంలో ధనలక్ష్మి పైడ శాల ద్వితీయ వార్షికోత్సవం శ్రీ డాక్టరు ఎ. నరసింహారావుగారి అధ్యక్షతను జరిగింది.



ఉత్తరాలు

బోగోలు-కలిగిరిరోడ్డు

మహాశయా :

నెల్లూరు జిల్లా, కావలి తాలూకాలో బోగోలు నుండి నాగులవరము మీదుగా జక్కేపల్లి గూడూరు, గుడ్లదొన గ్రామాలమీదుగా వెలగపాడు, కమ్మరుపాలెము మీదుగా కలిగిరి రోడ్డును కలుపుతూ రోడ్డును వెయాలని 1952 నుండి కమ్యూనిస్టువారి, రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు ఆయాప్రాంతముల ప్రజలు అర్జీలు, రాయబారాలు, సభలు సమావేశాలు తీర్మానాల ద్వారా ఆందోళన చేస్తూ వచ్చారు, ఫలితంగా 1951 సంవత్సరం బోగోలునుండి గుడ్లదొనవరకు రోడ్డును మంజూరు చేశాయి.

బోగోలు నుండి కలగిరి వరకు మధ్య 20 మైళ్ళ దూరముంటుంది. వర్షాకాలములో యీ ప్రాంతమంతా బురద. ఏటిముయమై రాకపోకలకు వీలు లేకుండా యుంటుంది. ఈ 20 మైళ్ల దూరములోని గ్రామాల ప్రజలకు ముఖ్యముగా రాకపోకల సౌకర్యము లేనందున కలరా, మశూచి వ్యాధులలో గర్భవతుల ప్రసవవేళల్లో ప్రమాదాలకు గురౌతున్నారు,

బోగోలు నుండి నాగులవరము మీదుగా జక్కేపల్లి గూడూరు పొలిమేరహద్దు వరకు మట్టిరోడు వేయుట పూర్తిఅయినది కానికొర్ర్సగుడ్లదొనమీదుగావెంగపాడుకమ్మరుపాలె మీదుగా కలిగిరోడ్డుకొనకు కలుపుతూ రోడ్డువేయుట ఈనాటికి పూర్తికాలేదు

అయితే బీటరోడ్డు కూడసక్రమంగా పూర్తికాలేదు, వీటన్నింటివేకి తూములు చప్టాలు వేయుట, కంకర వేయుట, గ్రావెలు వేయుట మొదలగు పనులు ఈనాటికి పూర్తికాలేదు

ఆయా పంచాయతీ ఏరియాలో రోడ్ల మరమ్మత్తులకు అవసరమైన రోడ్ల పనులు పటిష్ఠంగా పూర్తి చేయుటకు వేరు వేరుగా ఎస్టిమేటు తయారుచేయించి పనులు జరుగునట్లు అధికారులు చేయాలి ఇట్లు,

షేకు ఖాసిం.
కావలి తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి

హిందీ ప్రచారసభ పరీక్షలు

అర్యా :

అధికారభాష ఆందోళన అశాంతి పరిస్థితి మూలముగా ప్రైవేటువారి 1965 ఫిబ్రవరి పరీక్షలు జరుపబడని కొన్ని కేంద్రముల పరీక్షార్థులకు 1965 ఆగస్టులో పరీక్షలు జరుపునట్లు నిర్ణయించి, ఆ కేంద్రముల క్రింది తరగతి పరీక్షార్థులకు పైతరగతిపరీక్షలకుప్రవేశార్హతను కల్పించినారు. ఉన్నత తరగతి విద్యార్థులకు ఆ సౌకర్యము కల్పించనందున బయలుదేరిన కొన్ని ఏమర్శలను పరిగణించి ప్రవేశిక, విశారద (పూర్వార్థ, ఉత్తరార్థ) పరీక్షార్థులకు మాత్రము 1965 ఏప్రిల్ 24 25 తారీఖులలో పరీక్షలు జరుప నిశ్చయించినారు. ప్రవీణ విద్యార్థులకు మాత్రము ఆ అవకాశము కల్పించలేదు. ఆంధ్ర ప్రాంతపు ప్రవేశిక, విశారద, పరీక్షార్థులకు పై తారీఖుల సౌకర్యముగలేవు ఎందుకనగా, కొన్ని ఉన్నత పాఠశాలలకు ఏప్రిల్ 24 వ తారీఖు ఈ విద్యాసంవత్సరమునకు ఆఖరు బడి దినము అనగా ఇంకనూ ఆ రోజు పాఠశాల పరీక్షలు జరుగవలసియుండును, కావున పై పరీక్షలలో పాల్గొను పాఠశాల విద్యార్థులకు మరియు ఎక్కువ మంది మాధ్యమిక పాఠశాలలలోని హిందీ ఉపాధ్యాయులకు పరీక్షలలో పాల్గొనుట పొసగదు. మిగలా ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాఠశాల పరీక్షలలో నిమగ్నులైయుందురు. కావున సభవారు ఈ పరిస్థితులను అర్థము చేసుకొని ప్రవీణ వారికికూడా వీలున్నచో ప్రాథమిక మొదలు ప్రవీణవరకు పరీక్షలు ఆగిపోయిన ఆయా కేంద్రములలో మే 3 వ వారముపైన పరీక్షలు జరుపగోరుచున్నాను. ఇట్లు,

భాగేపల్లి నరసప్ప,
హిందీ పండితుడు.
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చిలమత్తూరు

వేటపాలెంలో స్పెషల్ ఆఫీసర్ పరిపాలన

మహాశయా.

గుంటూరుజిల్లా, వేటపాలెంలో పంచాయతీ లేని ప్రస్తుత సమయంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీ ఎ. వెంకటసుబ్బయ్య హయాములో ఖర్చు పెట్టిన దాదాపు లక్ష రూపాయలు విపరీతమైన దుబరా జరిగింది.

పార్కులు, పడకకుర్చీలు, పాతగేట్లకు పూతపూయడము తివాచీలు, పరుపులు యివి అయనకు తోచిన ముఖ్యావసరాలు.

ఒకసారి మూడువేల రూపాయలు వ్యయపరచి కట్టినపార్కు అక్కరలేదనే ప్రజల ఫిర్యాదులపై పడగొట్టగా తిరిగి అదేచోట తన హయాములో నాలుగు వేలకు ఇనుప కటకటాలు తెచ్చి పెట్టారు.

పరచిన ప్రతి ఒక్కరోడ్డు కూడ రోలింగ్ తిప్పి చదునైనా లేదు

మిగిలియుంచిన ఉద్యోగ వర్గాన్ని ప్రత్యేక శ్రద్ధతో పోషిస్తున్నారు.

కలెక్షన్ సిబ్బంది ముమ్మరంగా వసూలు సాగే మార్చి నెలలోకి కొత్తవాళ్ళనువేయడం వల్ల వసూలు మునుపటి వలె పూర్తి కాలేదు. అందుకోసం నేటి దనుక వత్తిడి చేస్తూ తిరుగుతూ యున్నారు.

మార్కెటు బజర్రోడ్డు వేలంపాటలు పంచాయితీ వున్నపుడుకన్నా 3 వేల రూపాయలదాకా పడిపోయి ది, ఎక్కువున్న బాంధపేట పంచాయతీ గత సాలుకన్నా మూడువేలు పెరిగితే అంతకన్నా పెద్దపంచాయతీ అసలులో మూడువేలు తగ్గటంలోని రోగుట్టులను వెలికి తీయాలి, వీరానికి నూలుమిల్లు, వేసవి బస్సు రూట్లువచ్చి అంతకంతకు అభివృద్ధిలోవుండేదే కానితగటానికి అవకాశమే లేదు.

గత పది మాసములుగా ఇక్కడ పంచాయతీ లేదు.

ఈ విషయాలన్నీ విచారణ జరిపి తగు చర్యలు గైకొనాలని కోరుచున్నాను. ఇట్లు,

వల్లపోలు సాంబయ్యకార్యదర్శి,
వేటపాలెం విలేజి వెల్‌ఫేర్ రేటు పేయర్సు అసోసియేషన్.

నర్సాపురం మున్సిపల్ సిబ్బంది ఇండ్లకు సబ్సిడీ

నర్సాపురం, ఏప్రిల్ 12

పశ్చిమగోదావరిజిల్లా నర్సాపురం మున్సిపల్ శానిటరీ సిబ్బంది గృహనిర్మాణానికిగాను 1964-65 లో స్థలం కొనుగోలు నిమిత్తం సబ్సిడీ కింద రు. 30 000/- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు నర్సాపురం మున్సిపాల్టీకి ఇచ్చారు ఈ విషయం మున్సిపల్ వర్కర్సు యూనియన్ ప్రెసిడెంటు శ్రీ ఎ. గంగరాజుకు మున్సిపల్ డైరెక్టరు తెలియజేశారు

గూడూరు సంస్కృతీ సమ్మేళనం నాట. పోటీలు

గూడూరు, ఏప్రిల్ 13

శ్రీ పి. రాజారామిరెడ్డి అధ్యక్షతను జరిగిన సంస్కృతీ సమ్మేళన సర్వసభ్య సమావేశంలో సమ్మేళన 11 వ వార్షికోత్సవంలో నాటిక, నాటక ఏకపాత్రాభినయ బహుపాత్రాభినయ పోటీలను, జూన్‌నెల మొదటి వారములో జరుపుటకూ, దరఖాస్తులకు ఏప్రిల్‌నెల 30 వరకు గడువు యిచ్చుటకూ తీర్మానించబడినవి.

మండూరు యువజన సంఘం

తెనాలి. ఏప్రిల్ 13

తెనాలి తాలూకా, మండూరులో ఈనెల 9 న యువజన సంఘ కార్యకర్తల సమావేశం శ్రీ ఎస్ శాంతింగారి అధ్యక్షతన జరిగింది. తాలూకా యువజనసంఘ కార్యదర్శి శ్రీ దొప్పలపూడి సాంబశివరావు పాల్గొన్నారు, ప్రస్తుతం 30 మంది సభ్యులతో శాఖ ప్రారంభించబడింది. త్వరలో ఒక నాటకం తీసుకోవటానికి నిర్ణయించ బడింది. కామేశ్వరరావు, రంగావీరయ్య, గుట్టా వెంకటేశ్వర్లు వుయ్యూరు నాగమల్లేశ్వరరావు, వుయ్యూరు నాగిరెడ్డి గారలతో ఒక కన్వీనింగ్ కమిటీ ఏర్పడింది.

మిర్యాలగూడెం తాలూకా కమ్యూనిస్టు ఆఫీసు మార్పు

మిర్యాలగూడెం, ఏప్రిల్ 12

నల్లగొండజిల్లా మిర్యాలగూడెం తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యాలయమును శ్రీ ఎన్. వెంకటరెడ్డి (అడ్వకేటు)గారి ఇంటి నుండి సీతారాంపురం వీధిలో, తొగట పార్టీ ఆఫీసు గల అదమ్మ ఇంటిలోకి ఏప్రిల్ నుండి మార్చబడింది. ఇచ్చట బంజరాయి దరఖాస్తు ఫారాలు, పట్టాభూముల దరఖాస్తు ఫారాలు లభించగలవు.

వీరారెడ్డిపల్లెలో పోటీపార్టీవారి వూరేగింపు

వీరారెడ్డిపల్లె, ఏప్రిల్ 11

కర్నూలుజిల్లా ఆళ్ళగడ్డ తాలూకా, వీరారెడ్డిపల్లె గ్రామ పోటీ కమ్యూనిస్టుపార్టీ సభ్యులు నల్లబ్యాడ్జీలు ధరించి, నల్లజెండాలు చేబూని ఏప్రిల్ 6 న వూరేగింపు జరిపారు, డిటెన్యూలను విడుదల చేయాలి, కేరళలో రాష్ట్రపతి పాలన రద్దుకావాలి, కాంగ్రెసు ప్రభుత్వ విరంకుశ విధానం నశించాలి అని నినాదా లిచ్చారు.

విస్తుకు వ్రాత రశీదులు

కావలి, ఏప్రిల్ 13

నెల్లూరుజిల్లా, కావలి తాలూకా ఉమామహేశ్వరపురం గ్రామ మున్సబు (ట్రియిన్ ఆఫీసర్) చేతివ్రాత రశీదుల నిస్తున్నారు. దీనివల్ల అక్రమాలు ఏర్పడుతున్నాయని రైతులు భయపడుతున్నారు. (వి. వి.)

సభలు -సమావేశాలు

మైలవరం బ్రాంచ కమ్యూనిస్టు కమిటీ సమావేశం ఏప్రియల్ 19 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు, మైలవరం పంచాయితీ సత్రములో జరుగుతుందని శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావుగారు తెలియ జేస్తున్నారు.

ఏప్రియల్ 18 వ తేదీ సాయంకాలం రెండుగంటలకు విజయవాడ కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యాలయంలో జిల్లాసమితి స్థానిక సంస్థల ఉపసంఘం సమావేశం జరుగుతుందని కన్వీనర్ శ్రీ యం. లక్ష్మణస్వామి గారు తెలియజేస్తున్నారు.

శ్రీ రామనవమి ఉత్సవాలలో అప్పలవారిపాలెం సీతారామాంజనేయ నాట్యమండలి వారు 'నేటి న్యాయం' ప్రదర్శించారు. ఆ సందర్భములో ముప్పదేండ్లుగా అనేక నాటకసమాజములకు దర్శకత్వం వహించి, ఎన్నో పాత్రలు ధరించి పేరందిన శ్రీ కిరం చంద్రగుప్తగారిని, అప్పదురుబాలుర, సంగ పంచెలు, స్వర్ణ శారదా ప్రతిమ నిచ్చి సన్మానించారు.

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, ఏప్రిల్ 15

విజయవాడ రీజినల్ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు 14-4-65న అందజేసిన ఉత్పత్తిదారులనుండి కొనుగోలు చేయు టోకు ధరలు (ఒక క్వింటాల్ 100 కిలోగ్రాములు లేక 220½ పౌనులు)

ధాన్యం

		100 కి	75 కి.
నంబర్లు:	విజయవాడ	రు. 45 00	33 75
"	కాకినాడ		45 00
"	చిత్తూరు		—
అక్కుళ్లు:	విజయవాడ	39 00	29 25
"	తాడేపల్లిగూడెం	39 00	29 25
"	కాకినాడ		39 00
"	ఆముదాలవలస	39 00	29 25
సన్నకృష్ణకాటుకలు:			
	తాడేపల్లిగూడెం	41 00	30 75
సన్నాలు:	ఆముదాలవలస	41 00	30 75
మొలకొలుకులు:	నెల్లూరు	46 00	34 50

మిల్లు బియ్యం

నంబర్లు:	విజయవాడ	రు. 74 06
"	కాకినాడ	74 06
అక్కుళ్లు:	విజయవాడ	63 00
"	తాడేపల్లిగూడెం	63 00
"	కాకినాడ	63 00
"	ఆముదాలవలస	63 00
సన్నకృష్ణ కాటుకలు		
"	తాడేపల్లిగూడెం	67 76
నంబర్లు:	చిత్తూరు	79 67
సన్నాలు	ఆముదాలవలస	67 78
మొలకొలుకులు:	నెల్లూరు	74 06

వేరుశనగ

కాయలు	విజయవాడ	76 08
"	నంద్యాల	87 50
"	ఆదోని	93 50
"	విజయనగరం	—
పప్పు	విజయవాడ	128 75
"	నంద్యాల	118 75
"	ఆదోని	119 00
"	విజయనగరం	—
నూనె	విజయవాడ	237 10
"	నంద్యాల	225 00
"	ఆదోని	232 50
"	విజయనగరం	—

అపరాలు

కందులు	విజయవాడ	రు. 74 50
"	గుంటూరు	70 00
"	ఆముదాలవలస	66 00
మినుములు	విజయవాడ	58 00
	గుంటూరు	57 00
	ఆముదాలవలస	51 00
పెసలు	విజయవాడ	83 00
"	గుంటూరు	75 00
"	ఆముదాలవలస	76 00
శనగలు	విజయవాడ	110 00

జొన్నలు

అనంతపురం	తెల్లవి	—
నంద్యాల	పచ్చవి	52 50

బెల్లం

హిందుపురం:	మొదటిరకం	76 00
"	మూడవరకం	50 00
చిత్తూరు	మొదటిరకం	—
"	మూడవరకం	—

జీడి పప్పు

వేటపాలెం	అమెరికన్‌రకం	636 00
"	దేశవాళీ	600 00
"	బద్దలు	572 70
"	ముక్కలు	427 00

మిర్చి

శి2 ఒకటవ రకం	గుంటూరు	180 00
శి రెండు 2వ రకం	"	170 00
2 దర్ల రకం		—

నెయ్యి

	పల్నాడు	దేశవాళీ
గుంటూరులో	640 00	650 00

కొబ్బరి కాయలు

వెయ్యింటికి ధరలు)	కొత్తవి	పాతవి
విజయవాడ	240 00	305 00
రాజమండ్రి	215 00	280 00
పాలకొల్లు	215 00	280 00

పసుపు

దుగ్గిరాలలో	కొమ్ములు	రు. 102 50
"	కాస్సూధు	140 00
"	దుంపలు	75 00
కడపలో	కొమ్ములు	111 00
"	దుంపలు	73 00

జనపనార

విజయనగరం	మొదటిరకం	—
	రెండవరకం	78 00
	మూడవరకం	74 68
ఆముదాలవలసలో	మొదటిరకం	—
	రెండవరకం	80 00
	మూడవరకం	78 00

ఎన్. టి. సి. సమ్మెదారులపై బలప్రయోగం

ప్రభుత్వ బాధ్యతారహిత చర్యకు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ నిరసన

గుంటూరు, ఏప్రిల్ 14

గుంటూరు జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ యీ క్రింది ప్రకటన చేస్తున్నారు.

"27 రోజులుగా తమ న్యాయమైన కోర్కెల కోసం నేషనల్ టుబాకో కంపెనీ వివిధ బ్రాంచీల కార్మికులు 10 వేల మంది సమ్మె చేస్తున్నా, యజమానులు మొండివైఖరి అవలంబించి సమ్మె విచ్ఛిన్నానికి అనేకకుట్రలు సాగిస్తున్నారు యజమానులను మొండివైఖరి నుండి మరలించి కార్మికుల కోర్కెలను అంగీకరింపచేయవలసిన ప్రభుత్వం, పోలీసులను యజమానులకు అండగా పంపడం దారుణమైన విషయం.

ఒంగోలులో బాష్పవాయువు ప్రయోగం, లేమల్లెలో లాఠీచార్జీలు జరుపడమేగాక, యీ రోజు లేమల్లెలో 15 మంది స్త్రీ కార్మికులను ముగ్గురు పురుషులను అరెస్టు చేయడం చాలా అక్రమం. తమ హక్కులకై శాంతియుతంగా పోరాడే కార్మికులపై నిర్బంధ విధానాన్ని మాని యజమానులను కార్మికుల కోర్కెలు గుర్తించేలా తన అధికారాన్ని వినియోగించడం ప్రభుత్వం విధి.

మంగళగిరి యన్. టి. సి. లో 24 వ రోజు సమ్మె

మంగళగిరి ఏప్రిల్ 14

గుంటూరుజిల్లా మంగళగిరి నేషనల్ టుబాకో కంపెనీ కార్మికులు బోనసు, గ్రాట్యుటీ మొదలైన కోర్కెల సాధనకు జిల్లాలోని అన్ని బ్రాంచీలతోబాటు 24 రోజులుగా చేస్తున్న సమ్మె నేడుకూడ ప్రశాంతంగా జరుగుతున్నది.

సమ్మెను విచ్ఛిన్నంచేయటానికిమేనేజ్‌మెంటు పన్నిన మోసపు ఎత్తుగడలను కార్మికులు ధైర్యంగా ఎదుర్కొని సమ్మె చేస్తున్నారు.

మేనేజ్‌మెంటు తమ కోర్కెలను అంగీకరించువరకు సమ్మె కొనసాగించుతాము అనే దీక్షతో కార్మికులు పట్టుదలగా వున్నారు.

(వి. వి.)

విజయవాడలో రెండవరోజు కొనసాగింపు

విజయవాడ, ఏప్రిల్ 14

నేషనల్ టుబాకో శాఖల్లో గత 24 రోజులుగా కార్మికులు చేస్తున్న సమ్మెను బలపరుస్తూ విజయవాడ బ్రాంచిలో ఈవేళ రెండవరోజు సమ్మె కొనసాగుతూంది సమ్మెను విచ్ఛిన్నం చేయటానికి రామకృష్ణారెడ్డి ముఠా సమ్మెలో పాల్గొంటున్న కార్మికులపై దౌర్జన్యానికికూడ తలపడుతున్నది.

కంపెనీ మేనేజ్‌మెంటు పోలీసులు ఏకమై కొంతమంది కార్మికులను పోలీసు వ్యానులలో ఎక్కించుకొని కంపెనీలోనికి తీసుకెళ్ళటానికి ప్రయత్నించారు. అయినా సమ్మె చేస్తున్న కార్మికులు రెచ్చిపోక ప్రశాంతంగా సమ్మె చేస్తున్నారు.

విశాఖరేవు అభివృద్ధి పట్ల అశ్రద్ధ

కేటాయించిన సొమ్మును ఏమీ వినియోగించలేదని అంచనాల కమిటీ విమర్శ

న్యూఢిల్లీ ఏప్రిల్ 14

[illegible] రేవులో జరుగుతున్న [illegible] ధించి కేటాయించిన డబ్బు [illegible] అంచనాల కమిటీ యిచ్చిన నివేదికలో తన అసంతృప్తిని, ఆందోళనను తెలియచేసింది.

వీటికి సంబంధించిన పథకాలను అమలుపరచడంలో యెందుకు విఫలమౌతున్నారో విచారణచేయాలని యీ అంచనాల కమిటీ తన నివేదికలోసూచించింది. లోక్‌సభకు అందచేసిన యీ నివేదికలో మొదట ప్రణాళికలో 279.62 లక్షల రూపాయల ఖర్చుతో కొనసాగింపవలసిన ఆ పథకాలను రెండవ ప్రణాళికకు మార్చడం జరిగిందనీ, అలాగే రెండవ ప్రణాళికలో ఖర్చుచేయవలసిన 941.02 లక్షల రూపాయలలో 40 శాతమే ఖర్చుచేయడం జరిగిందనీ, మిగిలినఖర్చు తరువాత ప్రణాళికకు వదలి పెట్టడం జరిగిందనీ తెలియచేయబడినది.

మొదటి రెండవ ప్రణాళికాంతంలో కేటాయించిన పథకాలను నిర్మించి నట్లయితే ఎగుమతి సౌకర్యాలలో రేవులకు గణనీయమైన పాత్ర వుండేదని దేశ మారక ద్రవ్యం యెక్కువగా వుండి వుండేదని ఆ నివేదికలో తెలియ చేయబడింది.

సేతు సముద్రం రేవువిషయం ప్రస్తావిస్తూ దీనిపై పరిశీలన త్వరలో ముగించాలని దీని నిర్మాణం కొనసాగించదలిస్తే పని వెంటనే ప్రారంభించాలని ఆ నివేదికలో తెలియచేసారు.

విశాఖపట్నం రేవు నిర్మాణం ప్రస్తావిస్తూ సరుకులు దించడానికి నిర్మింపదలచిన స్థలాలను యీ సంవత్సరాంతానికి పూర్తి అయ్యేలాగా చూడవలయునని, విశాఖపట్నం రేవులోని రైల్వే సౌకర్యాల అభివృద్ధికి ఒక కమిటీని వేయాలని మరో సూచన చేసింది.

కర్నూలుజిల్లా మల్లారెడ్డి వేదనగర్ పంచాయతీ సమితి ఆధ్వర్యమున ఇటీవల కలుగొట్లపల్లిగ్రామంలో గ్రామసహాయ శిక్షణ శిబిర కేంద్రమును స్థానిక డెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ బైరెడ్డి రామకృష్ణారెడ్డిగారు ప్రారంభించారు సభకు సమితి అధ్యక్షులు శ్రీ వి యస్. వెంకటరెడ్డిగారు అధ్యక్షత వహించారు.

చిట్టివలస జూట్ కార్మిక నాయకులకు జామీను నిరాకరణ

విశాఖపట్నం, ఏప్రిల్ 14

ఈ నెల 5 వ తేదీన అరెస్టుచేసి జైల్లో నిర్బంధించిన 9 మంది చిట్టివలస జనపనార ఫ్యాక్టరీ కార్మికనాయకులకు నేడు సెషన్స్ కోర్టులో జామీను యివ్వడానికి నిరాకరించారు. అంతకుముందు వీరిని జామీనుపై విడుదల చేయాలని విశాఖపట్నం జుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేటు కోర్టులో పెట్టిన పిటీషన్ కూడా త్రోసివేయబడింది.

దీనిపై సెషన్సు కోర్టులో 12 వ తేదీన జామీను కోరుతూ, దరఖాస్తు పెడితే నేడు విచారణకు వచ్చింది. శ్రీ సూర్యనారాయణ శాస్త్రి శ్రీ డి వి. సత్యనారాయణమూర్తి కార్మికుల తరఫున వాదించారు ప్రభుత్వం తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటరు వాదించారు.

నాల్గవ తేదీన చిట్టివలసలో జూట్ మిల్లు వర్కర్సు యూనియన్ ఆధ్వర్యాన సమావేశం జరుగుతుండగా జాతీయ ట్రేడ్‌యూనియన్ నాయకత్వాన వున్న పోటీ కార్మికసంఘం తాలూకు మనుషులుసమావేశం భగ్నంచేయాలని వచ్చి దాడి జరిపారు. కార్మికసంఘ కార్యదర్శి శ్రీ జె వి కె వల్లభరావుసమావేశంలో మాట్లాడుతున్నారు. ఈ సందర్భాన్ని సాకుగా తీసుకొని 9 మంది కార్మిక నాయకులను పోలీసుల అరెస్టు చేసిన విషయం పాఠకులకు విదితమే.

(వి. వి.)

డిటెన్యూలు అచ్యుతరామారావు రామిరెడ్డి విడుదల

హైదరాబాద్, ఏప్రిల్ 14

దేశరక్షణ చట్టంక్రింద ప్రభుత్వం అరెస్టు చేసిన పోటీ కమ్యూనిస్టుపార్టీ సభ్యులు అచ్యుతరామరావు, రామిరెడ్డిగార్లను విడుదల చేసినట్లు తెలిసింది. వారు ప్రభుత్వానికి యిచ్చిన మెమొరాండంలో పోటీ కమ్యూనిస్టు పార్టీతో తెగతెంపులు చేసుకొన్నామని గూడా అన్నారు

పోటీపార్టీ డిటెన్యూ విచారణ వాయిదా

ఆంధ్ర హైకోర్టులో

హైదరాబాద్, ఏప్రిల్ 14

పోటీపార్టీ సభ్యుడు, డిటెన్యూగా వున్న శ్రీ యం. శ్రీనివాసరావుగారి హెబియస్ కార్పస్ పిటీషన్‌పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వేసవి సెలవుల అనంతరం విచారణ జరపాలని నిర్ణయించింది.

కాంగ్రెస్‌లో అభిప్రాయ భేదాలు తొలగించుకోవాలని

విజయలక్ష్మి పండిట్ విజ్ఞప్తి

డెహరాడూన్, ఏప్రిల్ 14

కాంగ్రెస్ నాయకులలో, కార్యకర్తలలో వున్న అభిప్రాయభేదాలను అంతం చేయడానికి ప్రయత్నించకపోతే ఆ సంస్థ వివాదకరమైన వాతావరణానికి గురికాగలదని హరిద్వారలో హర్-కి-పైర్ వద్ద నిన్న జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ అన్నారు, పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి విజయలక్ష్మీ పండిట్.

[illegible] కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యాన జరిగిన యీ బహిరంగసభలో ప్రసంగిస్తూ ప్రజాప్రతినిధులు సామాన్యవిషయాన్ని గురించి ఆలోచించడానికి బదులుగా తమ స్వప్రయోజనాలను గురించి ఆలోచిస్తున్నారని బ్యాలెట పెట్టివద్దనే ఓటరు బాధ్యత తీరిపోదని, ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేయడానికి ప్రతివారు పనిచేయాలని ఆమె అన్నారు.

ఎన్నికలముందు ఓటర్లకు వాగ్దానాలను చేసిన నాయకులు తమ వాగ్దానాలను నెరవేర్చుకోలేకపోతున్నారని, కనీసం నియోజకవరాలలోనైనా పర్యటించడం జరగడంలేదని ఆమె అన్నారు.

ఉన్నతోద్యోగులకు తమపదవులమీద ప్రేమకూడా లేకుండా పోతున్నదనీ, గత 17 ఏండ్లుగా పటిష్టమైన విద్యావిధానాన్ని అమలుపరచలేకపోయామనీ, అభివృద్ధికి, విద్య చాలా అవసరమనీ అన్నారు శ్రీమతి విజయలక్ష్మి పండిట్.

భారత టెలిఫోన్ పరిశ్రమ ప్రగతి

బెంగుళూరు, ఏప్రిల్ 14

1964-65 సంవత్సరంలో ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్ తయారు చేసిన సరకుల అమ్మకం 10 కోట్ల రూపాయలు దాటింది. ఈ సంవత్సరం యిక్కడ 155304 టెలిఫోనులు 233 లక్షల రూపాయల విలువ చేసే ప్రసార సామగ్రి తయారయ్యింది.

రక్షణశాఖకు సంబంధించిన సామగ్రిని కూడా యిక్కడ ఉత్పత్తి చేయడం జరిగింది రైల్వే విద్యుదీకరణ పథకానికి సంబంధించి గూడా కొంత సామగ్రి యీ పరిశ్రమలో ఉత్పత్తిచేయబడింది.

ఆ సంవత్సరమే 7.47 లక్షల విలువచేసే సామగ్రిని నేపాల్ [illegible], మలేషియా సూడాన్, సిలోన్ మొదలగు దేశాలకు ఉత్పత్తి చేశారు

భారత కమ్యూనిస్టు పార్టీ సమితి తీర్మానాలు

ప్రావ్దాలో ప్రచురణ

మాస్కో, ఏప్రిల్ 14

భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి యీ వారం ఢిల్లీలో సమావేశమై వియత్నాంలో అమెరికా దురాక్రమణ గురించి, కేరళలో రాష్ట్రపతిపాలనయేర్పాటుగురించి ఆమోదించిన తీర్మానాల సంక్షిప్త పాఠాలను సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక నేడు ప్రచురించింది

భారత్‌కు పశ్చిమ జర్మనీ ఆర్థిక సహాయం

బాన్ ఏప్రిల్ 14

తృతీయ ప్రణాళిక ఆఖరి సంవత్సరంలో భారత ప్రభుత్వానికి పశ్చిమజర్మనీ 300 లక్షల స్టెర్లింగ్‌లు యివ్వవలసి వుంది. ఈ సంవత్సరపు ఆర్థికాభివృద్ధికి పై మొత్తాన్ని పశ్చిమ జర్మనీ యిస్తుంది. వాషింగ్టన్‌లో భారత సహాయక సంస్థ జరిపిన సమావేశంలో రూర్కెలా ఉక్కు కర్మాగారానికి 83 లక్షల స్టెర్లింగ్‌లు పెట్టుబడి సహాయంగా 130 లక్షల స్టెర్లింగులు ఎగుమతులకు సంబంధించి 9 లక్షల స్టెర్లింగుల సహాయానికి భారతదేశం కోరి వుంది.

పాట్నాలో 'ఆర్య భట్ట' జయంతి

పాట్నా, ఏప్రిల్ 13

బీహార్ రిసెర్చి సొసైటీవారు జరుపుతున్న 'ఆర్యభట్ట జయంతి' ఆర్యభట్టుని సిద్ధాంతాల మీద పండిత బల్‌దేవ్ మిశ్రా వ్రాసిన వివేదనా గ్రంథం "ఆర్యభట్టీయం" వ్రాత ప్రతిని పరిచయం చేయడంతో నేడిక్కడ ఆరంభమయింది.

ఆర్యభట్టు క్రీ. శ. అయిదవ శతాబ్దికి చెందిన సుప్రసిద్ధ ఖగోళ శాస్త్రజ్ఞుడు. ఆయన సిద్ధాంతాలను వివరిస్తూ స్థానిక జయస్వాల్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన 75 ఏళ్ళ వృద్ధులు పండిత బల్‌దేవ్ మిశ్రా ఈ ఆర్యభట్టీయం వ్రాశారు.

సభకు బీహార్ డెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ ఎస్. వి. సోహోనీ అధ్యక్షత వహించారు. ఆయన కూడా ఒక సంస్కృత పండితుడు.

మాసాంతంలో మిగ్ ఫ్యాక్టరీల పరికరాల ఒప్పందంపై సంతకాలు

భారత ప్రభుత్వ ప్రతినిధి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

నాసిక్, కోరాపుట్, హైదరాబాద్‌లలో నిర్మించే మిగ్‌విమాన ఫ్యాక్టరీలకు అవసరమైన యంత్రాలు, మొదలయినవి సరఫరాచేసే విషయమైసోవియట్-భారత ప్రభుత్వాలమధ్య ఒప్పందంపై ఈ మాసాంతంలో సంతకాలు జరగనున్నవి.

భారతప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడీ విషయం యిక్కడ పత్రికలవారికి తెలియచేశారు.

ఈ ఒప్పందంపై సంతకాలు చేసేటందుకు రక్షణ ఉత్పత్తిశాఖ కార్యదర్శి శ్రీ శరంజ్ నాయకత్వాన భారత ప్రభుత్వ ప్రతినిధులు యీ నెల మూడో వారంలో మాస్కో బయలుదేరుతారు.

ఈ ఫ్యాక్టరీల స్థాపనకు నిర్ణయించిన మూడుచోట్లా సివిల్ నిర్మాణాల పని [illegible] సాగుతూ వుంది. అని ఆయన వెల్లడించారు.

బ్రిటిష్ ప్రధాని అమెరికా రాక

న్యూయార్కు, ఏప్రిల్ 14

బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ నేడు తెల్లవారుజామున యిక్కడకు వచ్చారు.

ఆయన ఐ. రా. స. ప్రధాన కార్యదర్శి యుథాంట్‌తోనూ, న్యూయార్క్ నగర ప్రముఖ బ్యాంకర్లతోనూ సమాలోచనలు జరుప తలపెట్టారు.

ఆయన రేపు జాన్సన్‌నుగూడా కలుసుకుంటారు.

విమానాశ్రయంలో తనను చూడవచ్చిన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, "ఈనాడు వియత్నాం కంటే ముఖ్యమైన చర్చనీయాంశం మరేముంటుంది? అమెరికా చైనా ఉత్తరవియత్నాం సంభాషణలకు ప్రభుత్వాలను ఒప్పించేటందుకే నేనూ యుథాంట్ గూడా ప్రయత్నిస్తున్నాం. ఏది యేమైనా వియత్నాంలో శాంతికి కీలకం అంతా పెకింగ్‌లోనే వుంది అని ఆయన అన్నారు.

భాషా చట్ట సవరణకు వ్యవధి నిర్ణయం

ప్రభుత్వం యింకా నిశ్చయించలేదని విద్యామంత్రి చాగ్లా సమాధానం

న్యూఢిల్లీ ఏప్రిల్ 14

ఢిల్లీలో జరిగిన ప్రెస్ క్లబ్ విందులో అడిగిన నెహ్రూ హామీలను అమలుపరచడానికి భాషా చట్టాన్ని సవరణ చేయడానికి ఎంతకాలం వ్యవధి తీసుకుంటుంది అన్న ప్రశ్నకు సమాధానంగా "యింతవరకు ప్రభుత్వం యేమీ నిశ్చయించలేదు" అనిఅన్నారు విద్యామంత్రి శ్రీ చాగ్లా

ప్రశ్న: యూనివర్సిటీ స్థాయిలో ఇంగ్లీషు బోధనా భాషగా వుండగా, హైయ్యర్ సెకండరీ స్థాయిలో ప్రాంతీయ భాషలలో బోధనాభాషగా ప్రవేశపెట్టడంవల్ల విద్యాస్థాయి పడిపోవడం జరగదా?

ఇలా విద్యాస్థాయి పడిపోవడం జరుగుతుందని చాగ్లా అంగీకరిస్తూ విద్యార్థులు హయ్యర్ సెకండరీ స్థాయిలో ప్రాంతీయ భాషలను బోధనా భాషలుగా వుండగా విశ్వవిద్యాలయానికి వచ్చినప్పుడు ఇంగ్లీషు [illegible] కష్టమని. [illegible] ఇంగ్లీషుభాషను [illegible] లోను, హయ్యర్ సెకండరీ [illegible] సంవత్సరంలోనూ నేర్పుతున్నారని శ్రీ చాగ్లా అన్నారు.

విశ్వవిద్యాలయాలలో కొంత కాలానికి ప్రాంతీయ భాషలు బోధనాభాషలుగా వుండగలవని అంతవరకు ఇంగ్లీషును ఉపయోగించడం జరుగుతుందని శ్రీ చాగ్లా అన్నారు.

ప్రాంతీయ భాషలు విశ్వవిద్యాలయాల స్థాయిలలో బోధనా భాషగా వుంటాయి గనుక సంధాన భాషగా ఒక భాష వుండాలన్న విషయాన్ని విస్మరించవగూడదని. ఆ సంధాన భాష ఇంగ్లీషు, హిందీ రెండూ వుండవచ్చునని, లేక హిందీ ఒక్కటే వుండవచ్చునని ఆయన అన్నారు.

రామపూర్ గోగ్రా గ్రామంలో అగ్నిప్రమాదం

మొరాదాబాద్, ఏప్రిల్ 14

ఇక్కడకు నాలుగుమైళ్ళ దూరంలో వున్న రామపూర్ గోగ్రా గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదానికి 4 గురు బిడ్డలు, ఒక స్త్రీ గురి అయ్యారు, వారి పరిస్థితి ప్రమాదంగా వుంది. 100 పూరి పాకలు దగ్ధం అయ్యాయి. 24 పశువులు ఈ మంటలో చిక్కుకొని చనిపోయాయి.

శ్రీ చిపుకుల లక్ష్మణ శాస్త్రి అధ్యక్షులుగా నెల్లూరు ఫిలిం ఫాన్సు అసోసియేషన్ శ్రీ దుర్గపాటి కుటుంబరావుగారిచే ఏప్రిల్ 4న ప్రారంభోత్సవం కావించె.

సవరణ

[16 వ తేదీ విశాలాంధ్రలో లేగుంటపాడు మాస్వాముల దౌర్జన్యానికి సంబంధించిన వార్తలో స్పష్ట వేమయ్యకు మారు శాసన సభ్యులు స్పష్ట వేమయ్య అనే పొరపాటున దొర్లింది. ఇందుకు చింతిస్తున్నాం—సం]

కామరాజ్ ప్రకటనపై లోక్‌సభలో సభా హక్కుల తీర్మానం

న్యూఢిల్లీ ఏప్రిల్ 14

అధికార భాషాచట్టం సవరణ బిల్లుపై ఇటీవల కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్ చేసిన ప్రకటన లోక్‌సభలో గందరగోళం కలిగించింది.

అధికార భాషాచట్ట సవరణ మంత్రి వర్గం [illegible] అంగీకరించిందని, దానికి సంబంధించిన బిల్లును ప్రస్తుత పార్లమెంటు సమావేశంలోనే ప్రవేశ పెడతారని శ్రీ కామరాజ్ ప్రకటనపై లోక్‌సభలో సభా హక్కుల తీర్మానం ప్రతిపాదింపబడింది.

ఈ తీర్మానాన్ని కొంతమంది ప్రతిపక్ష సభ్యులతో పాటు రామచంద్రభాగీ ప్రతిపాదించారు. ఈ తీర్మానాన్ని స్పీకర్ త్రోసిపుచ్చుతూ కామరాజ్ ప్రకటనపై సభా హక్కుల తీర్మానం ప్రతిపాదించాల్సిన అవసరం లేదన్నారు.

ఇద్దరు షెర్పాల మృతి

ధవళగిరి పర్వతారోహణ ప్రయత్నంలో

ఖాట్మండూ, ఏప్రిల్ 14

ధవళగిరి రెండవ శిఖరాన్ని అధిరోహించే ప్రయత్నం చేస్తున్న జపాన్ పర్వతారోహకుల జట్టువెంట సహాయకులుగా వున్న యిద్దరు షెర్పాలు మార్చి మూడో వారంలో చనిపోయారు, మరోయిద్దరు స్వల్పంగా గాయపడ్డారు.

జట్టు నాయకుడు హోషి [illegible] వాడా యీ ప్రమాదంలో చిక్కుకున్నారు.

పర్వతారోహకులు యీ జట్టు జరుపుతున్న ప్రయత్నంలో ఒక మజిలీలో నిర్మించుకున్న శిబిరంపై ఒక పెద్దమంచు దరియ విరిగిపడిన ఫలితంగా ఈ ప్రమాదం సంభవించింది.

ధవళగిరి (2) శిఖరం ఎత్తు 775' మీటర్లు ఇది నేపాల్ మధ్యభాగంలో వుంది.

వర్ధమాన దేశాలకు బ్రిటన్ సహాయ కార్యక్రమాలు

కలకత్తా, ఏప్రిల్ 13

వర్ధమాన దేశాలకు బ్రిటన్ అందచేస్తున్న సహాయ కార్యక్రమాలు, లేబర్ ప్రభుత్వం ఇటీవల ప్రతిపాదించిన బడ్జెట్ ప్రతిపాదనలవల్ల దెబ్బతినబోవని భారతదేశలోని బ్రిటిష్ హైకమిషనర్ జాన్ ఫ్రీమన్ నేడిక్కడ అన్నారు

నేటి ఉదయం ఇక్కడకు వచ్చిన బ్రిటిష్ హైకమిషనర్ జాన్ ఫ్రీమన్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, తానుకూడా జర్నలిస్టునేనన్నారు

సహాయ కార్యక్రమం ప్రత్యేకవిషయమని బడ్జెట్ మార్పులకు దానికి ఎట్టి సంబంధమూ లేదని ఆయన చెప్పారు.

భారత దేశానికి బ్రిటన్ అందజేస్తున్న సహాయంలో కోతవుండదని తెలిపారు.

గారగ్రామంలో కొట్లాట ఇద్దరి మరణం 12 మందికి గాయాలు

హైదరాబాద్, ఏప్రిల్ 14

శ్రీకాకుళం జిల్లా గార గ్రామంలో యిరు పక్షాలవారు కొట్టుకున్న ఫలితంగా యిద్దరు చనిపోయారని, 12 మంది గాయపడ్డారని తెలుస్తున్నది గాయపడినవారిని ఆస్పత్రిలో చేర్చారు

5 గురు పి. యస్. పి. సభ్యుల విడుదల

బెంగుళూరు, ఏప్రిల్ 14

దేశరక్షణచట్టంక్రింద అరెస్టుచేసిన బళ్ళారి పి. యస్. పి. శాఖ సభ్యులు 5 గురిని వెంటనే విడుదల చెయ్యవలసిందిగా మైసూర్ హైకోర్టు డివిజను బెంచి ఆదేశించింది. ఈ డివిజను బెంచిలో న్యాయమూర్తులు అహమ్మద్ ఆలీఖాన్, సోమనాథ్ అయ్యర్ వున్నారు వీరి అరెస్టులు న్యాయచట్ట వ్యతిరేకమైనవని గూడా బెంచీ తీర్పు యిచ్చింది.

దక్షిణాఫ్రికా డాక్టరు రాకపై లోక్ సభలో చర్చ

ప్రధాని శాస్త్రి ఆత్మసమర్థన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

దక్షిణాఫ్రికా దేశీయులను భారతదేశంలోకి అనుమతించరాదన్న విధానాన్ని ప్రభుత్వం అనుసరిస్తూన్నప్పటికీ, విజ్ఞానశాస్త్ర విషయాలలో అప్పుడప్పుడు ఈనిబంధనను సడలించవచ్చునని ప్రధాని శాస్త్రి నేడు లోక్‌సభలో ప్రకటించారు.

దక్షిణాఫ్రికాకు చెందిన ఒకానొక డాక్టరును భారతదేశంలోకి ఎందుకు అనుమతించారని ప్రశ్నిస్తూ శ్రీ రామ్‌సేవక్ యాదవ్, మరొక 11 మంది సభ్యులు ప్రతిపాదించిన సభాదృష్టికి తెచ్చే తీర్మానంపై జరిగిన చర్చలో ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రి జోక్యం కల్పించుకొంటూ పైవిధంగా పేర్కొన్నారు.

ఆ డాక్టరు జాత్యహంకార విధానానికివ్యతిరేకియా అన్న విషయం దర్యాప్తు జరిపారా అన్న ప్రశ్నకు ప్రధాని శాస్త్రి సమాధానమిస్తూ అలాంటి దేమీ జరిగినట్టు లేదన్నారు.

అల్జీరియా సభకు చైనా సమర్థన

జకార్తాలో చైనా రాయబారి ప్రసంగం

జకార్తా, ఏప్రిల్ 14

'అల్జీరియాలో జరుగనున్న ఆఫ్రో-ఆసియా దేశాల సంఘీభావ మహాసభ నిర్ణయాలకు మాదేశం విధిగా కట్టుబడి వుంటుంది' అని జకార్తాలో చైనా రాయబారి చుంగ్ మింగ్ నిన్న రాత్రి బాండుంగ్ సభ దశమ వార్షికోత్సవం సందర్భంగా ప్రసారం చేసిన ఒక రేడియో ప్రసంగంలో చెప్పారు.

ఇండొనేషియా మలేషియాలో తలపడటమూ ఐ. రా. స నుండి విరమించుకోవడమూ బాండుంగ్ సభ నీతికి అనుగుణమయిన చర్యలే అని ఆయన చెప్పారు

హిందూపూర్‌లో త్రిముఖ పోటీ

హైదరాబాద్, ఏప్రిల్ 14

అనంతపూర్‌జిల్లా హిందూపూర్ శాసనసభా నియోజకవర్గానికి వచ్చే నెల రెండవ తేదీ ఉపఎన్నిక జరుగుతుంది ముగ్గురు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. రాజారత్నం, తిప్పన్న (ఇండిపెండెంటు), కె సుబ్బారావు (కాంగ్రెస్).

భారత్‌కు అణ్వాయుధ దాడి నుండి రక్షణ హామీ

ఐరాస నుండి కావాలని శాస్త్రి అన్నారని విల్సన్

న్యూయార్కు, ఏప్రిల్ 14

సోవియట్ యూనియన్‌తో సహా ఐరాస భారతదేశానికి అణ్వాయుధ దాడినుండి హామీ గురించి ప్రధానిశాస్త్రి తనతో ప్రస్తావించారని బ్రిటిష్ ప్రధాని విల్సన్ నేడిక్కడ అన్నారు.

పత్రికా గోష్ఠిలో పాకిస్తాన్ విలేకరి ఒకరు అడిగిన ప్రశ్నకు విల్సన్ సమాధానం చెబుతూ ఆసియాలో భారత దేశం వంటి దేశాలకు చైనా జరిపిన అణుపాటవ పరీక్షల దృష్ట్యా అణుఆయుధ దాడినుండి రక్షణకు హామీ అవసరమని, అయితే ఈ విషయంలో తన కొక స్పష్టమయిన అభిప్రాయం లేదని అన్నారు.

పశ్చిమ దేశాలయొక్క లేక రష్యాయొక్క అణు ఛత్ర పథకాన్ని గురించి శాస్త్రి తనతో ప్రస్తావించలేదని అన్నారు.

భారతదేశంవంటి దేశాలకు ఈ హామీ ఎలా ఇవ్వాలనే వివరాలను గురించి బ్రిటన్ తన మిత్రులతోనూ, కామన్‌వెల్తు దేశాలతో యీ చర్చించుతున్నదని అన్నారు.

యుథాంట్‌తో సంప్రదింపులు జరిపిన అనంతరం విల్సన్ ఈ పత్రికా గోష్ఠి జరిపారు.

చైనా విషయంలో రష్యా భారతదేశానికి ఎటువంటి హామీని యిస్తుందనేది అనుమానాస్పదమని అన్నారు.

వియత్నాం విషయంలో చైనా, ఉత్తర వియత్నాంల అసహాయ వైఖరినిచూసి బ్రిటన్ నిరుత్సాహపడటం లేదని అన్నారు.

షరతులు లేకుండా సంప్రతింపులు జరపాలనే జాన్సన్ సూచన వియత్నాం విషయంలో ఇంతకాలంగావున్న ప్రతిష్టంభనను తొలగించిందని, చైనా - ఉత్తరవియత్నాంలు ఈ ప్రతిపాదనలపట్ల సహేతుక వైఖరిని అవలంబించవలసివుందని అన్నారు.

ఇండొనేషియా-మలేషియాలమధ్య చర్చలు ప్రారంభం అయ్యే అవకాశం వుందా? అని అడిగిన ప్రశ్నకు సమాధానం యిస్తూ, మలేషియా ఉనికిని ఇండొనేషియా గుర్తించితే అక్కడ సమస్యేలేదని అన్నారు.

ఆంధ్ర దేవాలయాల ఆదాయం

హైదరాబాద్ ఏప్రిల్ 14

గతమాసం తిరుమల - తిరుపతి దేవస్థానం ఆదాయం 21 లక్షల రూపాయలు, ఖర్చు 18 లక్షలు. ఈ విషయం దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ నారాయణ చెట్టియార్ తెలియచేసారు. గతమాసంలో ఆంధ్రలో వున్న యితర దేవాలయాల ఆదాయం సింహాచలం 1 7 లక్షలు అన్నవరం 1.6 లక్షలు. భద్రాచలం 16 వేలు, కనకదుర్గ [విజయవాడ] 42 వేలు, శ్రీశైలం 2.24 లక్షలు.

మధ్యప్రదేశ్ శాసన సభ్యుని ఆకస్మిక మరణం

బిలాస్‌పూర్, ఏప్రిల్ 15

మధ్యప్రదేశ్ శాసనసభ కాంగ్రెస్ సభ్యుడు ఠాకూర్ భువన్ భాస్కరసింగ్ నిన్న తన స్వగ్రామంలో ఆకస్మికంగా గుండెపోటువచ్చి చనిపోయారు. ఆయన వయస్సు 57 సం॥రాలు.

భారత్‌లో మలేషియా సైనికులకు శిక్షణ

ఇండొనేషియా ప్రజా సంఘాల నిరసన

జకార్తా, ఏప్రిల్ 14

ఇండొనేషియాతో ఘర్షణ పడుతున్న మలేషియాకు చెందిన సైనికులకు భారతదేశంలో శిక్షణ సదుపాయాలు కల్పించడం, ఇండొనేషియా పట్ల అమిత్ర చర్య అంటూ ఇండొనేషియాకు చెందిన కార్మిక, యువజన రైతు, మహిళా సంఘాలు భారత ప్రభుత్వానికి నిరసన తెలిపాయి.

ఈ నిరసన పత్రాలను ఆ సంస్థలు జకార్తాలోని భారత రాయబార కార్యాలయానికి అందజేశాయి

మలేషియా సైనికులకు భారతభూభాగంలో శిక్షణ సదుపాయాలు కల్పించడం, ఇండొనేషియా ఎడల అమిత్రచర్య మాత్రమే కాదు బాండుంగ్ సభ సూత్రాలకువిరుద్ధం, సామ్రాజ్యవాద ప్రతిఘటన ఉద్యమాన్ని దెబ్బ తీసే చర్య" అని ఆ పత్రాలలో చెప్పబడింది.

ఆఫ్రో-ఆసియా రాజ్యాల మహాసభకు కాంగో గైరుహాజరు

షోంబే ప్రకటన

లియోపాల్డ్‌విల్లీ, ఏప్రిల్ 14

అల్జీర్స్‌లో జరుగనున్న ఆఫ్రో-ఆసియా రాజ్యాల మహాసభకు కాంగో హాజరుకాదని షోంబే యీరోజు యిక్కడ అన్నారు.

కాంగో పరిష్కరించుకోవలసిన చాలా సమస్యలున్నవనీ, ఆసియాను గురించి వివరించవలసిన పనిలేదని ఆయన అన్నారు

భారత రాష్ట్రపతికి బ్రిటిష్‌రాణి విందు

లండన్, ఏప్రిల్ 14

భారత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణకూ ఆయన కుమారునికీ, బ్రిటిష్‌రాణి దంపతులు నేడు విండ్సర్ రాజభవనంలో విందు చేశారు.

నేత్ర చికిత్స చేయించుకోవడానికి యిక్కడకు వచ్చిన డాక్టర్ రాధాకృష్ణ ఆదివారంనాడు స్వదేశం తిరిగి వెళుతున్న సందర్భంగా ఆయన గౌరవార్థం యీ విందు జరిగింది.

టోంకిన్ సింధుశాఖ దీవిపై దాడులు

కంట్రోలు కమిషన్‌కు ఉత్తర వియత్నాం నిరసన

హాంగ్‌కాంగ్, ఏప్రిల్ 14

తమ ప్రాంతమైన టోంకిన్ సింధుశాఖలోని ఒక దీవిపై అమెరికన్ విమానాలు, యుద్ధ నౌకలు పదేపదే దాడులు చేస్తున్నాయని ఉత్తర వియత్నాం ప్రభుత్వం అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్‌కు నేడు ఒక నిరసన పత్రం అందించింది.

ఈ పత్రం కంట్రోల్ కమిషన్‌తో సంబంధాలు పెట్టుకుని వుంటున్న ఉత్తర వియత్నాం సైనికాధికారి లేఖరూపంలో వుంది.

"గత వారం రోజులుగా అమెరికన్లూ, వారి బంట్లు యీ దీవిపై అనేక సార్లు దాడులు జరిపారు ఒకేరోజున నాలుగుసార్లు దాడి చేశారు రాత్రులు గూడా దాడులు చేస్తున్నారు. వియత్నాం ప్రజా రిపబ్లిక్ సార్వభౌమాధిపత్యానికి యిది తీవ్రమైన సవాల్, వారు జరుపుతున్న యీ చర్యలు 1954 జెనీవా ఒప్పందానికి పూర్తిగావ్యతిరేకం" అని ఆయన యీ లేఖలో తెలియజేశారు

ఉత్తర వియత్నాంపై అమెరికా విమానాల నుండి కరపత్రాలు

సైగాన్, ఏప్రిల్ 14

ఉత్తర వియత్నాం నగరాలలో 6 అమెరికా విమానాలు మొదటిసారిగా కరపత్రాలను వేసినవి, అయితే ఉత్తర వియత్నాం రాడార్ కేంద్రాలమీద రెండు అమెరికన్ విమానాలు బాంబులు వేస్తూనే వున్నాయి.

4- యఫ్ 100-2 యఫ్ 10-1 ఎ విమానాలు ఉత్తర వియత్నాం నగరాలు డాంగ్, హాయ్ హనోయ్, హాతిన్‌లపై 30 లక్షల కరపత్రాలను వేశాయి ఈ కరపత్రాలు మూడు రకాలుగా వున్నాయి ఈ కరపత్రాలు వియత్నాం ప్రజల నుద్దేశించి వ్రాయబడివున్నాయి

వియత్నాం రాడార్ కేంద్రాలపై రెండవ రోజు బాంబులు

సైగాన్ ఏప్రిల్ 14

హనోయ్‌కి దక్షిణంగా 130 మైళ్ళ దూరంలోవున్న హాన్‌మాట్ దీవి కువాలోట్ తీరప్రాంత స్థావరంలోవున్న రెండు రాడార్ కేంద్రాలపై యీ రోజు దాడులు జరిగాయి నిన్న ఈ రెండు కేంద్రాలపై అమెరికా జెట్లు బాంబులు వేశాయి

జాన్సన్ తన ప్రత్యేక దూతగా నియమించిన హెన్రీకాబిట్ లాడ్జి పర్యటన కార్యక్రమంలో భారతదేశం కూడా ఉన్నదని అమెరికా విదేశాంగశాఖ ప్రకటించింది.

దియాన్ కేంద్రంలో హతుల సంఖ్య 300

హనోయ్ పత్రిక వెల్లడి

హాంకాంగ్, ఏప్రిల్ 14

ఏప్రిల్ 2 వ తేదీన దియాన్ సైనిక కేంద్రంపై వియత్‌కాంగ్ గెరిల్లాలు జరిపిన దాడిలో 300 మంది దక్షిణవియత్నాం సైనికులు మరణించారని హానోయ్ నుండి వెలువడే "వహన్‌దన్" పత్రిక తెలిపింది.

మార్చి 10 వ తేదీన ఒక అమెరికన్ అధికారి, మార్చి 13 న 7 గురు దక్షిణ కొరియా సైనికులు ఈ కేంద్రంలో ఆత్మహత్య చేసుకొన్నారని కూడా తెలిపింది.

అనేకమంది సైనికులు తమను ఉద్యోగాల నుండి విడుదల చేయవలసిందిగా గోల పెడుతున్నారు.

సిమెంటు చిల్లర అమ్మకం ధర హెచ్చింపు

టన్నుకు 84 పైసలుచొప్పున

హైదరాబాద్, ఏప్రిల్ 15

సిమెంటు చిల్లర అమ్మకం ధర రాష్ట్రంలోని అన్ని కేంద్రాలలోను 50 కె జి బస్తాకు 4 పైసలు లేదా టన్నుకు 85 పైసలు చొప్పున ఏప్రిల్ 1 వ తేదీనుంచి హెచ్చిస్తూ ప్రభుత్వం ఉత్తర్వు చేసింది మార్చి 31 వ తేదీ అర్ధ రాత్రి నుండి ఈ ధరలు అమలులోకి వస్తాయి.

ఉత్తర వియత్నాం సూచనల పట్ల అమెరికా విముఖత

న్యూయార్కు, ఏప్రిల్ 14

ఆగ్నేయాసియాలో శాంతి సాధనకు ఉత్తర వియత్నాం ప్రతిపాదించిన నాలుగు అంశాలు గల ప్రతిపాదనపట్ల అమెరికన్ వర్గాలు ఎటువంటి ఉత్సాహాన్ని ప్రదర్శించటం లేదు.

వియత్నాం విషయంలో అంతర్జాతీయ సమావేశం జరపడానికి హనోయ్ చేసిన 4 అంశాలు గల ప్రతిపాదనను అమెరికా అంగీకరించాలని ఉత్తర వియత్నాం కోరింది.

వియత్నాంనుండి అమెరికా తన సైన్యాలను ఉపసంహరించాలని హనోయ్‌ప్రభుత్వంకోరిన సంప్రదింపుల కది షరతుగా పెట్టలేదని పరిశీలకులు [illegible]

కలకత్తాలో 5 గురు నేపాల్ సభ్యుల దళం

కలకత్తా, ఏప్రిల్ 14

బాండుంగ్ మహాసభ దశమ వార్షికోత్సవానికి హాజరు కావడానికి ఖాట్మండునుండి జకార్తాకు పోతూవున్న 5 గురు నేపాల్ సభ్యులదళం యీరోజు ఒక ప్రత్యేక విమానంలో కలకత్తా చేరుకున్నది. ఈ దళానికి నేపాల్ యువరాజు బిరేంద్ర బీర్ విక్రమ సింగ్ నాయకత్వం వహిస్తున్నారు. డమ్ డమ్ విమానాశ్రయంలో కలకత్తాలోవున్న నేపాల్ కాన్సల్ జనరల్ ఆయనకు స్వాగతంచెప్పారు.

పుదుచ్చేరిలోని కరైకల్ సమీపంలో కొంగరివాణా దారులు సముద్రం అడగున దాచిన 2500 రిస్టువాచీలను కస్టమ్సు శాఖ వారు స్వాధీనం చేసుకున్నారు.

45 సంవత్సరాలుగా
ఖ్యాతి నొందినది
కృష్ణవేణి ఇంకు
వ్యాపార వివరాలకు, డిస్ట్రిబ్యూషన్ రైట్సుకు
నేషనల్ ప్రొడక్ట్సు సిండికేట్,
మద్రాసు-21.
SWASTIC

ప్రకటన

ఆంధ్రమెట్రిక్ పరీక్షకు 18-30 సంవత్సరముల మధ్య వయస్సుగల స్త్రీలకు ఉచిత శిక్షణ - ఢిల్లీ సెంట్రల్ సోషల్ వెల్ఫేర్ బోర్డువారి సహాయముతో ఏర్పాటు.

1960 సంవత్సరంలో నాల్గవఫారము చదివి మానివేసియుండిన, లేక 1962 సంవత్సరంలో మూడవఫారం చదివియుండినను, లేక రెండవ ఫారం ప్యాసైయున్నను లేక ప్రైవేటుగా చదివి మూడవఫారం స్టాండర్డు కలవారు, 18 నుండి 30 సం. రములలోపు వయస్సు కలిగియున్న అన్ని కులముల, మతముల స్త్రీలకు 1965 జూన్ 1 వ తేదీ మొదలు 1967 మార్చి వరకు ఉచిత భోజన వసతులతో ఆంధ్ర యూనివర్సిటీ మెట్రిక్ పరీక్షకు ఉచిత శిక్షణ, హిందూ స్త్రీ పునర్వివాహ సహాయక సంఘ యాజమాన్యమున యివ్వబడును. విధవాస్త్రీలు, అనాథ స్త్రీలు, భర్తచే విడువబడిన స్త్రీలకు ప్రాముఖ్యత యివ్వబడును. అభ్యర్థినులువారు, చదివిన పాఠశాల సర్టిఫికెట్లతో దరఖాస్తులు 1965 మే 15 తేదీలోపుగా ఈ క్రింది ఎడ్రస్‌కు పంపుకొనవలెను. ప్రయివేటు విద్యార్థినులకు 1-6-65 తేదీని ప్రవేశ పరీక్ష జరుపబడును.

A. S. Chetti,
సెక్రటరీ, హెచ్.ఎస్.పి.వి.ఎస్. సంఘం,
నర్సాపురం, ప. గోదావరిజిల్లా.

టెండరు ప్రకటన

Roc No 35/65 A. Dated 12-4-65

కృష్ణాజిల్లా విజయవాడ తాలూకా కంకిపాడు గ్రామ పంచాయతీలో యీ దిగువ తెల్పిన పనులు చేయుటకుగాను సీల్డు టెండర్లు ది 22-4 65 తేదీ సాయంత్రం 4 గంటల వరకు స్వీకరింపబడును మిగిలిన వివరములు యీ ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకోవచ్చును.

పని వివరములు

1. గొల్లపూడి వారిసెంటరు పక్కాసిమెంటు డ్రయిన్ కట్టుటకు ఎస్టిమేటు మొత్తం రు. 3000/- ధరావతు మొత్తం రు. 150/-
2. 1965-66 సం॥ ఆఫీసుకు కావలసిన స్టేషనరీ సప్లయి చేయుట, ధరావతు మొత్తం రు 15/-

(సం) ఎమ్ హెచ్ మూర్తిస్,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
గ్రామ పంచాయతీ ఆఫీసు. ది 12-4-65
కంకిపాడు,

బ్రిటిష్ విమాన ప్రమాదంలో 25 మంది దుర్మరణం

లండన్, ఏప్రిల్ 14

పారిస్‌నుండి జెర్సీకి ప్రయాణం చేస్తూన్న ఒక బ్రిటిష్ విమానం జెర్సీ వద్ద కూలడ వల్ల అందులోని 25 మంది దుర్మరణంపాలయారు. విమానంలో ఎయిర్ హోస్టెస్ ఒక్కతే ప్రాణాలతో మిగిలింది. ఆమె పరిస్థితి కూడా ప్రమాదకరంగా ఉంది. చనిపోయినవారిలో చిన్నపిల్లలు కొందరున్నారు.

భారత, రష్యాలమధ్య విమానయాన ఒప్పందం

మాస్కో, ఏప్రిల్ 14

ప్రస్తుతం రష్యా - భారత దేశాలమధ్య గల విమానాల రాకపోకల మార్గాలు గాక టెహరాన్‌మీదుగా కూడా భారత పౌర విమానాల రాకపోకలకు వీలుగా ఇరు దేశాలమధ్య కుదిరిన ఒప్పందంపై నేడిక్కడ సంతకాలు జరిగాయి.

ఒప్పందం కుదిరినా టెహరాన్ ద్వారా భారత విమానాలు సత్వరమే ప్రయాణం ప్రారంభించవని ఎయిర్ ఇండియా మేనేజరు శ్రీ బి. ఆర్. పాటిల్ అన్నారు.

ఢిల్లీ-మాస్కో-లండన్ సర్వీసు జయప్రదమయినదని ఆయన అన్నారు.

రోమన్ లిపిలో హిందీ భాషా బోధ

హిందీ అభిమానుల అభ్యంతరం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

అలీఘర్ విశ్వవిద్యాలయం రోమన్ లిపిలో హిందీని నేర్పేటందుకు చేసిన ఏర్పాట్లను గురించిన వాదోపవాదాలతో నేడు లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయం గడచిపోయింది.

హిందీని దేవనాగర లిపిలో నేర్పాలని రాజ్యాంగంలోవున్నదంటూ శ్రీ ప్రకాశ్‌వీర్ శాస్త్రి మొదలయిన వారు అలీఘర్ యూనివర్శిటీ అనుసరిస్తున్న పద్ధతికి అభ్యంతరం తెలిపారు. దక్షిణ దేశంనుంచి వచ్చిన కొందరు విద్యార్థులు హిందీని రోమన్ లిపిలో నేర్పవలసిందిగా కోరారనీ, విశ్వవిద్యాలయాధికార్లు ఆ విధంగా ఏర్పాట్లు చేశారనీ విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా వివరిస్తూ ఇలా అన్నారు.

"ఆ విధంగా చేయడం వలన హిందీ ప్రచారం అవుతూంది. కనక అలీఘర్ విశ్వవిద్యాలయం చర్యను ఖండించనక్కరలేదు"

స్పీకర్ హుకుమ్‌సింగ్ ఆశ్చర్యం కనబరచారు. హిందీ ప్రచారం కావాలని కోరేవారు అభాషను రోమనులిపితో నేర్చుకొంటున్నందుకు అభ్యంతరం చెప్పడమేమిటని ఆయన ప్రశ్నించారు.

'తమకు నిర్బంధంకాకపోయినా వారు హిందీ నేర్చుకొంటామంటున్నారు అందుకు సంతోషపడాలి' అన్నారు.

కేంద్రం ఇచ్చిన నిధులను విశ్వవిద్యాలయం ఉపయోగిస్తున్నదనీ, దేశమంతటా హిందీని దేవనాగరి లిపిలో బోధిస్తూంటే తద్విరుద్ధంగా బోధించడానికి వానిని వినియోగించరాదనీ శ్రీ హేమ్‌బారువా అన్నారు.

రోమన్‌లిపిలో హిందీ నేర్పడం సాధ్యం కాదని స్వామీ రామేశ్వరానంద అన్నారు.

అంతకు పూర్వం విద్యామంత్రి ప్రసంగిస్తూ బెనారస్ విశ్వవిద్యాలయం సవరణ బిల్లును పరిశీలిస్తున్న సెలక్టు కమిటీ విశ్వవిద్యాలయం పేరునుంచి 'హిందూ' పేరును తీసివేయడానికి నిర్ణయించే టట్లయితే అలీఘర్ ముస్లిం యూనివర్శిటీ చట్టాన్ని కూడా సవరింప చేసి దానినుంచి 'ముస్లిం' పదం తొలగింప చేస్తాను అన్నారు.

"హిందూ అన్న మాట తీసెయ్యాలనే నా వుద్దేశం. సెలక్టుకమిటీ, పార్లమెంటులో అధిక సభ్యుల అభిప్రాయం ప్రకారమే నేను వ్యవహరిస్తాను" అని అన్నారు.

రష్యాలో గోధుమ కొనుగోలు ధర పెంపుదల

మాస్కో, ఏప్రిల్ 14

ప్రభుత్వం కొనుగోలు చేసే గోధుమ ధరలను మే 1 వ తేదీ నుండి పెంచుతూ సోవియట్ రష్యా ప్రభుత్వం నేడొక ఉత్తర్వు జారీ చేసింది. సమిష్టి క్షేత్ర రైతులకు ప్రభుత్వక్షేత్ర పనివారికి ప్రోత్సాహం యిచ్చేందుకు ఈ నిర్ణయం చేసినట్లు 'టాస్' వార్తా సంస్థ ప్రకటించింది.

శ్రీ వీరేశలింగం జయంతి

[2 వ పేజీ తరువాయి]

దారు. ఆయన 'హయాంలో న్యాయవిక్రయం ఒక ప్రత్యేక పరిభాషలో జరిగేది. వాది పక్షమున ప్లీడరు "పేరినవారు 100వ ప్రకరణాన్ని చిత్తగించి న్యాయం ప్రసాదించాలి" అనీ, ప్రతివాది పక్షమున "ఆ ప్రకరణం పనికిరాదు, 150 వ ప్రకరణాన్ని చిత్తగించి న్యాయం దయచేయాలి" అనీ వాదనలు చేసేవారు ఆపైన ఒకరితర్వాత ఒకరు 160, 170, 180, 190, 200 అని ఉభయ పక్షాల ప్లీడర్లూ నూతన ప్రకరణాలను ఉదహరించేవారు. చివరకు పాట ఏదో ఒక సఖ్య వద్ద నిలిచిపోయేది. అందరికంటే ఎక్కువ పాటపాడిన ప్లీడరు ఆ రాత్రి డిస్ట్రిక్టు మునసబు యింటికెళ్ళి, ఆ ప్రకరణం యొక్క అర్థాన్ని కళ్ళకు కట్టినట్లు దీపం వెలుతురులో చూపేవాడు. మరునాడు తీర్పు ఆయన పక్షాన జరిగేది. ఈ కార్యక్రమ మంతటిలోను శ్రీరాములుగారికి ఆయన దగ్గర బంధువూ, ప్రభుత్వ పిడరూ అయిన చిత్రపు కామరాజుగారు సహాయపడేవారు. అన్ని దావాలను సాక్ష్యాలను ఒకేసారిచదివితీర్పులు వ్రాయడం దుర్భరంగా ఉండటంచేత, శ్రీరాములుగారు తాను స్వయంగా కొన్ని తీర్పులు వ్రాసి, మరి కొన్నిటిపై కామరాజుగారిచేత చిత్తుతీర్పులు వ్రాయించేవారు. తర్వాత ఆ చిత్తు ప్రతులకు తాను సాపుగా వ్రాసుకునే వారు.

ఈ దుర్నయాన్ని తుద ముట్టించేటందుకు "వివేక వర్ధని" దీక్ష పూనింది. సాక్ష్యాధారం కొరకు అన్వేషణ ప్రారంభించింది. డిస్ట్రిక్టు మునసబు అన్యాయాలకు గురియైన కొందరు పౌరులు, వారి తరపున పని చేసే కొందరు న్యాయవాదులు ప్రత్యక్షంగా సాక్ష్యమిచ్చేందుకు భయపడేవారు. అయితే, యిద్దరు న్యాయవాదులు మాత్రం, తాము లంచమిచ్చినట్లు ప్రత్యక్షంగా చెప్పకపోయినా సమయం వచ్చినప్పుడు సాక్ష్యమిస్తామని వాగ్దానం చేశారు. వెంటనే వారిద్దరూ, వీరేశలింగం పంతులుగారూ కలిసి మునసబు లంచాలు తీసుకొంటున్నట్లు అర్థం వచ్చే ఒక సంయుక్త ప్రకటన తయారు చేశారు. కాని మరునాడు న్యాయవాదులిద్దరూ దానిపై సంతకాలు చేయడానికిసందేహించి, మొగం చాటువేయసాగారు. పంతులుగారిది గ్రహించి, వారిద్దరి సంతకాలు లేకుండానే "వివేక వర్ధని"లో తానొక ప్రకటన చేయబోతున్నట్లూ, అందులో వారిద్దరిపేర్లూ ఉదహరించబోతున్నట్లు తెలియజేశారు. వెంటనే ఆ న్యాయవాదులిద్దరూ వచ్చి, తాము వాగ్దానం చేసిన ప్రకటనను స్వయంగా వ్రాసి యిచ్చారు. అది "వివేకవర్ధని"లో ప్రకటించబడింది.

అయినా, శ్రీరాములుగారి లంచాల వేట యథాప్రకారంగానే సాగిపోతూంది.

లంచగొండి ఆత్మహత్య

ఒకనాడు చిత్రపుకామరాజుగారు శ్రీరాములుగారి కొరకు వ్రాసిన ఒక చిత్తుతీర్పు తాలూకు కాగితాలు సాపు వ్రాయబడిన తర్వాత చించివేయబడి, వారి యింటి కెదురుగానున్న ఒక పాడుదొడ్లో పారవేయబడ్డాయి వీధులు ఊడిచే ఒక పనికత్తె ద్వారా పంతులుగారు వాటన్నిటినీ తెప్పించి అతికించగా, అదొక పూర్తి తీర్పు అయింది. దాని ఆధారంతో, ఆ దావాను పోగొట్టుకొన్న మహమ్మదీయునిచేత పంతులుగారు జిల్లా జడ్జికోర్టులో అప్పీలు వేయించారు. ఈ సంగతి తెలియగానే తాంత్రికుడైన కామరాజుగారు ఆ మహమ్మదీయుని రహస్యంగా తన యింటికి రప్పించి, దావా మొత్తం కంటే రెట్టింపుధనమిచ్చి, తీర్పు ముక్కలను చింపి వేయించారు. ఇతరుల మోసంవల్ల తాను అప్పీలు చేసినట్లు ఆమహమ్మదీయునిచేత కాగితం వ్రాయించారు.

కాని ఈలోగా వీరేశలింగం పంతులుగారు తనవద్దనున్నమరోమూడు నాలుగు తీర్పులముక్కలను అతికి పూర్తి చేశారు. వాటి ఆధారంతో పంతులుగారి ప్రోత్సాహం మీద పై దావాలో సాక్షి ఐన మిర్తిపాటి రామయ్యగారు జిల్లా జడ్జీ కోర్టులో ఫిర్యాదు దాఖలు చేశారు. తనవద్ద ఆ మహమ్మదీయుని తీర్పులో సగం ముక్క ఉన్నదనికూడా ఆయన పేర్కొన్నారు. ఇది తెలిసి, పంతులుగారి వద్దనున్న కాగితపు ముక్కలన్నీ తనకిచ్చివేస్తే రు 5000 యిస్తానని చిత్రపు కామరాజుగారు పంతులుగారికి కబురు చేశారు. కాని, లంచగొండి తనాన్ని రూపు మాపేందుకు కంకణం కట్టుకున్న పంతులుగారు కామరాజుగారి కోర్కెను తిరస్కార భావంతో నిరాకరించారు.

ఈలోగా జిల్లా జడ్జీ కోర్టులో శిరస్తాదారు, రికార్డు కీపరు కలిసి మిర్తిపాటి రామయ్యగారు దాఖలుచేసిన తీర్పుముక్కలన్నిటినీ కైంకర్యం చేసి యితర ముక్కలను వాటి స్థానంలో ఉంచారు. దీనితో, అన్ని ముక్కలూ పోయాయని ప్రతికక్షులు సంతోషించారు. కాని పంతులుగారివద్ద మరొకతీర్పు మిగిలియుందని ఎవరికీ తెలియదు. మిర్తిపాటి రామయ్యగారి ఫిర్యాదు విచారణకు వచ్చినప్పుడు పంతులుగారు తన జేబులోనున్న యీ ఆఖరు తీర్పును జేబులోనుంచి తీసి జిల్లా జడ్జికి యివ్వడంతో, కామరాజుగారి మీద పిడుగుపడ్డట్టయింది. జడ్జీ యీ చిత్తు తీర్పును, సాపు తీర్పును దగ్గర పెట్టుకొని, కామరాజుగారిని నేరస్తునిగా నిర్ణయించారు. "రేపటి దినం నిన్ను దండ విధాయివద్దకు పంపెదను," అని చెప్పారు. శిరస్తాదారును, రికార్డు కీపరును వారి వారి ఉద్యోగాలనుంచి డిస్మిసుచేశారు.

కామరాజుగారు యీ అవమానాన్ని భరించలేక, ఆ రాత్రే ఆత్మహత్య చేసుకున్నారు.

దీనితో, లంచాలు పుచ్చుకొనే అధికార్లు భయకంపితులయారు. అయినా, కొన్ని ఉదంతాలు పంతులుగారి దృష్టికి వస్తూనే ఉండేవి. ఒకసారి రాజమహేంద్రవరానికి జిల్లా మున్సబుగా నియమింపబడిన ఒక వ్యక్తి లంచాలకు బాగా అలవాటు పడ్డాడు. అతని చర్యలను "హాస్య సంజీవని" ప్రహసనాల రూపంలో బహిరంగపరచింది. "వివేక వర్ధని" అతనిమీద తీవ్రమైన దాడి ప్రారంభించింది. ఆ మున్సబు యీ ధాటికి తాళలేక, రాజమహేంద్రవరంనుంచి మరొకచోటికి ట్రాన్స్‌ఫర్ చెయించుకొన్నాడు. అయ్మారి లక్ష్మీనరసింహం అనే మరొక లంచగొండి మున్సబు "వివేక వర్ధని" పత్రికను గడకు కట్టి తగలబెట్టిస్తానని తన సేవకులచేత బెదిరించాడు. దానిమీద "వివేకవర్ధని" ప్రచురణకర్త అయనమీద మాననష్టం దావా వేయడానికి నోటీసు యివ్వగా, లక్ష్మీనరసింహం లిఖితపూర్వకంగా క్షమార్పణపత్రం పంపుకున్నాడు

నేటి పరిస్థితి

దాదాపు 80 సంవత్సరాలనాటి పరిస్థితుల్లో వీరేశలింగ పంతులుగారు సాంఘిక దుర్నీతినీ దుర్నయాలనూ ఎదుర్కొంటూ చేసిన కృషి, ఆ కృషివల్ల కలిగిన మేలు క్లుప్తంగా పైన తెలియజేశాను. అనాడు మనం స్వతంత్రులం కాము. ఎన్నికలుగాని, శాసనసభలుగాని లేవు. విద్యాలయాలు బహుస్వల్పం. ప్రజాసంఘాలు, ప్రజా రాజకీయ పార్టీలు శూన్యం. దేశభాషల్లో పత్రికలు మృగ్యం ఇట్టి అననుకూలపరిస్థితుల్లో వీరేశలింగం పంతులుగారు "వివేక వర్ధని" 'హాస్య సంజీవని' వంటి పత్రికల ద్వారా ఆంధ్ర దేశంలో ఒక సాంఘిక విప్లవాన్నే తీసుకొచ్చారని చెప్పవచ్చు.

నేడు మనం స్వతంత్రులం. వయోజన ఓటింగుద్వారా ఎన్నుకోబడే శాసనసభలు, పార్లమెంటు మనకున్నాయి. లక్షల ప్రతుల్లో దిన పత్రికలు, వారపత్రికలు, పక్షపత్రికలు ప్రచురింపబడుతున్నాయి ఉన్నత ఆశయాలుగల ప్రజా సంఘాలు మనకున్నాయి. ప్రజల్లో పలుకుబడిగల రాజకీయ పార్టీలూ ఉన్నాయి వీరేశలింగంగారి కృషిఫలితంగానూ, ప్రజల్లోవృద్ధిచెందినచైతన్యం వల్లా బాల్యవివాహాలు, కన్యాశుల్కం, సాని మేళాలవంటి దురాచారాలు, దుర్నయాలు నిర్మూలింపబడ్డాయి. అయినా, కనీవినీ యెరుగని స్థాయిలో చిత్రవిచిత్రమైన రూపాల్లో ఒళ్ళు జలదరించే పద్ధతుల్లో సాంఘిక దుర్నీతి యీనాడు దేశంలో తాండవిస్తోంది. లంచగొండితనం, ఆశ్రిత పక్షపాతం, బంధుప్రీతి ప్రభుత్వ ప్రోత్సాహంతో ప్రజా జీవితాన్ని కలుషితంచేస్తున్నాయి. బాల్య వివాహాలు, కన్యాశుల్కం నిర్మూలనమైనప్పటికీ వరకట్న పిశాచం లక్షల కుటుంబాల్ని బలిగొంటూంది. భోగం మేళాలు అదృశ్యమైనా 'లాడ్జీ'లలోను "హోటళ్ళ"లోను వ్యభిచారం అడ్డూ అపూ లేకుండా సాగిపోతూంది. ప్రజల్లో విశేష పలుకుబడి గల ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు, పత్రికలు ఎన్నో ఉన్నప్పటికీ, ప్రజల్లో విద్యాభివృద్ధి చైతన్యం ఎన్నోరెట్లు పెరిగినప్పటికీ, రాజకీయంగా ప్రజలెన్నో విజయాలు సాధించినప్పటికీ, సాంఘిక దుర్నీతి యీనాడింత జుగుప్సాకరంగా ఎందుకు వ్యాపించినట్లు? రాష్ట్ర శాసనసభల్లో, పార్లమెంటులో, బహిరంగసభల్లో ఉపన్యాసాలు, ఖండనలు, తీర్మానాలు ఎన్నో జరుగుతున్నాయి. ఆఫీసర్లలో కొందరు అరెస్టుచేయబడుతున్నారు. మంత్రులు సైతం కొందరు రాజీనామా యీయవలసివస్తోంది. అయినప్పటికీ, యీ సాంఘిక దుర్నయాలెందుకింత ముమ్మరంగా చెలరేగుతున్నాయి? "వివేకవర్ధని," 'హాస్య సంజీవని' లాంటిపత్రికలు యీనాడుమన కెందుకు లేవు? ఈ ప్రశ్నలకు సమాధానమియవలసిన బాధ్యత మనందరిమీద ఉంది, ముఖ్యంగా ప్రజాసంఘాల కార్యకర్తలమీద, ప్రజల్లో చైతన్యం కలిగించే రాజకీయ పార్టీలమీద, సమాజాభివృద్ధినికోరే అందరిమీద ఉంది.

80 సంవత్సరాల క్రిందట సాంఘిక దుర్నీతి నెదుర్కొనేందుకు పత్రికలను సాధనాలుగా తీసుకొని, ప్రతిపక్షులపై గణనీయమైన విజయాలు సాధించి యుగపురుషుడుగా కీర్తినొందిన వీరేశలింగంపంతులుగారి ఉద్యమాన్ని నేటి పరిస్థితుల్లో మరింత ముందుకు తీసుకుపోయేందుకు మార్గాలు అన్వేషిద్దాం.

చేనేత పనివారికై కేంద్రబ్యాంకు ఆలోచన

రిజర్వుబ్యాంకు లేదని సహకార మంత్రి

తిరుపతి, ఏప్రిల్ 14

గడచిన ఆదివారంనాడు ఇక్కడ చేనేత వారోత్సవాన్ని ప్రారంభిస్తూ రాష్ట్ర సహకార మంత్రి శ్రీ టి రామస్వామి రాష్ట్ర ప్రభుత్వం చేనేత పారిశ్రామికులకు ఆర్థికసహాయం ఇచ్చేటందుకు కేంద్ర బ్యాంకి ప్రారంభించాలని తలచిందనీ కాని రిజర్వుబ్యాంకు ఆఅభిప్రాయాన్ని అంగీకరించలేదనీ అన్నారు.

రిజర్వు బ్యాంకు సాయంలేనిదే కేంద్ర బ్యాంకు నారంభించడం జరిగేదని కాదన్నారు.

లేగుంటపాడు కమ్యూనిస్టులపై తప్పుడు ఆరోపణలు

పాక్ అనుకూల నినాదాల వార్తపై సర్పంచ్ ఖండన

లేగుంటపాడు, ఏప్రిల్ 14

నెల్లూరుజిల్లా లేగుంటపాడు ఘటనలపై భూస్వాములూ, వారి కొమ్ముకాసే కొన్ని పత్రికలూ అల్లిన కాకమ్మకథలను, ఖండిస్తూ కమ్యూనిస్టు నాయకుడు గ్రామ పంచాయతీ సర్పంచ్ అయిన శ్రీ గునుపాటి రామచంద్రా రెడ్డిగారు ఒక ప్రకటన చేశారు.

వారి ప్రకటనలో యిలావుంది:

"నెల్లూరు జిల్లా కోవూరు తాలూకా లేగుంట పాడు గ్రామంలో ఏప్రిల్ 10 వ తేదీ రాత్రి కమ్యూనిస్టులు దాడి చేసి దౌర్జన్యం జరిపినట్లు అనాటి రాత్రి జరిగిన దాడిలో పాక్ అనుకూల నినాదాలు ఇచ్చినట్లు ఆంధ్ర పత్రికలో బానర్ హెడ్‌లైన్ పెట్టి ప్రకటించారు. ఇది పచ్చి అబద్ధము.

తిరుణాళ్ళ సందర్భంలో జరిగిన ఘర్షణను ఆధారం చేసుకొని పోలీసులూ భూస్వాములూ కుమ్మక్కై ఒక పక్షానికి చెందిన వారినే అరెస్టు చేయడం, తర్వాత భూస్వాములు, వారి రౌడీలు స్వైర విహారం చేసి బరిసెలు, కర్రలు, రాళ్ళతో దాడిచేసి కొట్టి తిట్టి భయంకర పరిస్థితి కల్పించిన విషయం యావత్తు 'విశాలాంధ్ర' పాఠకులకు విదితమే.

ముస్లింలు పాక్ నినాదాలిచ్చారని వ్రాస్తే ప్రభుత్వం తీవ్రచర్య తీసుకొంటుందనే వుద్దేశ్యంతో మాగ్రామ భూస్వాములు తమ చెప్పు చేతలలోని 'ఆంధ్రపత్రిక' విలేకరిద్వారా ఈ తప్పుడువార్తను ప్రచురింపచేశారు. ఈ వార్త చూసిన అనేకమంది పాకిస్తాన్‌కూ, లేగుంటపాడు కమ్యూనిస్టులకూ సంబంధ మేమటని ఆశ్చర్యపోయినారు. 14 తేదీ పుదయానికల్లా మరో విచిత్రం జరిగినది. లేగుంటపాడులో గోడలన్నీ బొగ్గుతో 'పాకిస్తాన్ జిందాబాద్' అని వ్రాయబడివున్నవి, రాత్రిపూట భూస్వాముల గ్రూపుకు చెందిన దేవరం బ్రహ్మారెడ్డి, శివారెడ్డి శేషరెడ్డి వీటిని వ్రాశారని చూసినవారు చెపుతున్నారు. అందువలన ఈ కుట్రదారులపై తగుచర్య తీసుకొనవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుచున్నాను"

పారిశ్రామిక ట్రిబ్యునళ్లు

(1 వ కాలం తరువాయి)

చట్టాలు సక్రమంగా అమలు జరగడం లేదని సభ్యులు చేసిన విమర్శను ప్రస్తావిస్తూ ప్రస్తుత పరిస్థితి తమ మంత్రిత్వ శాఖకు కూడా సంతృప్తికరంగా లేదని ఆయన అన్నారు.

ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలలో పరిస్థితులను పరిశీలించేందుకు ఒక కమిటీని వేయాలన్న శ్రీ ఎ. పి. శర్మ, సూచనను పరిశీలిస్తామని, అలాగే పంచదార పరిశ్రమలో రెండవ వేతనాల సంఘాన్ని నియమించే సూచనను పరిశీలిస్తామని శ్రీ సంజీవయ్య అన్నారు. యాజకుల పరిశ్రమకు సంబంధించినంత వరకు రాష్ట్రాల ద్వియో వేతనాల ఉపసంఘాలను నియమించే అవకాశాలను గురించి పరిశీలించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలకు శ్రీ సంజీవయ్య విజ్ఞప్తి చేశారు.

గోరఖ్‌పూర్‌లో లేబరు డిపోను మూసివేయాలని కార్మికమంత్రిత్వశాఖనిర్ణయించిందనే రనే వార్తను ఆయన నిరాకరించారు. అయితే అక్కడ కొన్ని అభిప్రాయభేదాలు వచ్చినవని. త్వరలో తాను ఆ ప్రదేశాన్ని సందర్శింపనున్నానని. ఉత్తర ప్రదేశ్ కార్మిక మంత్రి కూడా అక్కడకు రానున్నారని శ్రీ సంజీవయ్య చెప్పారు.

కనీస వేతనాల సమస్య

కనీసవేతనాలను గురించి ప్రస్తావిస్తూ ఏ పరిస్థితులోనూ రోజుకు రూపాయి కూలికి తక్కువ లేకుండావుండే విధంగా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాలను కోరామని ఆయన అన్నారు. ప్రత్యేకంగా వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలను నిర్ణయించి, అమలు జరిపే విషయంలో పలు రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు గైకొంటున్నాయని, బీహార్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒరిస్సా, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల్లో కనీస వేతనాల చట్టాన్ని అమలు పరచేందుకు ప్రత్యేక అధికారులను నియమించటం జరిగిందని ఆయన చెప్పారు. కనీస వేతనాల చట్టాన్ని అమలుపరచేందుకు 20 మంది ఇనస్పెక్టర్లను నియమించటానికి ఆంధ్రప్రభుత్వం అనుమతించిందని ఆయన అన్నారు.

కార్మికుల సహనానికి ప్రశంస

వర్తమాన సంవత్సరంలో కార్మికవర్గం ఎంతో నిగ్రహంతో ప్రవర్తించిందని కార్మిక మంత్రి ప్రశంసించారు. ప్రత్యేకంగా ఇటీవల భాషా సమస్యపై అల్లరు జరిగిన సమయంలో కార్మికులు ఎంతో సహనంతో వ్యవహరించారని ఆయన అన్నారు.

అధిక ధరలు, తత్ఫలితంగా కార్మికులు జీవనస్థాయిపడిపోవటం మొదలైనపరిస్థితులను, తమ బాధలను కార్మికులు వెల్లడించక తప్పదని, అయినప్పటికీ కార్మికులు ఎన్నో బాధలకోర్చి ప్రశంసాపాత్రమైన ఓర్పు, సహనాలను ప్రదర్శించారని ఆయన అన్నారు.

పారిశ్రామిక సంబంధాల యంత్రాంగంలో కూడా మెరుగుదల కన్పడుతున్నదని. 1963లో 25 శాతం వివాదాలు మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించబడగా 1964లో 28.4 శాతం వివాదాలు ఐచ్ఛికంగా మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరింపబడినాయని శ్రీ సంజీవయ్య తెల్పారు.

భాగస్వాముల కార్మిక సంక్షేమనిధిని స్వయంపాలిత సంస్థగా మార్చేందుకు అవసరమైన బిల్లును ప్రవేశపెట్టగలమని ఆయన అన్నారు

పరిశ్రమల నిర్వహణాకోకార్మికులకు ప్రాతి

(మిగతా 5 వ కాలంలో)

(6 వ కాలం తరువాయి)

నిధ్యాన్ని కల్పిస్తూ ఏర్పాటు చేయబడిన సంయుక్త నిర్వహణా సమితుల కార్యకలాపాలు సంతృప్తికరగా లేవని ఆయనఅన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ రంగంలో 36, ప్రైవేటు రంగంలో 61. అలాంటి సంయుక్త సమితులు కలవని ఆయన తెల్పారు.

దేశంలో నిరుద్యోగం పెరగటం పట్ల కార్మికమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు.

తూర్పు పాకిస్తాన్ నుండి వచ్చిన కాందిశీకులకొరకు మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్, అస్సాం, త్రిపురలలో ఎంప్లాయిమెంటు ఎక్ఛేంజి ఆఫీసులు నెలకొల్పి ఉద్యోగ సదుపాయాలు కల్పించటం జరిగిందనిఆయనఅన్నారు.

తూర్పు ఆఫ్రికా దేశాలనుండి తిరిగి వచ్చి భారతీయులకుకూడా ఉద్యోగ సదుపాయాలు కల్పించేందుకు తగు చర్యలు గైకొనబడుతున్నాయని, ఉద్యోగాలు యిచ్చే విషయంలో బర్మానుండి వచ్చేవారికి అధిక ప్రాముఖ్యత నివ్వాలనే విషయాన్ని హోంమంత్రిత్వశాఖ పరిశీలిస్తున్నదని అయిన అన్నారు.

విద్యుచ్ఛక్తి, కాగితపు రోడ్ ట్రాన్సుపోర్టు చేనేత పరిశ్రమలకు వేతనాల ఉపసంఘాలు నియమించే విషయం పరిశీలనలో ఉన్నదని ఆయన తెల్పారు.

తంజావూర్ లోని ఒక కాలువలో ఇద్దరు దాదులు మునిగి చనిపోయారు.

బర్మాకు సులేఖా సిరా ఎగుమతి

ఎగుమతులను ఎక్కువ చేయాలని భారత ప్రభుత్వం తీసుకున్న వైఖరికి అనుగుణంగా సులేఖావర్క్స్ లిమిటెడ్ విదేశాలకుతమసిరాను ఎగుమతి చేయడానికి కృతనిశ్చయంతో కృషి చేస్తూంది గత సంవత్సరం సింగపూర్, కాబూల్‌లకు ఫౌంటెన్ పెన్ సిరాను ఎగుమతి చేసింది, ఇటీవల 1200 సీసాల (51.8 టన్నుల) సిరాను బర్మాప్రభుత్వానికి ఎగుమతి చేసింది. బర్మాకు మొత్తం 3000 సీసాలు ఎగుమతి చేయవలసిఉంది. ఇది భారతప్రభుత్వ ప్రమాణాలకు అనుగుణ్యమైనది.

ప్రపంచ వ్యాప్తంగా బర్మా ప్రభుత్వం పిలిచిన టెండర్లకు ఇంగ్లండు, అమెరికా, పశ్చిమజర్మనీ, చైనాతో సహా కొన్ని కమ్యూనిస్టు దేశాలు ఈ టెండర్లలో పోటీ పడ్డాయి. సులేఖాతో సహా మిగిలిన వారందరూ తమసిరా నమూనాలు పంపారు. ఫలితంగా సులేఖా వర్క్స్ లిమిటెడ్ వారు 3000 సీసాలు-అంటే, బర్మాకు కావలసిన దానిలో ఎక్కువ భాగం-ఎగుమతి అవకాశాన్ని పొందగల్గారు.

ఎగుమతి వ్యాపారాభివృద్ధిలో ఇదొక ముందడుగు అంతేకాదు అదిజాతీయాభివృద్ధికిది ఎంతో చేయూత.

మంచి మార్కులకు

"శ్రీ గిరిజా గైడ్"

4 వ తరగతి రు. 1-25

ఇందులో అన్ని సబ్జక్టులు ఉంటాయి.

కోరింత దగ్గు అనే కక్కాయ దగ్గుకు

స్టాకువారి కొంగ మార్కు మందు ప్రాణదానమిచ్చును. పిల్లలను సంభవించు కోరింత దగ్గుకు నిరపాయకరమైన మందు. 8 అమావాస్యలు పోవలయునని యేమారవద్దు. 8 రోజులలో తప్పక గుణమిచ్చును. ఆంధ్రలో అన్ని మందుల షాపులలో దొరకును.

జి. ఎస్. స్టియర్స్ & కో., మద్రాసు-1.

ఆంధ్రప్రదేశ్‌కు సోల్ డిస్ట్రిబ్యూటర్లు

సిటీ ఫార్మా డిస్ట్రిబ్యూటర్సు, రాంగోపాల్ వీధి, విజయవాడ-1.

2 వ వారం
శ్రీ శంభు ఫిలింస్
పూజాఫలము
... నవయుగ... నిర్మాత. దగ్గుబాటి లక్ష్మీనారాయణ చౌదరి



At STADIUM GROUNDS- GUNTUR

ఫోను · 1171

విదేశాలలో జైత్రయాత్ర జరిపి అనేక మన్ననలు పొందిన సర్కస్

క్రిక్కిరిసిన ప్రేక్షకులతో నడుస్తున్నది.

200 మంది కళాకార్లు 30 క్రూర మృగములు ఈ సర్కస్‌లోని ప్రత్యేకత.



గుంటూరు ప్రజలారా!

ఈ సదవకాశం మరి తిరిగి రాదు!!

మరచిపోకండి!!!

షో గ్రాంలో గొప్పమార్పులు

19-4-65 వ తేదీతో

యీ నగరంలో చివరి ప్రదర్శనం

త్వరపడండి!!



ది గ్రేట్ ఈస్టరన్ సర్కస్



గుంటూరు - స్టేడియం గ్రౌండ్స్‌లో

ప్రతి దినము 2 ఆటలు. సాయంత్రం గం. 6-30 రాత్రి గం. 9-30 లకు

18-4-65 ఆదివారం 3 ఆటలు మ॥ 3-0 సా॥ 6-30, రా॥ 9-30

రేట్లు - డ్రస్‌సర్కిల్ రు 3-00, 1వ తరగతి రు. 2-25 2వ తరగతి రు. 1-25 గ్యాలరీ రు. 0-65 పై. (8 సం॥ లోపు పిల్లలకు తగ్గింపు రేట్లు)

అడ్వాన్సుబుకింగ్ మొదటి, రెండు తరగతులకు(డ్రస్‌సర్కిల్. మొదటితరగతి) కలదు. ఉ॥ 9 గం॥ మొదలు 11½ వరకు సర్కస్ ఆఫీసులో అడ్వాన్సు బుకింగ్ ఇవ్వబడును.

స్టేడియమ్ రాఫిల్ - 1965

బ్రహ్మానందరెడ్డి స్టేడియమ్ గ్రౌండ్స్

గుంటూరు

స్టేడియమ్ కమిటీ అధ్యక్షులు:

శ్రీ వి. శ్రీనివాసాచారి ఐ ఏ ఎస్:

కలెక్టరు, జిల్లామేజిస్ట్రేట్ గుంటూరుజిల్లా

స్టేడియమ్ కమిటి కార్యదర్శి:

శ్రీ మహ్మద్ బషీర్ అహ్మద్, బి. ఎ.,

గుంటూరు మున్సిపాలిటీ కమీషనర్, గుంటూరు

గుంటూరు నగరంలో ఆటపాటలకు, నాటకసాంస్కృతిక ప్రదర్శనలకు అనువైన స్టేడియం - ఆడిటోరియం థియేటర్ నిర్మాణార్థం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతి పొందిన రాఫిల్

ఒక్కొక్క టిక్కెట్టు రూపాయి

బహుమతుల విలువ: రు. 1,00,000 (లక్ష రూపాయలు)

మొత్తం బహుమతులు: 181

బహుమతి	బహుమతుల సంఖ్య		విలువ
ప్రథమ	ఒకటి		25 000
ద్వితీయ	ఒకటి		15,000
తృతీయ	ఒకటి		10 000
చతుర్థ	ఒకటి		5,000
అయిదవ	రెండు	ఒక్కొక్కటి	2,500
ఆరవ	పది	,,	1,000
ఏడవ	పదహేను	,,	500
ఎనిమిదవ	యాభై	,,	250
తొమ్మిదవ	వంద	,,	100

అమ్మకం దార్లకు యిచ్చే కన్‌సెషన్

అమ్మిన ప్రతి పది టిక్కెట్లకు ఒక టిక్కెటు ఉచితం

రాఫిల్ తేదీలు

టిక్కెట్లు అమ్మడానికి ఆఖరుతేదీ: 1965 డిసెంబరు 1 వ తేదీ

డ్రా తేదీ: 1966 జనవరి 26

స్వల్పమూల్యంగల బహుమతులింకా అనేకం. అదృష్టానికి అపూర్వావకాశం

వివరాలకు వ్రాయండి

కార్యదర్శి (పి. ఎ. టు కలెక్టర్) రాఫిల్ సబ్‌కమిటీ, గుంటూరు.

లేక

కార్యదర్శి (మున్సిపల్ కమిషనర్, గుంటూరు)

ది గుంటూరు స్టేడియమ్ కమిటీ, గుంటూరు.

ఇట్లు,

ఎమ్. చంద్రశేఖరరావ్,

గౌరవ కార్యదర్శి, రాఫిల్ సబ్‌కమిటీ



లలిత కాస్‌మెటిక్స్

స్త్రీల సౌందర్య సమస్యా పరిష్కారానికి తిరుగులేనివి.

పావుశార్ జానకి అమె చర్మరక్షణకు లలిత కాస్‌మెటిక్స్‌నే వాడుతుంది.

స్మిత్, స్టానిస్ట్రీట్ & కంపెనీ లిమిటెడ్, కలకత్తా-14

సుఖమైన చల్లగాలినిచే గాలిలో ఆనందించండి

గణేష్ సీలింగ్ ఫాన్

- ★ చాలాకాలం మన్ని బాగా పనిచేయడానికి నైపుణ్యమైన జాగ్రత్తతో డిజైను కావించబడింది.
- ★ తయారీలో అడుగడుగునా 11 పర్యాయాలు 100% పరిశీలింపబడడంచేత చాలా నమ్మకమైనది.
- ★ వాస్తవమైన చల్లదనం—ఎందుకంటే ఎక్కువ చల్లని గాలిని ఇస్తుంది.

అందమైన అనేక గణేష్ రకాలలో కావలసినది తెసుకోండి—అందరికి అవసరమైన అందమైన ఫాన్



చల్లగాలినిచే గణేష్ డిలైట్ ఫానులను వాడండి

చల్లగాలినిచే గణేష్ డిలైట్ ఫానులు ఇతర లభ్యమయ్యే రకాలవలెగాక యూనిట్ విద్యుచ్ఛక్తి వినియోగానికి ఎక్కువగా గాలిని ఇస్తాయి!

GANESH'S

ది గణేష్ ఫ్లౌర్‌మిల్స్ కంపెనీ లిమిటెడ్ (ఎలక్ట్రికల్ డివిజన్) 64 65 నజఫ్‌ఘర్ రోడ్డు, న్యూఢిల్లీ15

JWT-GFM-3348 Te

గణేష్ ఫ్లౌర్‌మిల్ కం. లి., పామూరంగంచౌక్, విజయవాడ-1.

తెలంగాణాకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు ప్రదీప్ ఎలక్ట్రిక్ కార్పొరేషన్, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

విజయవాడకు డిస్ట్రిబ్యూటర్లు: సన్‌రైట్ ఎలక్ట్రికల్స్, కాన్వెంటువీధి, విజయవాడ-1.

డి. యస్. & డి. ఢిల్లీ, పంజాబ్, మైసూరు నేటు కాంట్రాక్టుల ఆమోదింపబడిన లిస్టులో ఉన్నవి.

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు. స్వతంత్ర ఆర్ట్ (ప్రెస్) విజయవాడ-4.ప్రధాన సంపాదకుడు ఏటుకూరు బలరామమూర్తి.